RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :188 బుధవారం , అక్టోబర్ 29, 2025, పేజీలు -20 వెల :5/-

## సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపై సీఎం సమీక్ష..




### సీఆర్ పాటిల్ లేఖపై చర్చ..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తుమ్మిడిహట్టి దగ్గర చేపట్టాల్సిన ప్రాజెక్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అధికారులకి సీఎం పలు కీలక సూచనలు చేశారు. తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80టీఎంసీల నీటిని తరలించేందుకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని మార్గనిర్దేశం చేశారు. తుమ్మిడిహట్టి దగ్గర పాత పనులను ఉపయోగించుకుంటూ.. అంచనాలను తయారు చేయాలని సీఎం సూచించారు. సుందిళ్లకి రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని ఆజ్ఞాపించారు సీఎం రేవంత్‌రెడ్డి -మిగతా2లో

## మావోయిస్టులకు దెబ్బ మీద దెబ్బ...

### డిజిపి ఎదుట లొంగిపోయిన మావోయిస్టులు




-అభివృద్ధిలో కలిసి పనిచేయడానికి లొంగిపోయాం..

-మావోయిస్టు పార్టీలో చీలిక వచ్చింది: పుల్లూరి ప్రసాద్ రావు

-మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిశారు: డీజీపీ శివధర్ రెడ్డి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ తో మావోయిస్టులు వరసగా లొంగిపోతున్న సంగతి తెలిసిందే. తాజాగా అదే బాటలో మరికొంతమంది మావోయిస్టు అగ్రనేతలు చేరారు. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మావోయిస్టు అగ్రనేతలు మంగళవారం లొంగిపోయారు. డీజీపీ ఎదుట మావోయిస్టు కేంద్ర కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న, చంద్రన్న, మావోయిస్టు రాష్ట్ర కమిటీ మెంబర్ బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ లొంగిపోయారు. అయితే, పుల్లూరి ప్రసాద్ రావుపై రూ.25 లక్షల రివార్డు ఉంది. అలాగే, బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్‌లపై రూ.20 లక్షల రివార్డు ఉంది. అయితే, అజ్ఞాతంలో 64 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. ఇప్పటివరకు మొత్తం 427 మంది మావోయిస్టులు లొంగిపోయారు. అందులో 8 మంది రాష్ట్ర కమిటీ,



మరో ఇద్దరు కేంద్ర కమిటీ మెంబర్లు లొంగిపోయారు. 9 మంది మాత్రమే తెలంగాణలో, మిగిలిన వారు వేరే రాష్ట్రాల్లో ఉన్నారు. సెంట్రల్ కమిటీలో 5 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. 10 మంది స్టేట్ కమిటీ మెంబర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. 20 మంది డిస్ట్రిక్ కమిటీ, 14 మంది ఏరియా కమిటీల్లో, 10 మంది తెలంగాణ కమిటీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. -మిగతా2లో

## హాలీవుడ్‌ను హైదరాబాద్‌కి తీసుకొస్తా

### సినీ కార్మికుల శ్రమ, కష్టం నాకు తెలుసు..



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కార్మికుల కష్టాలు తెలియనంతగా తనకు కళ్లు మూసుకుపోలేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సినీ కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో సిఎం రేవంత్ రెడ్డికి సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. రాష్ట్రం వచ్చిన పదేళ్లు సినీ అవార్డులు ఇవ్వలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గద్దర్ పేరు మీద సినీ అవార్డులు ఇచ్చామని తెలిపారు. హైదరాబాద్ నగరం ప్రపంచ సినీ పరిశ్రమకు వేదిక కావాలనేది తన సంకల్పమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా అంతే అని సిఎం పేర్కొన్నారు. అందరూ -2లో

## హరీష్ రావు ఇంట్లో విషాదం..

### మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ,జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మాజీ మంత్రి హరీష్ రావు ఇంట్లో విషాదం చోటుచేసుకుంది. హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మృతి చెందారు. దీంతో తన్నీరు కుటుంబంలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ వార్త తెలుసుకున్న బీఆర్ఎస్ నేతలు, రాజకీయ ప్రముఖులు, నాయకులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు సత్యనారాయణ భౌతికకాయానికి నివాళులర్పించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హరీష్ రావు ఇంటికి చేరుకుంటున్నారు. హైదరాబాద్‌లోని క్రిన్స్‌విల్లాస్‌లో సత్యనారాయణ పార్థివదేహాన్ని ఉంచినట్లు సమాచారం.

## ‘ఏరో-ఇంజిన్ ’ రాజధానిగా తెలంగాణ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణను 2030 నాటికి దేశ ‘ఏరో-ఇంజిన్‘ రాజధానిగా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని అని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనకు అంతర్జాతీయ, జాతీయ దిగ్గజ ఏరో సంస్థలు రాష్ట్రంలో కొత్తగా పెట్టుబడులు పెట్టేలా సమగ్ర ‘రోడ్ మ్యాప్’ను సిద్ధం చేస్తున్నామన్నారు. ‘టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్’, ‘సాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్స్‘ సంయుక్తంగా రూ.425 కోట్ల పెట్టుబడితో ఆదిభట్లలో ఏర్పాటు చేసిన ‘ఏరో ఇంజిన్ రొటేటివ్ కాంపోనెంట్స్‘ న్యూ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీని మంగళవారం హైటెక్ సిటీలోని ఐటీసీ కోహినూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వర్చువల్‌గా ఆయన ప్రారంభించారు.




## మూసీ అభివృద్ధిలో మరో కీలక అడుగు..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మూసీ అభివృద్ధి, పునరుజ్జీవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇందులో భాగంగా మూసీ అభివృద్ధికి సంబంధించి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎమ్ఆర్డీసీఎల్‌కు 734.07 ఎకరాల భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో పలు ప్రభుత్వ రంగ సంస్థలకు కేటాయించిన భూములను ఇప్పుడు మూసీ కార్పొరేషన్‌కు అప్పగించారు. హిమాయత్‌సాగర్, బుద్వేల్, రాజేంద్రనగర్, శంషాబాద్ ప్రాంతాల భూములను మూసీకి బదలాయించింది. టీఈఈఆర్ఎల్, ఐఐపీహెచ్, వాలంతరి వంటి సంస్థలకు కేటాయించిన భూములతో పాటు, శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలో హెచ్ఎండీఏ లేఅవుట్ కోసం కేటాయించిన భూమిని కూడా మూసీ ప్రాజెక్టు కోసం బదలాయించారు. -మిగతా2లో

## మొంథా తుఫాన్ ఎఫెక్ట్..




తెలంగాణలో భారీ వర్షాలు

2

## కబ్జాల చెర వీడిన 1.27 ఎకరాల పార్క్..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** అక్రమ కట్టడాలు కూల్చేవేతే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రా.. ఆ దిశగా దూసుకుపోతోంది. మంగళవారం నగరంలో వేర్వేరు చోట్ల ఆక్రమణలు తొలగించింది. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులతో కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. ఆయన ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకున్నారు.రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండలం కర్మన్‌ఘాట్ విలేజ్‌లోని హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో 1.27 ఎకరాల పార్క్ కబ్జా చేశారంటూ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి-2లో






## నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు ఇవ్వాలి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఉదండాపూర్ నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ రిజర్వాయర్ ను మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఉదండాపూర్ నిర్వాసిత రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత పాల్గొని మాట్లాడారు. భూ నిర్వాసితులకు ఏ రోజు ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందో ఆనాటి రేటు కట్టి ఇవ్వాలని చెప్పారు. 2021 నాటికే కటాఫ్ పెట్టటం సరికాదని.. పరిహారం ఇచ్చే నాటికి 18 ఏళ్లు నిండిన వారందరికీ ఇవ్వాల్సిందేనని అన్నారు.తప్పు బీఆర్ఎస్ చేసిందా? కాంగ్రెస్ చేసిందా? అని కాదని.. ఇక్కడ ప్రజలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు మంచి జరగాలని మాత్రమే తాను ఆలోచిస్తున్నట్లు చెప్పారు. -2లో



## ఢిల్లీ ఎయిర్‌పోర్టులో ఎయిరిండియా బస్సు దగ్ధం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిరిండియా బస్సు దగ్ధమైంది. విమానాశ్రయం మూడో టెర్మినల్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఎయిర్‌క్రాఫ్ట్ రెస్క్యూ సిబ్బంది, అగ్నిమాక సిబ్బంది వెంటనే మంటలను అదుపు చేశారు. ట్యాక్సీయింగ్ ఏరియాలో నిలిపి ఉంచిన విమానానికి అత్యంత సమీపంలో ఈ ఘటన జరిగినప్పటికీ ఆ సమయంలో బస్సులో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. గ్రౌండ్ హ్యాండిలర్స్‌కు చెందిన బస్సు మధ్యాహ్నం సమయంలో మంటల్లో చిక్కుకుందని, అయితే ఏఆర్ఎఫ్ఎఫ్ -2లో

## చెర్నోబిల్‌లో మారిన కుక్కల రంగు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఉక్రెయిన్ లోని చెర్నోబిల్ అణు విద్యుత్ కేంద్రం పరిసరాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. అక్కడి పరిసర ప్రాంతాల్లో ఉన్న కుక్కలు ప్రకాశవంతమైన నీలి రంగులోకి మారాయి. ఆ వింత ఫోటోలను ‘డాగ్స్ ఆఫ్ చెర్నోబిల్ అనే స్వచ్ఛంద సంస్థ పంచుకోవడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ పరిణామం శాస్త్రవేత్తలను, స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. -మిగతా2లో



## రైతులకు గుడ్ న్యూస్..

### ఎరువులపై కిషన్‌రెడ్డి కీలక ప్రకటన



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఎరువుల ఉత్పత్తి కంపెనీలకు న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలన్న కేంద్ర కేబినెట్ నిర్ణయంపై.. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం గత 11 ఏళ్లుగా కారక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం కేంద్ర కేబినెట్ మరో చారిత్రక నిర్ణయం తీసుకుందని తెలిపారు. రైతులపై ఎరువుల ధరలు భారం పడకుండా, ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రూ.37,952 కోట్ల న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలని నిర్ణయించిందని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి . అంతర్జాతీయంగా వివిధ కారణాలతో ఎరువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ..ఈ ధరల ప్రభావం ఏమాత్రం రైతులపై పడకుండా చర్యలు తీసుకుంటోందని చెప్పుకొచ్చారు. ఈ ప్రయత్నంలో భాగంగా.. ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై పడుతున్న భారాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తోందని వెల్లడించారు కిషన్‌రెడ్డి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ -మిగతా2లో

## కబ్జాల చెర వీడిన 1.27 ఎకరాల పార్క్

-మొదటిపేజీ **తరువాయి:** దీంతో రంగంలోకి దిగిన హైడ్రా.. క్షేత్ర స్థాయిలో పరిస్థితిని పరిశీలించింది. పార్కు స్థలాన్ని లేఔట్‌లో చూపించి తర్వాత ప్లాట్లుగా విక్రయిస్తున్నారని గ్రహించి ఆక్రమణలను హైడ్రా తొలగించింది. చుట్టూ ఫెన్సింగ్ వేసి హైడ్రా కాపాడినట్టు పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది. శేరిలింగంపల్లి జోన్ చందానగర్ సర్కిల్ పరిధిలోని గంగారాం కాలనీలో సుభాష్‌నగర్ పేరిట 1974లో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు చెందినవారు లే ఔట్ వేశారు. ఇందులో 700 గజాల స్థలాన్ని ప్రజావసరాలకు కేటాయించారు. పేదల అవసరాల కోసం కేటాయించబడిన ఈ లేఔట్‌లో బడాబాబు పాగా వేశారు. ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాన్ని ప్లాట్లుగా మార్చాడు. ఇలా ఆక్రమణలకు గురైన స్థలాన్ని కాపాడాలని అక్కడి నివాసితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన హైడ్రా ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ వేసింది.

## మూసీ అభివృద్ధిలో మరో కీలక అడుగు..

-మొదటిపేజీ **తరువాయి:** అలాగే ఏడీబీతో రూ.4,100 కోట్ల రుణ ఒప్పందాన్ని పూర్తి చేసింది. మూసీ ప్రాజెక్ట్ కోసం కేంద్రం సూత్రప్రాయ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. మూసీ అభివృద్ధిపై మాస్టర్ ప్లాన్‌ను తెలంగాణ ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. నవంబర్‌లో డీపీఆర్‌ను కేంద్రానికి పంపే యోచనలో ఉన్నట్లు సమాచారం. భూములు కోల్పోయిన సంస్థలకు ఫ్యూచర్ సిటీలో ప్రత్యామ్నాయ భూమి కేటాయింపులకు ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. కాగా.. మూసీ నది ప్రక్షాళన కోసం ప్రభుత్వం గతంలో భారీగా నిధులు విడుదల చేసిన విషయం తెలిసిందే. దాదాపు రూ.375 కోట్ల నిధులు కేటాయిస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇక నదీ పరివాహక ప్రాంతాల్లో అనధికారిక నిర్మాణాలను తొలగించడంతో పాటు నదిలో పేరుకుపోయిన చెత్తను కూడా శుభ్రం చేసే పనులు ఇప్పటికే జరుగుతున్నాయి. మూసీ పునరుజ్జీవం 55 కిలోమీటర్ల మేర దూరం చేయాల్సి ఉండగా, రెండు వైపులా కలిపి 110 కి.మీ మేర అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా నదికి రెండు వైపులా రోడ్లు, సైకిల్ ట్రాక్‌లు, వాకింగ్ పాథ్‌లు, పార్కులు, పచ్చని ప్రదేశాలను ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు ఇవ్వాలి

-మొదటిపేజీ **తరువాయి:** ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయని.. మిగతా పనులు ఈ ప్రభుత్వం చేస్తుందా? లేదా? చెప్పాలని ప్రశ్నించారు. జనంబాటలో భాగంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులతో మాట్లాడారు. తెలంగాణ రాకముందు మహబూబ్ నగర్ లో నీళ్ల కరువు ఎలా ఉండేదో అందరికీ తెలుసని చెప్పారు. వందల ఎకరాలు ఉన్న వారు కూడా నీళ్లు లేక వలస పోయారని ఆనాటి రోజులను గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారానీటి సమస్యలను అధిగమించామని చెప్పారు. కృష్ణా నది నీళ్లను వినియోగించుకోవాలని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ ను కేసీఆర్ చేపట్టారని తెలిపారు. ఉదండాపూర్ రిజర్వాయర్ సహా అన్ని పనులు 80 శాతం వరకు అప్పుడే పూర్తయ్యాయని అన్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. రేవంత్ రెడ్డి గెలిచి కూడా రెండేళ్లు అయ్యిందని చెప్పారు. ఇప్పటి వరకు ప్రాజెక్ట్ పనులను పూర్తి చేయటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్ కోసం భూములు ఇవ్వటానికి ఇక్కడి ప్రజలు పెద్ద మనసు చేసుకొని ఒప్పుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఢిల్లీ ఎయిర్‌పోర్టులో ఎయిరిండియా బస్సు దగ్ధం

-మొదటిపేజీ **తరువాయి:** అయితే ఏఆర్ఎఫ్ఎఫ్ నిపుణుల బృందం రెండు నిమిషాల్లోనే మంటలను అదుపు చేసిందని ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ అధికారిక 'ఎక్స్' ఖాతాలో తెలియజేసింది. ఘటన సమయంలో బస్సులో ఎవరూ లేకపోవడంతో ఎవరికీ నష్టం జరగలేదని తెలిపింది. విమాన సర్వీసులు యథాప్రకారం నడుస్తున్నాయని తెలిపింది. ప్రయాణికులు, సిబ్బంది భద్రత తమకు అత్యంత ప్రాధాన్యమని పేర్కొంది.

## చెర్నోబిల్‌లో మారిన కుక్కల రంగు

-మొదటిపేజీ **తరువాయి:** 1986లో చెర్నోబిల్ అణు విపత్తు సంభవించిన విషయం తెలిసిందే. ఆ సంఘటన తర్వాత మానవులు ఎవరూ అక్కడ నివసించడంలేదు. కాలక్రమేణా ఆ ప్రాంతం జంతవులకు ఆవాసంగా మారిపోయింది. ఈక్రమంలో అక్కడ ఉన్న కుక్కల రంగు బ్లూ గా మారిపోయింది. అయితే పారిశ్రామిక రసాయనాలు లేదా పర్యావరణంలోని భారీ లోహాల ప్రభావం కూడా కారణం కావచ్చని శాస్త్రవేత్తలు విశ్లేషిస్తున్నారు. అసలు కారణం తెలుసుకునేందుకు పరిశోధకులు వాటి బొచ్చు, చర్మం, రక్త నమూనాలను సేకరించే పనిలోపడ్డారు.

# సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపై సీఎం సమీక్ష

**సీఆర్ పాటిల్ లేఖపై చర్చ..**

-మొదటిపేజీ **తరువాయి:** అలాగే, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల లేఖ రాశారు. ఈ లేఖపై ఈరోజు జరిగిన సమీక్షలో ఉన్నతాధికారులతో రేవంత్‌రెడ్డి చర్చించారు. సీఆర్ పాటిల్‌కి తాను రాసిన లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించారు సీఎం. తుమ్మిడిహట్టిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ లేఖలో పేర్కొన్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టుల వారీగా అధ్యయనం చేసి పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌లపై స్టేటస్ రిపోర్ట్ తయారు చేయాలని సూచించారు. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపైనా సీఎం చర్చించారు. బ్యారేజీల రిపేర్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆయా ప్రాజెక్టుల వారీగా పూర్తిస్థాయి నివేదికల ఆధారంగా తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు.

# మావోయిస్టులకు దెబ్బ మీద దెబ్బ...

**-మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిశారు: డీజీపీ శివధర్ రెడ్డి**

-మొదటిపేజీ **తరువాయి:** మావోయిస్టులు చంద్రన్న, బండి ప్రకాశ్ అజ్ఞాతం వీడారని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పిలుపు మేరకు.. మావోయిస్టులు అజ్ఞాతం నుంచి బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలిశారని పేర్కొన్నారు. పుల్లూరి ప్రసాద్ రావుది పెద్దపల్లి జిల్లా అని తెలిపారు. చంద్రన్న15 ఏళ్లు కేంద్ర కమిటీ సభ్యుడిగా పనిచేశారని గుర్తుచేశారు. చంద్రన్న మొదట రాడికల్ స్టూడెంట్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారని వెల్లడించారు డీజీపీ శివధర్ రెడ్డి. 1980లో కిషన్‌జీకి కొరియర్‌గా చంద్రన్న పనిచేశారని గుర్తుచేశారు. 2008లోనే కేంద్ర కమిటీ మెంబర్‌గా చంద్రన్న ఉన్నారని తెలిపారు. 2024 డిసెంబర్ వరకు తెలంగాణ రాష్ట్ర కమిటీ సెక్రటరీగా ఆయన ఉన్నారని వివరించారు. అక్టోబరు 21వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు చంద్రన్న జన జీవన స్రవంతిలో కలిశారని చెప్పుకొచ్చారు. చంద్రన్న ఆరోగ్యం కూడా సహకరించకపోవడంతో అజ్ఞాతం వీడారని పేర్కొన్నారు.

**-మావోయిస్టు పార్టీలో చీలిక వచ్చింది: పుల్లూరి ప్రసాద్ రావు**

మావోయిస్టు పార్టీలో చీలిక వచ్చిందని లొంగిపోయిన మావోయిస్టు కేంద్ర కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న తెలిపారు. తీవ్ర అనారోగ్య కారణాలతో తాను జనజీవన స్రవంతిలో కలిశానని చెప్పుకొచ్చారు. ఇప్పటి నుంచి ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామని వెల్లడించారు. మావోయిస్టు భావజాలానికి తానెప్పుడూ కూడా విజ్ఞుడినేనని స్పష్టం చేశారు. మావోయిస్టు పార్టీలో వచ్చిన విభేదాలు, చీలికలతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పుకొచ్చారు. నక్సలైట్లు తమ సోదరులని.. లొంగిపోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి పిలుపుమేరకు తాము ప్రజలతో కలిసి పని చేయాలని భావించామని పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పిలుపు మేరకు సరెండర్ అయ్యామని పుల్లూరి ప్రసాద్ రావు స్పష్టం చేశారు.

**-అభివృద్ధిలో కలిసి పనిచేయడానికి లొంగిపోయాం..**

'మాది లొంగుబాటు కాదు.. అభివృద్ధిలో కలిసి పనిచేయడానికి లొంగిపోయాం. ఇప్పటివరకు ఉద్యమంలో పీడిత ప్రజల కోసమే పని చేశాను. భవిష్యత్తులో కూడా ప్రజల కోసమే పని చేస్తాను. మా సిద్ధాంతం ఓడిపోలేదు, ఓడించడం ఎవరితరం కాదు. మా భావాజాలంతో భవిష్యత్తులో మరింత మంది ముందుకు వచ్చే అవకాశం ఉంది. ప్రజల మధ్య ఉండి నేను సేవ చేయాలనుకున్నాను. మావోయిస్ట్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా తిప్పర్తి అలియాస్ దేవ్‌జీని ఎన్నుకున్నారు. దేవ్‌జిని నేను సపోర్ట్ చేస్తున్నాను. ఆయుధాలను పార్టీకి ఇచ్చి లొంగిపోయాను. కేంద్రప్రభుత్వం చేపట్టిన కగార్ ఆపరేషన్‌తో మేము లొంగిపోయాం. సీఎం రేవంత్‌రెడ్డి చెప్పడంతోనే మేము లొంగిపోయాం. రేవంత్‌రెడ్డి సూచనలతోనే జనజీవన స్రవంతిలోకి వస్తున్నాం. ఇది లొంగుబాటు కాదు.. రాబోయే రోజుల్లో ప్రజల కోసమే వస్తున్నాం. నేను ఏమి ఆశించడం లేదు. చాలామంది మావోయిస్టులు చనిపోయారు.. మా సిద్ధాంతం మేరకు ముందుకెళ్తున్నాం. మావోయిస్టు పార్టీలో అంతర్గత చీలికలు జరిగాయి. దేవోజి సీపీఐ మావోయిస్టు కార్యదర్శిగా ఉన్నారు. ఎవరి మార్గం వాళ్లు ఎంచుకున్నారు.. మేము లొంగిపోవాలని అనుకున్నాం. సోనీ మమ్మల్ని వ్యతిరేకిస్తోంది. దేశమంతా పనిచేయడానికి కేడర్ ఉంది' అని పుల్లూరి ప్రసాద్ రావు పేర్కొన్నారు.

# హాలీవుడ్‌ను హైదరాబాద్‌కి తీసుకొస్తా: రేవంత్ రెడ్డి

-మొదటిపేజీ **తరువాయి:** అందరూ అండగా ఉంటే హాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తీసుకువస్తానని అన్నారు. హాలీవుడ్ సినిమాలు రామోజీ ఫిల్మ్ సిటీలో, హైదరాబాద్‌లో షూటింగ్‌లు జరిగేలా బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. భారత్ ఫ్యూచర్ సిటీలో సినీ పరిశ్రమకు ప్రాధాన్యత ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. సినీ కార్మికుల పిల్లలకు ఇంటర్ వరకు ఉచిత విద్య అందిస్తామని పేర్కొన్నారు. వాళ్ల పిల్లల కోసం కార్పొరేట్ స్థాయిలో పాఠశాల నిర్మించి.. ఉచితంగా చదువు చెప్పిస్తామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా సినీ కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తామని సిఎం అన్నారు. సినీ కార్మికుల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేసి ప్రభుత్వం తరఫున రూ.10 కోట్లు డిపాజిట్ చేస్తామని పేర్కొన్నారు. టికెట్ల పెంపు ద్వారా వచ్చిన ఆదాయంలో 20 శాతం కార్మికులకు ఇవ్వాలని తెలిపారు. అలా చేస్తేనే.. టికెట్ల ధర పెంపునకు జివో ఇస్తామని స్పష్టం చేశారు. త్వరలోనే సినీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కార్మిక సంఘాల అసోసియేషన్ భవన్ నిర్మాణనికి ఆర్థిక సాయం చేస్తామని అన్నారు. ఫ్యూచర్ సిటీలో సినీ ఫైటర్స్ ట్రైనింగ్‌కు స్థలం కేటాయిస్తామని తెలిపారు. నవంబర్ చివరి వారంలో సినీ కార్మికులతో మాట్లాడతామని సిఎం అన్నారు. సినీ కార్మికులకు ఏం చేస్తామో డిసెంబర్ 9న వెల్లడిస్తామని హామీ ఇచ్చారు. తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచే ఇతర ఇండస్ట్రీ నేర్చుకునేలా తయారు చేస్తా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం, వేం నరేందర్ రెడ్డి, సినీ నిర్మాతలు, దర్శకులు హాజరయ్యారు.

# 'ఏరో-ఇంజిన్ ' రాజధానిగా తెలంగాణ

-మొదటిపేజీ **తరువాయి:** గ్లోబల్ 'ఏరోస్పేస్-డిఫెన్స్ - స్పేస్' హబ్ గా తెలంగాణ ను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. హైదరాబాద్ అంటే కేవలం 'సిటీ ఆఫ్ పెరల్స్' మాత్రమే కాదని, ప్రొపల్షన్, ప్రెసిషన్, ప్రోగ్రెస్ నగరంగా మార్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. ఏరోస్పేస్, రక్షణ రంగాల ఎగుమతులు 2023 -24లో రూ.15,900 కోట్లు ఉండగా, 2024- 25 ఆర్థిక సంవత్సరంలో మొదటి 9 నెలల్లోనే రూ. 30,742 కోట్లకు పెరిగాయన్నారు. ఇవి కేవలం అంకెలు మాత్రమే కాదని, తమ ప్రభుత్వ హయాంలో ఈ రంగం సాధించిన వృద్ధి రేటుకు నిదర్శనమన్నారు. ఈ 'న్యూ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ' లో ఎయిర్‌బస్, బోయింగ్ సంస్థలు లీప్ ఇంజిన్ల తయారీలో వినియోగించే బేరింగ్ హౌసింగ్ (స్టేషనరీ కాంపోనెంట్), లో ప్రెషర్ టర్బన్ షాఫ్ట్ (రోటేటివ్ కాంపోనెంట్) తయారవుతాయన్నారు. ఫలితంగా తెలంగాణ బ్రాండ్ విశ్వవ్యాప్తమవ్వడంతో పాటు కొత్తగా 500 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. విమాన ప్రయాణ భవిష్యత్తును నిర్మించాలనుకుంటే - దానిని తెలంగాణలో నిర్మించాలని ఈ వేదికగా అంతర్జాతీయ దిగ్గజ ఏరో సంస్థలకు పిలుపునిచ్చారు. ఇంజిన్స్, కాంపోనెంట్స్, ఎమ్మార్వో, కన్వర్షన్స్, స్పేస్, డ్రోన్స్, డిజిటల్, ఏఐ మాన్యుఫ్యాక్చరింగ్ తదితర రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ లిమిటెడ్ సీఈవో, ఎండీ సుకరన్ సింగ్, ఈడీ మసూద్ హుస్సేన్, సాఫ్రాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్స్ వైస్ ప్రెసిడెంట్ డొమినిక్ డూప్, టీజీఐఐసీ ఎండీ శశాంక, తెలంగాణ ఏరో స్పేస్ అండ్ డిఫెన్స్ డైరెక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ ఎఫెక్ట్.. తెలంగాణలో భారీ వర్షాలు

-మొదటిపేజీ **తరువాయి:** తెలంగాణ రాష్ట్రానికి వాతావరణ శాఖ అధికారులు భారీ హెచ్చరిక జారీ చేశారు. మొంథా తుఫానుతో తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. వాయుగుండం తీరం దాటితే తెలంగాణలోని పలు ప్రాంతాలలో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని చెప్పారు. మంగళవారం నుంచి 29, 30తేదీలలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడనున్నట్లు చెప్పారు. ఇదిలా ఉంటే ఇప్పటికే.. పలు జిల్లాల్లో మోస్తారు వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణ మ్యాప్‌లో ముఖ్యంగా ఎరుపు రంగులో మార్క్ చేయబడిన జిల్లాల్లో భారీ వర్షం పడనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కొన్ని చోట్ల 90-150 మి.మీ వర్షాలు పడతాయని పేర్కొన్నారు. నీలం రంగులో మార్క్ చేయబడిన జిల్లాల్లో భారీ వర్షాలు కొనసాగుతాయన్నారు. కొన్ని చోట్ల 40-70 మి.మీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. కాగా, హైదరాబాద్ నగరంలో ఇప్పటికే పలు చోట్ల భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లు, కాలనీలు జలమయం అయ్యాయి. అలాగే.. మంగళవారం కూడా.. నగరంలోని పలు చోట్ల మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఇవాళ ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వర్షాలు కురుస్తాయన్నారు. సాయంత్రం తరువాత వర్షాలు తగ్గే అవకాశం ఉన్నట్లు చెప్పారు. వర్షాల నేపథ్యంలో.. అధికారులు అప్రమత్తం అయ్యారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే.. వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరుతున్నారు.

# రైతులకు గుడ్ న్యూస్.. ఎరువులపై కిషన్‌రెడ్డి కీలక ప్రకటన

-మొదటిపేజీ **తరువాయి:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో సమావేశమైన కేంద్ర కేబినెట్.. 2025-26 రబీ సీజన్‌కు సంబంధించి.. డై అల్యూమినియం ఫాస్పేట్ , మోనో అల్యూమినియం ఫాస్పేట్ , మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ , ట్రిపుల్ సూపర్ ఫాస్పేట్ , 3 గ్రేడ్స్ ఆఫ్ సింగిల్ సూపర్ ఫాస్పేట్ , పొటాష్ డెరైవ్‌డ్ మొలాసెస్ , అల్యూమినియం సల్ఫేట్ వంటి దాదాపు 28 ఫెర్టిలైజర్స్‌ను ఉత్పత్తి చేసే కంపెనీలకు (న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ) అమలు చేయాలని నిర్ణయించిందని వివరించారు కిషన్‌రెడ్డి. ఇందుకోసం.. అంతర్జాతీయంగా పెరిగిన ధరలతో ఈ ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై భారం పడకుండా.. భాగంగా.. 2025 - 2026 రబీ సీజన్ కోసం రూ.37,952 కోట్లు కేటాయిస్తున్నట్లు కేబినెట్ నిర్ణయించిందని వెల్లడించారు. ఇది ఎరువులు ఉత్పత్తి కంపెనీలకు కూడా భారం పడకుండా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పుకొచ్చారు కిషన్‌రెడ్డి . కరోనా సమయంలో అంతర్జాతీయంగా ధరలు పెరిగినప్పటికీ.. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, దీని ప్రభావం రైతులపై పడకుండా.. ఆ భారాన్ని కేంద్రమే భరించిందని స్పష్టం చేశారు. దీంతో.. రూ.1,350లకే.. 50 కేజీల బస్తా రైతుకు అందిందని వివరించారు. ఆ తర్వాత కూడా.. ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ ధర పెరగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. కరోనానంతర పరిస్థితుల్లోనూ, అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల కారణంగా.. ఎరువుల తయారీ కంపెనీలపై ఆర్థికభారాన్ని కేంద్ర ప్రభుత్వం తగ్గిస్తోందని చెప్పుకొచ్చారు కిషన్‌రెడ్డి . దీనికితోడు, 2025 సంవత్సరానికి గానూ.. మార్చ్, జూలై నెలల మధ్యలో అంటే.. 5 నెలల్లోనూ.. ఫర్టిలైజర్ల ఇన్‌పుట్ కాస్ట్ దాదాపు 25శాతం వరకు (ఉదాహరణకు మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ పెరిగిందని తెలిపారు. ఈ భారం ఎరువుల ఉత్పత్తుల కంపెనీలపై పడకుండా.. ద్వారా.. పరిహారం అందించేందుకు కేంద్రప్రభుత్వం దశలవారిగా నిధులను విడుదల చేస్తోందని వెల్లడించారు. ఇవాళ్టి కేంద్ర కేబినెట్ రూ. 37,952 కోట్లను 2025-26 రబీ సీజన్ కోసం విడుదల చేయాలని నిర్ణయంచడాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి . ఎలాంటి పరిస్థితుల్లోనైనా.. మన రైతులకు ఎరువుల కొరత ఉండకూడదనే లక్ష్యంతో మోదీ ప్రభుత్వం ఆలోచన చేస్తోందని చెప్పుకొచ్చారు. ఇందులో భాగంగానే.. రష్యా - ఉక్రెయిన్ యుద్ధ సమయం, ఆ తర్వాత నెలకొన్న జియోపొలిటికల్ సమస్యల సందర్భంలోనూ.. ఎరువుల కొరత దేశంలో లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. దీని వల్ల తెలంగాణ రైతులకు కూడా మేలు జరుగుతోందని చెప్పుకొచ్చారు కిషన్‌రెడ్డి. తెలంగాణలోనూ.. రైతుల అవసరాలకు అనుగుణంగా సరిపోయే యూరియాను కేంద్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని స్పష్టం చేశారు. 2025 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి.. 9.8 లక్షల మెట్రిక్ టన్నుల డిమాండ్ ఉండగా.. కేంద్ర ప్రభుత్వం.. 10.28 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను అందుబాటులో ఉంచిందని వెల్లడించారు. మొత్తంగా 9.79 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్ముడైనట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలిపిందని అన్నారు. గతేడాది ఖరీఫ్‌తో పోలిస్తే.. 13వేల మెట్రిక్ టన్నుల ఎక్కువగా అమ్ముడయ్యాయని వివరించారు. వివిధ రాష్ట్రాల్లోని ఎరువుల తయారీ కంపెనీల నుంచి ఎరువులను సేకరించడంతోపాటుగా.. విదేశాల నుంచి పెద్దఎత్తున దిగుమతి చేసుకోవడం ద్వారా.. దేశంలో యూరియా కొరత తగ్గించేందుకు కేంద్రం చొరవతీసుకుందని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి . ఇది కాకుండా.. తెలంగాణలోని రామగుండంలోని లో వివిధ కారణాలతో ఆగిన ఎరువుల ఉత్పత్తిని కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించిందని చెప్పుకొచ్చారు. మొత్తం సామర్థ్యం రోజుకు.. 3,850 మెట్రిక్ టన్నులు కాగా.. అక్టోబర్ 2 (దసరా) నుంచి సామర్థ్యంలో 90శాతం ఉత్పత్తి అంటే.. 3,500 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి ప్రారంభమైందని తెలిపారు. ఇందులో 45శాతం తెలంగాణ రైతాంగం కోసం కేటాయించిందని స్పష్టం చేశారు కిషన్‌రెడ్డి. రామగుండం ఎరువుల కర్మాగారంలో సింథటిక్ గ్యాస్ లీకేజీ కారణంగా.. 2025 ఆగస్టు 14 నుంచి ఉత్పత్తి ఆగిపోయిందని చెప్పుకొచ్చారు. విదేశాల నుంచి నిపుణులు రంగంలోకి దిగిన తర్వాత హైడ్రోజన్ వాయువు లీకేజీని ఆపి.. పలు పరీక్షల అనంతరం.. దసరా రోజు నుంచి ఉత్పత్తి ప్రారంభమైందని తెలిపారు. అక్టోబరులో లక్ష మెట్రిక్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకోగా.. ఇందులో 45వేల మెట్రిక్ టన్నులు తెలంగాణకు కేటాయించారని స్పష్టం చేశారు. విషవాయువుల లీకేజీని అరికట్టడంలో పనిచేసిన ప్రతి కార్మికుడికీ తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఉత్పత్తి ప్రారంభం కావడంతో మళ్లీ తెలంగాణ రైతాంగానికి అవసరమైనంతమేర యూరియా అందుబాటులోకి రావడం సంతోషకరమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి : బానోతు సురేందర్

కూకట్‌పల్లి అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)

కూకట్‌పల్లి నియోజకవర్గం సమీపంలోని శ్రీ వేంకటేశ్వర వేదాంతవర్ధినీ సంస్కృత కళాశాలకు చెందిన విద్యార్థులు టెన్నిస్, వాలీబాల్ సీనియర్ విభాగంలో రాష్ట్రస్థాయి ఎంపికలో ఎస్.శివకృష్ణ, ఈ.భీంశంకర్ ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఉమ్మడి శామీర్ పేటకు చెందిన క్రీడాకారులు హైకోర్టు కాలనీ కమ్యూనిటీ గ్రౌండ్ లో నిర్వహించిన టెన్నిస్, వాలీబాల్ సీనియర్ విభాగంలో రాష్ట్రస్థాయి ఎంపికలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ఎస్.శివకృష్ణ, భీంశంకర్ లను



శ్రీ వేంకటేశ్వర వేదాంతవర్ధినీ సంస్కృత కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ బానోతు సురేందర్ అభినందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బానోతు సురేందర్ మాట్లాడుతూ, చదువుతోపాటు విద్యార్థులను క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ గల క్రీడాకారులను మరింత ప్రోత్సహించి వారు దేశవిదేశాల్లో రాణించి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చేలా కృషి చేస్తున్నామని తెలిపారు. తమ సంస్కృత కళాశాలకు చెందిన విద్యార్థులు సత్తా చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, పిఇటి తదితరులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# బోరబండ బూత్ స్థాయి కార్యకర్తలతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే నాయిని అభ్యర్థి గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 28

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో బోరబండ డివిజన్ పరిధిలో ఈ రోజు బూత్ స్థాయి కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఉప ఎన్నికల ఇంచార్జ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పార్టీ బూత్ కమిటీ సభ్యులతో కూలంకషంగా చర్చించారు. బూత్ స్థాయిలో ప్రతి ఒక్కరు తమ ప్రాంతంలో ఓటరు జాబితాలు సక్రమంగా ఉన్నాయా లేదా అనేది పరిశీలించాల్సిన





అవసరం ఉందని ఆయన సూచించారు. కొత్తగా ఓటరు నమోదు అవసరమున్న వారికి సహాయం చేయాలని, ప్రతి ఓటరిని కాంగ్రెస్ పట్ల ఆకర్షించేలా పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు మనందరి లక్ష్యం కావాలి. ప్రతి బూత్ స్థాయిలో సమన్వయంతో, క్రమశిక్షణతో, ప్రజల మద్దతు సాధించే విధంగా కృషి చేయాలి. ఇంటింటికీ వెళ్లి పార్టీ అభ్యర్థి విజయాన్ని ఖాయం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ నాయకులు బోడ డిన్న,సందీప్ రెడ్డి, బోడ జగ్జీవన్ , సమీర్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సూర్యాపేట డిసిసి ప్రెసిడెంట్ లంబాడీలకు ఇవ్వాలి

-డాక్టర్ బి కృష్ణా నాయక్ హైకోర్టు అడ్వకేట్

మఠంపల్లి, అక్టోబర్ 28(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా డిసిసి ప్రెసిడెంట్ పదవిని లంబాడీలకు కేటాయించాలని హైకోర్టు అడ్వకేట్ సామాజిక తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ భూక్య కృష్ణ నాయక్ కాంగ్రెస్ పార్టీ పెద్దలకు విజ్ఞప్తి చేశారు. సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలైన హుజూర్ నగర్, కోదాడ సూర్యాపేట, తుంగతుర్తిలలో సింగిల్ లార్జెస్ట్ కమ్యూనిటీ ఆయన లంబాడీలకు కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ గుర్తించి డిసిసి పదవిని ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ పెద్దలకు తెలియజేశారు. సూర్యాపేట జిల్లాలో లంబాడీలు ఓటు బ్యాంకు గా మాత్రమే ఉన్నారని ముఖ్యమైన పదవులలో లంబాడీలకు మొండి చేయి చూపిస్తున్నారని, డిసిసి పదవి లంబాడీలకు ఇచ్చి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. స్థానిక హుజూర్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి ఈ విషయంలో



చొరవ తీసుకొని లంబాడీలకు డిసిసి పదవి ఇచ్చే విధంగా డి సి సి ఎన్నిక కమిటీ పరిశీలకులకు సూచించాలని తెలియజేశారు.మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రతి ఎన్నికల్లోను హుజూర్ నగర్ ప్రజలతో పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సూర్యాపేట జిల్లా లంబాడీలు అత్యధిక ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని కృష్ణ నాయక్ గుర్తు చేశారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎన్నిసార్లు పోటీ చేసిన ఈ ప్రాంత ప్రజలు తిరుగులేని మెజార్టీని కట్టబెట్టారని దానికి ప్రతిఫలంగా మంత్రి ఉత్తమ్ లంబాడీలకు డిసిసి పదవిని అదేవిధంగా హుజూర్ నగర్ నుంచి లంబాడీలకు మంత్రి పదవిని ఇవ్వాలని కోరారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో సుమారు 40 వేలకు పైచిలుకు ఓట్లు కలిగినటువంటి లంబాడీలకు ఎస్ టి రిజర్వ్ చేయాలని 2026 డిలిమిటేషన్ కమిటీకి మంత్రి ఉత్తమ్ సిఫారసును పంపాలని కోరారు. హుజూర్ నగర్ ప్రాంత ప్రజల ఓట్లతో దశాబ్దాలుగా అనేక రకాల పదవులు అనుభవించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వారి యొక్క చిత్తశుద్ధిని లంబాడీలపై వారికున్న ప్రేమను నిరూపించుకునే సమయం ఆసన్నమైందని కృష్ణ నాయక్ సూచించారు.

# తెలంగాణ జాగృతిజనం బాటవిజయవంతం చేయాలి

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 28

జిల్లా అధ్యక్షులు శ్రీశైలం, అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాగృతి రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు మారేపల్లి మాధవి మాట్లాడుతూ. చారిత్రక నేపథ్యము గలిగిన వరంగల్ ఉమ్మడి జిల్లాలో నవంబర్ 8 ,9 తేదీలలో జాగృతి జనం బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పవిత్ర పుణ్యస్థలాలు కిలా వరంగల్ కోట ,వేయి స్తంభాల గుడి ,భద్రకాళి దేవాలయం ను జాగృతి చీఫ్ కల్వకుంట్ల కవిత సందర్శిస్తారని తెలియజేశారు. ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు, మాట్లాడుతూ. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లాలోని మేధావులు , ప్రొఫెసర్లు, న్యాయవాదులను , డాక్టర్లు, ఇంజనీర్లు, జర్నలిస్టులు, కుల ప్రజా సంఘాల నేతలను కలిసి జాగృతి జన



బాట కార్యక్రమంలో మమేకం కావాలని కోరారు. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏ దిశగా సాగాలని మేధావులు కోరుకుంటున్నారు అనే అంశాల తో పాటు సామాజిక తెలంగాణ సాధన దిశగా కవితక్క తో చర్చ ఉండబోతుంది. జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని దుయ్యబట్టారు. బీసీలకు 42% రిజర్వేషన్ లను అమలు చేయటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. జాగృతి జిల్లా అధ్యక్షులు శ్రీశైలం మాట్లాడుతూ. ఎక్కడైతే పౌర సమాజం అన్యాయానికి అంచివేతకు గురి అయితే అక్కడ కమ్యూనిస్టులు పుట్టుకొస్తారని అన్నారు అలాగే తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాన్ని ఎదురుకొనేందుకే తెలంగాణ జాగృతి ఆవిర్భవించిందని పేర్కొన్నారు. హనుమకొండ వరంగల్ జిల్లాలో నవంబర్ 8 9 తేదీలలో జరిగే జాగృతి జనం బాటలో సబ్బండ వర్గాలు మమేకం కావాలని కోరారు. అనంతరం జాగృతి జనం బాట వాల్ పోస్టర్ ఆవిష్కరణ జరుపబడును. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ మహిళా అధ్యక్షురాలు నూకల రాణి కూతాడి కుమారస్వామి ఓని సదానంద కేమసారం రమేష్ శ్రుతిజ్ మల్లేష్ సంతోష్ సంతోష్ భరత్ కిషోర్ మంజుల స్వాతి సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# పటాన్చెరులో ఛట్ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక

పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై మంగళవారం ఉదయం ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఛట్ పూజ ఉపవాస దీక్షల ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన పటాన్చెరు ఎమ్మెల్యే



గూడెం మహిపాల్ రెడ్డి సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ దంపతులు, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, గూడెం విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో ఉత్తర భారతీయులు భక్తి శ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు.

## హరీశ్ రావు పితృవియోగం పట్ల

# ఆదర్శ రెడ్డి దంపతుల సంతాపం

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక

పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ రెడ్డి, భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పితృవియోగం పట్ల గాఢ సంతాపం తెలిపారు. మంగళవారం వారు హరీశ్ రావు నివాసానికి వెళ్లి ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణవార్త



తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా తండ్రి కోల్పోవడం ఎంతో పెద్ద నష్టం అని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆదర్శ రెడ్డి దంపతులు మాట్లాడుతూ తన్నీరు సత్యనారాయణ జీవితాంతం సాదాసీదా జీవన విధానాన్ని అనుసరించి సమాజానికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. హరీశ్ రావు ప్రజల కోసం నిరంతరం శ్రమించే నాయకుడు కావడంతో, ఈ లోటు ఆయనకు ఎంతో బాధ కలిగిస్తుందని అన్నారు. తన్నీరు సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని ఆదర్శ రెడ్డి దంపతులు ప్రార్థించారు.

# మండల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన జ్యోత్స్న పాటిల్



వాంకిడి, అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల నూతన ఎంపీడీవో గా టి.జి.పి.ఎస్సీ గ్రూప్- 1 లో ఎంపికైన జ్యోత్స్న పాటిల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ తర్వాత పాటిల్ మాట్లాడుతూ.. మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని, కార్యాలయ సిబ్బంది మండల ప్రజలకు మరింత సేవ చేయాలని సూచించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ఆమెకు శాలువాతో సన్మానం చేసి, కొత్త ఎంపీడీవో కు అభినందనలు తెలిపారు. ఎంపీఓ జావిద్, ఏపీఓ శ్రవణ్ కుమార్, మడావి బాబు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ విజయంలో యువమోర్చా శ్రేణులు క్రియాశీలకంగా పనిచేయాలి : కుమార్ యాదవ్



కూకట్‌పల్లి అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఎల్.దీపక్ రెడ్డిని భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించేందుకు యువమోర్చా కార్యకర్తలు సైనికుల వలె పని చేయాలని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. బోరబండ డివిజన్ కార్యకర్తల సమావేశంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు గణేష్, మాజీ ఎమ్మెల్యే ధర్మారావుతో కలిసి కుమార్ యాదవ్ మాట్లాడుతూ, బీజేపీ విజయంలో పార్టీ యువమోర్చా కార్యకర్తలు క్రియాశీలకంగా పని చేయాలన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా పెద్దఎత్తున యువ సమ్మేళనాలు, బైక్ ర్యాలీలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ఉప ఎన్నికకు సంబంధించి పలు విషయాలపై కుమార్ యాదవ్ యువమోర్చా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధ్యులైన ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలి

-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



గంగాధర అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక) :

గంగాధర మండలం కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను వేధించిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ తో ఫోన్‌లో మాట్లాడి, పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులను వేధించిన అటెండర్ యాకూబ్ పాషాను విధుల నుండి పూర్తిగా తొలగించాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే సూచనల మేరకు విద్యాశాఖ అధికారులు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ మెమోలు జారీ చేసి, వారిని ఇతర పాఠశాలలకు బదిలీ చేయనున్నట్లు సమాచారం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు.

# MGMలో దారుణం.. రోగిపై సెక్యూరిటీ గార్డుల దాడి.

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 28

వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో సోమవారం రాత్రి సెక్యూరిటీ గార్డులు పేషెంట్పై దాడికి పాల్పడ్డారు. రోగిని బయటకు లాక్కొచ్చి, పిడిగుద్దులు గుద్దిన వైనం పోలీసుల ఎదుటే చోటుచేసుకోవడం గమనార్హం. దాడికి గురైన వ్యక్తి మానసిక రోగి అని చెబుతున్నప్పటికీ అతనిపై దాడి చేయడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.



## వసతి గృహము విద్యార్థులకు నాల్గు జతల బట్టలు పంపిణి



సంగారెడ్డి అక్టోబర్ 28(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్ల రాయికోడ్ మండల కేంద్రములో గల SC వసతి గృహము విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం 2025–26 సంవత్సరానికి గాను నాల్గు జతలు ఏకరూప దుస్తులు పంపిణి చేయడం జరిగింది. వాటిని నేడు వసతి గృహము అధికారి కృష్ణ వంశీ గారి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది. అనంతరం వసతి గృహము అధికారి మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థుల ఉన్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుంది. కావున విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరడమైనది. చదువే కాకుండా ఆట,పాటలలో బాగా రాణించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో ట్యూటర్ శివ శంకర్, వసతి గృహము సిబ్బంది మొగులప్ప, నర్సమ్మ మరియు పుష్పమ్మ పాల్గొన్నారు.

## బీరంగూడలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం త్వరలో ప్రారంభం



పటాన్‌చెరు నియోజకవర్గం అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శివాలయం గుట్టపై త్వరలో అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులతో కలిసి ఆలయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ జెడ్పీటిసి సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కొల్లూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎంపిడిఓ లు



పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్28 ( తెలంగాణ పత్రిక )



గ్రూప్ –1 నియామకాల లో భాగంగా పెద్దపెల్లి జిల్లాకు కేటాయించిన 3 ఎంపిడిఓలు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రూప్ 1 ఫలితాలలో 509 ర్యాంకు సాధించిన కరీంనగర్ కు చెందిన కంకణాకల శ్రీజా రెడ్డి, 609 ర్యాంకు సాధించిన జగిత్యాలకు చెందిన వేముల సుమ లత, 446 ర్యాంకు సాధించిన కరీంనగర్ జిల్లాకు చెందిన సాదినేని ప్రియాంక లను పెద్దపెల్లి జిల్లా కేడర్ కు కేటాయించారు కంకణాల శ్రీజ రెడ్డి ను మంథని ఎంపీడీవో గా,వేముల సుమ లతను అంతర్గాం ఎంపీడీవో గా, సాదినేని ప్రియాంక ను కమాన్ పూర్ ఎంపిడిఓ గా కలెక్టర్ కేటాయించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరుతో భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దు

-బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ..
-దర్గా–కోటిలింగాల అంశంపై స్పష్టత ఇవ్వాలి"
-ప్రతాపరామకృష్ణ డిమాండ్

వేములవాడ, అక్టోబర్,28, తెలంగాణ పత్రిక.



రాజన్న క్షేత్రం వేములవాడలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న రీనోవేషన్ పనులు భక్తుల్లో ఆందోళన కలిగిస్తున్నాయని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ...గత నాలుగు, ఐదు నెలలుగా దేవాలయం పనులు ఎప్పుడు మొదలవుతాయి, ఎప్పుడు పూర్తవుతాయి అనే అంశంలో స్పష్టత లేకుండా జరుగుతున్నాయి. దేవాదాయ శాఖ అధికారులు కూడా ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదు. అధికార పార్టీ మాత్రం తాము అభివృద్ధికి అడ్డుగా మారుతున్నామనే తప్పుడు ప్రచారం చేస్తోంది. కానీ మేము ఎట్టి పరిస్థితుల్లోనూ అభివృద్ధికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. గత పది, పదిహేను రోజులుగా పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్న ఆయన, "మేము వాటికి వ్యతిరేకం కాదు. అయితే కనీసం భక్తులకు రెండు నుంచి మూడు గంటలైనా దర్శనం కల్పించాలని మే 14న బంద్ సమయంలో అఖిలపక్ష కమిటీ తరఫున ఇదే డిమాండ్ చేశామని గుర్తుచేశారు. కోటిలింగాలను తొలగించే ఆలోచన భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని అదే సమయంలో ఆలయంలో ఉన్న దర్గాను అలాగే ఉంచి, కోటిలింగాలను మాత్రమే తొలగిస్తే మతపరమైన ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం రెండు అంశాలపై సమాన నిర్ణయం తీసుకోవాలన్నారు. లేకుంటే కోట్లాది హిందువుల ఆత్మగౌరవం దెబ్బతింటుందని హెచ్చరించారు. దేవాదాయ శాఖ సెక్యులర్ శాఖనా? లేక మతపరమైన శాఖలా?" అని ప్రశ్నించిన ప్రతాపరామకృష్ణ, "పవర్ ప్రెజెంటేషన్ రోజున కూడా అధికారులు దర్గా అంశంపై స్పష్టత ఇవ్వలేదన్నారు. ఇది భక్తుల్లో అనుమానాలు కలిగిస్తుందని విమర్శించారు.వేములవాడలో హిందూ, ముస్లిం వర్గాలు శతాబ్దాలుగా సామరస్యంగా జీవిస్తున్నప్పటికీ, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఆ సామరస్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఈ అంశంపై స్పందించాలని కోరారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా, రెండు వర్గాల మధ్య సమతౌల్యం ఉండేలా ప్రభుత్వం వ్యవహరించాలన్నారు. దేవాదాయ శాఖ ఒక వారం రోజుల్లో దర్గా అంశంపై స్పష్టత ఇవ్వాలి. లేకపోతే బీజేపీ భవిష్యత్ కార్యాచరణలో రాజీ ఉండదన్నారు. ఇది కేవలం బీజేపీ సమస్య కాదు, హిందూ సమాజ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం. అవసరమైతే మళ్లీ వేములవాడ బంద్ పిలుపునిస్తామని ప్రతాపరామకృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు. రాపెల్లి శ్రీధర్ రేగుల మల్లికార్జున్ సంటి మహేష్ వివేక్ రెడ్డి సాయి బిల్లాకృష్ణ మహంకాళి శ్రీనివాస్ రేగుల రాజ్ కుమార్ రేనీకిందిఅశోక్ కటకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

-వర్షాల నేపథ్యంలో వరి కోతలు, రైతులు తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలి
-సరైన తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు చేయాలి
-ముష్టిపల్లిలో మెప్మా కొనుగోలు కేంద్రం తనిఖీ చేసిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 28(తెలంగాణ పత్రిక)





జిల్లాలోని పంట ఉత్పత్తుల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మెప్మా ఆధ్వర్యంలో ముష్టిపల్లిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇంత వరకు ఎంత ధాన్యం వచ్చింది?ఎంత కొనుగోలు చేశారో ఆరా తీశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు.కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్,నీటి,విద్యుత్ సరఫరా వసతి కల్పించాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.సరైన తేమ శాతం 17 వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వర్షాల నేపథ్యంలో ఇంకా వరి కోతలు మొదలు పెట్టని రైతులు రెండు రోజుల పాటు వాయిదా వేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం,సిరిసిల్ల తహసిల్దార్ మహేష్ కుమార్,మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్,మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణధానంతో సమానం:: జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్

-అమరవీరుల త్యాగాలకు నివాళిగా మెగా రక్తదాన శిబిరం

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 28(తెలంగాణ పత్రిక)






అమరవీరుల వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణ పరిధిలోని కల్యాణ లక్ష్మీ గార్డెన్స్‌లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై,రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి స్వయంగా రక్తదానం చేసి,రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రక్తదానం ప్రాణధానంతో సమానమని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి జీవితాలను కాపాడడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుందన్నారు.అమరవీరుల వారోత్సవాల సందర్భంగా స్వచ్ఛందంగా యువత,ప్రజలు,ఆటో డ్రైవర్లు,పోలీస్ అధికారులు,సిబ్బంది సుమారు 460 మంది రక్తదాన శిబిరంలో పాల్గొనడం అభినందించదగ్గ విషయమని,విధి నిర్వర్తనలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ మరువదని,వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాకుండా సేవా కార్యక్రమాల్లోను ముందు వరసలో వుంటారని,ముఖ్యంగా రక్తదానంపై వున్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు.మనం చేసే రక్తదానం వలన అత్యవసర సమయంలో,ప్రమాద సమయంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి,తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సిఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్,శ్రీనివాస్,వెంకటేశ్వర్లు,నాగేశ్వరరావు,మధుకర్, నటేష్,ఆర్ఐ లు మధుకర్,రమేష్,యాదగిరి,ఎస్ఐ లు,డాక్టర్ సంధ్యారాణి,కరీంనగర్,సిరిసిల్ల,నిజామాబాద్ జిల్లాకు చెందిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు గుడ్లరవి,పెండ్యాల కేశవరెడ్డి,బుస్స ఆంజనేయులు,కరీంనగర్,సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ ఐక్యవేదిక గ్రామ కమిటీల ఎన్నిక



మంగపేట అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)



బీసీ ఐక్యవేదిక మండల కమిటీ అధ్యక్షుడు కోడెల నరేష్ ప్రధాన కార్యదర్శి,యగ్గడి అర్జున్ ఆధ్వర్యంలో కోమటిపల్లి,బోర్ నర్సాపూర్ గ్రామ కమిటీలు వేయడం జరిగినది కోమటిపల్లి గ్రామ బీసీ కమిటీ అధ్యక్షులుగా దామోర రాజు,ప్రధాన కార్యదర్శిగా లోడే సురేష్, ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి కృష్ణ బాలగాని మల్లేష్ ప్రధాన,కార్యదర్శులుగా సముద్రాల సతీష్ నలుబాల శ్రీను ప్రచార కార్యదర్శులుగా అంబటి సాయి గుండ గాని మహేష్,సహాయ కార్యదర్శిగా బుర్ర సతీష్ కోశాధికారిగా సింగారపు శ్రీకాంత్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదిర నాగరాజు, మీడియా ఇన్చార్జిగా మహేష్,బోర్ నర్సాపురం గ్రామ బీసీ ఐక్య కమిటీ అధ్యక్షులుగా కోడం శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా పూసల కనకం ఉపాధ్యక్షులుగా సంగోజు రవీంద్ర చారి రావుల రమణ ప్రచార కార్యదర్శిగా ఇరుస వడ్ల వెంకన్న బండపల్లి కేశవులు సహాయ కార్యదర్శులుగా ధూళిపాలి గణేష్ కోశాధికారిగా మద్రి భాస్కర్ బండపాలి రవీందర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నూతల కంటి రమేష్ సలహాదారులుగా కోడెం నాగేశ్వరరావు చిట్టి పోతుల నరసయ్య వడ్లకొండ చిన్నబాబు సిరికొండ కేశవులు నియమితులు అయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్నటువంటి బీసీలు పాల్గొన్నారు....

# లైంగిక వేధింపుల్లో హెచ్ఎం, సిబ్బంది పాత్రపై విచారణ కొనసాగుతోంది

-అవసమైతే వారిపైనా పోక్సో కేసు నమోదు చేయాలి
-ఈ ఘటనపై కరీంనగర్ జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ సీరియస్ గా ఉన్నారు
-పిల్లల భవిష్యత్తుతో ముడి పడి ఉన్న సమస్య
-దయచేసి మీడియా సంయమనం పాటించాలి
-వంగరలో గురుకుల విద్యార్థి ఆత్మహత్య దారుణం
-బీఆర్ఎస్ పాలన తరహాలోనే కాంగ్రెస్ పాలన కొనసాగుతోంది
-ఇకనైనా గురుకులాలు, హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
-తెలుగు రాష్ట్రాలపై భారీ వర్షాల నేపథ్యంలో రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు
-కరీంనగర్ లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 28:

కరీంనగర్ జిల్లాలోని ఓ పాఠశాలలో యాకుబ్ భాషా అనే అటెండర్ విద్యార్థులపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటనలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం గత 5 రోజుల నుండే లోతైన విచారణ జరిపి నివేదిక తెప్పించుకున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. పోక్సో కేసు కావడంతో విషయం బయటకు వస్తే విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందనే ఉద్దేశంతోనే ఈ విషయాన్ని బయటకు రానియ్యలేదన్నారు. ఈ వ్యవహారంలో సంబంధిత పాఠశాల హెడ్మాస్టర్ నిర్లక్ష్యం ఉన్నట్లు తేలడంతో హెచ్ఎం ను కూడా సస్పెండ్ చేశారన్నారు. ఒకవేళ లైంగిక వేధింపుల విషయంలో హెచ్ఎం, ఇతర సిబ్బంది పాత్ర కూడా ఉన్నట్లు తేలితే వారిపై పోక్సో కేసు నమోదు చేసేందుకు వెనుకాడొద్దని ఇప్పటికే జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ను కోరినట్లు తెలిపారు. మంగళవారం కరీంనగర్ లో ఓ ప్రైవేట్ చైల్డ్



రిహాబిలిటేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ వద్ద మీడియా ప్రతినిధులు ఈ అంశాన్ని ప్రస్తావించగా పై విధంగా స్పందించారు. “నిన్న కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలో జరిగిన ఘటన దారుణం. ఇది పోక్సో కేసు. పిల్లల జీవితాలతో ముడిపడి ఉన్న సమస్య. దీనిని ప్రచారం చేయడంవల్ల వాళ్ల జీవితాలు ప్రమాదంలో పడతాయి. దయచేసి మీడియా సంయమనంతో వ్యవహరించాలి”అని అభ్యర్థించారు. “ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ గత 5 రోజుల నుండి లోతైన విచారణ జరిపించారు. నివేదిక తెప్పించారు. నిందితుడికి ఏ విధమైన ట్రీట్ మెంట్ ఇవ్వాలో ఆ ట్రీట్ మెంట్ ఇస్తున్నారు. ఈ వ్యవహారంలో హెడ్మాస్టర్ నిర్లక్ష్యం కూడా ఉన్నట్లు తేలింది. దీంతో ఆమెను సస్పెండ్ చేశారు. వారి పాత్ర ఉంటే వాళ్లపైనా పోక్సో కేసు పెట్టేందుకు వెనుకాడవద్దని అధికారులకు చెప్పాను. పిల్లలకు భరోసా ఇవ్వడంతోపాటు వారి తల్లిదండ్రులు ఆందోళన పడకుండా ధైర్యం కల్పించాలని కోరిన. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి భరోసా కల్పించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.”అని వివరించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని వంగర గురుకుల పాఠశాలలో ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని మీడియా ప్రస్తావించగా “వంగర గురుకుల పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్య దారుణం. నిర్బంధ విద్య కోసం ఇబ్బంది పెట్టకుండా విద్యార్థుల మానసిక పరిస్థితిని తెలుసుకుని అందుకు అనుగుణంగా వ్యవహరించాలి. దురదృష్టమేమింటే ఆనాడు బీఆర్ఎస్ హయాంలోనూ గురుకులాలు, హాస్టళ్లలో విద్యార్థులు పెద్ద ఎత్తున ఆత్మహత్యలు చేసుకున్నారు. బాసర ట్రిపుల్ ఐటీలోనూ ఆత్మహత్యల పరంపర కొనసాగింది. నెలల తరబడి విద్యార్థులు ఆందోళన పట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పరిస్థితి మారుతుందేమోనని అందరూ భావించారు. కానీ కాంగ్రెస్ పాలనలోనూ ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే ఉంది. గురుకులాల, హాస్టళ్ల దుస్థితి మారలేదు. ఒక ఘటన జరిగితే అది మళ్లీ పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కానీ ప్రభుత్వం గురుకులాలను, హాస్టళ్లను గాలికి వదిలేయడంవల్లే ఈ దుస్థితి నెలకొంది. ఇకనైనా ప్రభుత్వంపై గురుకులాలు, హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నా.”అని వివరించారు.

**భారీ వర్షాల నేపథ్యంలో....**

మొంథా తుఫాను ప్రభావంవల్ల తెలుగు రాష్ట్రాలకు నేడు, రేపు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలందించేందుకు సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు. “ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్ టీంలను అలర్ట్ చేశాం. ఆంధ్రప్రదేశ్ లోని 19 జిల్లాల్లో వర్ష ప్రభావం భారీగా ఉన్నందున ఆ రాష్ట్రానికి అవసరమైన ఎన్డీఆర్ఎఫ్ బ్రందాలను ఇప్పటికే పంపించాం. ఎన్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నాం. అవసరమైతే అదనపు టీంలను పంపేందుకు సిద్ధంగా ఉన్నాం. తెలంగాణలోనూ పెద్దపల్లి, ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశమున్నందున ఆయా జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలి. అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా ప్రాణ నష్టం లేకుండా చూడాలి. కేంద్రం పక్షాన అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాం.”అని పేర్కొన్నారు.

# పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవంగా రక్తదాన శిబిరము ఏర్పాటు

తెలంగాణ దినపత్రిక : అక్టోబర్ 28.

బోధన్ పట్టణంలోని మంగళవారం రోజున పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాద్ పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో బోధన్ డివిజన్ లో స్థానిక పోలీస్ స్టేషన్ నందు రక్తదాన శిబిరము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్త దాన శిబిర కార్యక్రమంలో బోధన్ ఏసిపి. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఎసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ సమాజ సేవలో భాగంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమంగా రక్తదాన శిబిరము ఏర్పాటు చేశామన్నారు. డివిజన్ లో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో బ్లడ్ డొనేషన్ ఆర్గనైజేన్



చేయడం జరిగింది అన్నారు. ఈ రక్తదాన శిబిరానికి పెద్ద ఎత్తున అన్ని పోలీస్ స్టేషన్ నుండి పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు. స్థానిక ప్రజలతో పాటు పోలీస్ సిబ్బంది రక్తదాన శిబిరానికి తమ వంతు రక్త దానం ఇచ్చి రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా రక్తదాన శిబిరాన్ని విజయవంత చేసినందుకు స్థానిక ప్రజలకు పోలీస్ సిబ్బందికి బోధన్ ఎసిపి శ్రీనివాస్ అభినందనలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో




బోధన్ ఎసిపి శ్రీనివాస్, సిఐ వెంకటనారాయణ, రూరల్ సిఐ విజయబాబు, రూరల్ ఎస్సై మహేందర్, బోధన్ మున్సిపల్ కమిషనర్ కృష్ణ యాదవ్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, పట్టణ ప్రజలు, ఇందరు మోడల్ స్కూల్ కిషోర్ కుమార్, విద్యా వికాస్ జూనియర్ కాలేజ్ శ్రీనివాస్ రావు, బిజెపి పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపికిషన్, , పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం : ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక

రామచంద్రాపురం పట్టణంలోని ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి నివాసంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన చాకలి వెంకటేష్‌కు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.22,500 మంజూరు కాగా, ఎమ్మెల్సీ అంజిరెడ్డి చేతులమీదుగా చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ,



“ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు వరంగా మారింది. స్థానిక కార్యకర్తలు సమస్యను తెలియజేయగానే వెంటనే సాయం అందించాం. సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతోంది. పేదల అభివృద్ధి, సంక్షేమమే మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం” అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో ఆర్. శ్రీనివాసరెడ్డికి పీహెచ్.డి.

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక

గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి ఆర్. శ్రీనివాసరెడ్డి పీహెచ్.డి. పట్టాకు అర్హత సాధించారు. ‘రిలుజోల్, 2-(4-అమినోఫెనిల్) బెంజోథియాజోల్, సీరం అల్బుమిన్, డీఎన్ఏల పరస్పర చర్యపై అధ్యయనం’ అంశంపై సిద్ధాంత వ్యాసం సమర్పించారు. ఈ పరిశోధన జీవసంబంధ స్థూల అణువులతో బెంజోథియాజోల్ అనలాగ్‌ల పరమాణు పరస్పర చర్యలను అర్థం చేసుకోవడంలో విలువైన సహకారాన్ని అందించిందని గీతం రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బిజయ కేతన్ సాహూ మంగళవారం విడుదల చేసిన



ప్రకటనలో తెలిపారు. డాక్టర్ రెడ్డి పరిశోధన రిలుజోల్, 2-(4-అమినోఫెనిల్) బెంజోథియాజోల్ సంయోగాల ద్వారా డీఎన్ఏ, హ్యూమన్ సీరం అల్బుమిన్ (హెచ్ఎస్ఏ)లో జరిగే బైండింగ్ లక్షణాలు, థర్మోడైనమిక్ పారామితులు, నిర్మాణాత్మక మార్పులను విశ్లేషించింది. మాలిక్యులర్ డాకింగ్ సిమ్యులేషన్లు ఈ పరిశీలనలకు మరింత బలాన్ని చేకూర్చాయి. ఈ ఫలితాలు ఔషధ రూపకల్పన, పంపిణీ వ్యవస్థలు, కొత్త హైబ్రిడ్ ఉత్పత్తుల అభివృద్ధి వంటి రంగాల్లో ఉపయోగపడే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పీహెచ్.డి. పట్టా సాధించినందుకు గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, అధ్యాపకులు, సిబ్బంది డాక్టర్ శ్రీనివాసరెడ్డిని అభినందించారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్య అభిషేకములు



మఠంపల్లి, అక్టోబర్ 28(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు మంగళవారం శ్రీ స్వామి వారికి ప్రాతఃకాలమున నిత్యాభిషేకములు, నిత్య హోమములు జరిగినవి. కార్తీక మాస సందర్భంగా స్థానిక శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకములు విశేష అర్చనలు నిర్వహించబడినవి. తదుపరి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు , పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజనేయ చార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. కళ్యాణంలో పాల్గొన్న దంపతులు జి వినోద్ దంపతులు, సాయిరాజ్ దంపతులు వారలు పాల్గొన్నారు. దేవాలయం నిత్య అన్నదానంలో 109 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగినది.

## నూతన ఎంపీడీవో కు మండల కాంగ్రెస్ నాయకుల సన్మానం



వాంకిడి, అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలానికి నూతనంగా నియమితులైన ఎంపీడీవో జ్యోత్స్న పాటిల్‌ను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి, శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. మండల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఓబీసీ సెల్ అధ్యక్షులు జాబోరె గణేష్, మాజీ ఉపసర్పంచ్ సెల్వట్కార్ పెంటు, సీనియర్ నాయకుడు కొబ్రగడే విలాస్,సమేల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రేపాక నాగభూషణం, టికానంద్, సామల రమేష్, మండల ఎంపీఓ జావిద్ ఉన్నారు.

## రైతులను ముంచిన అకాల వర్షాలు



వాంకిడి, అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక):



వాంకిడి మండలంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు రైతులను తీవ్రంగా దెబ్బతీశాయి. తెల్ల బంగారంగా పేరుగాంచిన పత్తి పంట ఈసారి రైతుల ముఖాలపై ముసురుగా మారింది. పంట చేతికి వచ్చే సమయానికే కురిసిన వర్షాలతో పత్తి కాయలు రాలిపోగా, తడిసిన పంట మార్కెట్లో అమ్ముడవడం లేదు. మండల వ్యాప్తంగా వందల ఎకరాల్లో పత్తి, కంది పంటలు నాశన మయ్యాయి. రైతులు పెట్టిన లక్షల్లో పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొందని, కౌలు రైతులు కౌలు డబ్బులు, పెట్టుబడులు రెండు కోల్పోయి తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారులు తడిపత్తిని కొనడంలో ఆసక్తి చూపకపోవడంతో రైతులు ఇబ్బందుల్లో ఉన్నారు. ఈ ఏడాది ప్రకృతి వైపరీత్యంతో రైతుల ఆశలు నీరాజనమయ్యాయి. వర్షాలు కొనసాగితే పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని రైతులు ఆందోళన తున్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో మొంథా తుఫాన్ కారణంగా విమానాలు రద్దు..

రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక.

మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి వెళాల్సిన విమానాలు రద్దు అయినట్లు అధికారులు తెలిపారు. శంషాబాద్ నుంచి బయల్దేరాల్సిన 18 విమానాలు రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. మొంథా తుఫాన్ కారణంగా వాతావరణం అనుకూలించక పోవడంతో విమానాలు రద్దు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. మొంథా తుఫాను ప్రభావంతో రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి.. మరోవైపు వాతావరణంలో తీవ్ర మార్పులు చోటుచేసుకోవడంతో ఏపీకి చేరుకోవాల్సిన విమానాలను అధికారులు రద్దు చేశారు..

## సమాచార హక్కు చట్టం కింద ప్రభుత్వ ఉద్యోగుల ఆస్తులు బహిర్గతం చేయాలి

**– డా. మారెల్లి విజయ్ కుమార్**

భద్రాద్రి కొత్తగూడెం,క్రైం అక్టోబర్ 28:( తెలంగాణ పత్రిక)



సమాచార హక్కు చట్టం కింద ప్రభుత్వ ఉద్యోగుల ఆస్తుల వివరాలను బహిర్గతం చేయడంలో ఎలాంటి మినహాయింపులు లేవని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేట్ జిల్లా అధ్యక్షుడు డా. మారెల్లి విజయ్ కుమార్ తెలిపారు. ప్రజా ప్రతినిధులు ఎన్నికల సమయంలో తమ ఆస్తులను వెల్లడించాల్సి ఉంటే, ప్రభుత్వ ఉద్యోగులు కూడా ప్రజా సేవకులుగానే పరిగణించబడతారని ఆయన పేర్కొన్నారు. 2009లో మాజీ కేంద్ర సమాచార కమిషనర్ శైలేష్ గాంధీ ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రభుత్వ ఉద్యోగుల ఆస్తి వివరాలు "వ్యక్తిగత గోప్యత" కింద రక్షించబడవని, వాటిని ప్రజలకు అందించవచ్చని చెప్పారు. తాజాగా మద్రాస్ హైకోర్టు (2024) కూడా ప్రభుత్వ ఉద్యోగుల ఆస్తులు, అప్పులు "ప్రైవేట్ సమాచారం" కాదని స్పష్టం చేసిందని తెలిపారు. పారదర్శకత, అవినీతి నిరోధానికి ఇది దోహదం చేస్తుందని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన ఆస్తులు, అప్పులను నిజాయితీగా ప్రకటించాలని డా. విజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## నూజివీడు 9153 పుష్కల్ తో పుష్కలమైన దిగుబడులు




జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 28

కల్లెడ గ్రామంలో నూజివీడు సిడ్స్ వారి పుష్కల్ దొడ్డురకం వరి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని స్థానిక రైతు అంకతి రవి వరి క్షేత్రానికి విచ్చేసిన వివిధ గ్రామాల రైతులు నూజివీడు సీడ్స్ రీజినల్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పుష్కల్ దొడ్డు రకం 120-125 పంట కాలం. ఈ రకం ఖరీఫ్ రబి కాలానికి సాగు చేస్కోవచ్చని ఈ రకం లో ప్రతి కంకిలో అదిక సంఖ్యలో గింజలు వచ్చునని, మొక్క ఎదుగుదాల మధ్యస్థ ఎత్తు పెరుగును పుష్కల్ బిఎల్బి అగ్గితేగులు, బిపిహెచ్ తట్టుకోగలదు అని దీని వలన రైతులకు తక్కువ ఖర్చు అవుతుందని, తద్వారా రైతులకు అధిక ఆదాయం పొందావచ్చునని తెలిపారు. వచ్చే రబి లో మొక్క జొన్న రాకలైన విన్నర్, విన్నర్ గోల్డ్ మరియు ఐశ్వర్య రకాలను వాడి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. స్థానిక రైతు మాట్లాడుతూ పుష్కల్ అన్ని రకాల తెగుళ్లను పురుగును తట్టుకుంటుందని దాదాపు 30-35 క్వింటళ్లలో దిగుబడీ వస్తుందని ఆశభావం వ్యక్తం చేశారు. వచ్చే రబి,వానాకాలంలో ఈ పుష్కల్ రకం అధిక విస్తీర్ణం లో సాగు చేయవలసిందిగా కొరారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఏరియా మేనేజర్ రంజిత్ రెడ్డి, ఎం డి ఓ మారుతి, వంశీమరియు స్థానిక డీలర్స్ శ్రీనివాస్, లక్ష్మన్ వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి ని పరమర్శించిన యుఫ్ టివి సీఈవో ఉదయ నందన్ రెడ్డి..



వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 28 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వీణవంక మండల మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఇటీవల కాలంలో (తీవ్ర జ్వరంతో ) అనారోగ్యానికి గురయ్యారు ఈ విషయం తెలుసుకున్న యుఫ్ టివి సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి,ఎక్కటి రఘుపాల్ రెడ్డి ని ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దాసారపు ప్రభాకర్, మాజీ సర్పంచ్ గంగారెడ్డి తిరుపతిరెడ్డి, మేకల సమ్మిరెడ్డి, అమృత ప్రభాకర్,తాళ్లపెల్లి కుమారస్వామి, తోట్ల రాకేష్, సిరిగిరి రాజశేఖర్, పస్తం కుమార్ స్వామి, దాసరపు రాజు, చందు, అశోక్, లోకేష్, వంశీకృష్ణ, రాయిశెట్టి సమ్మయ్య, మద్రి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్తుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-యాజమాన్య హక్కులు లేకుండా**

**-100 కోట్ల ఆస్తి అక్రమంగా కబ్జా.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 28

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పట్టణంలో యావర్ రోడ్డు విస్తరణ ప్రధానం 1994 లో మాస్టర్ ప్లాన్ అమలుకోసం రోడ్డు 60 ఫీట్లు వరకు ఆమోదం పొందగా,సహజంగా భూసేకరణ చేస్తే నిజమైన యాజమాన్య హక్కులు ఉంటే, పరిహారం చెల్లించాలి. రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న వారిని బుజ్జగించి ఒప్పించి,మెప్పించి 60 ఫీట్ల వరకు విస్తరించినం. టవర్ రోడ్డు సైతం విస్తరించినం. 100 ఫీట్ల రోడ్డు విస్తరణ కోసం మునిసిపల్ లో ప్రతిపాదనలు చేసినా అప్పటి ప్రభుత్వ పాలనలో అమలుకు నోచుకోలేదు. అనంతరం మాస్టర్ ప్లాన్ ఆమోదం పొందింది. న్యూ బస్టాండ్ వద్ద 1952 ప్రాంతంలో పెట్రోల్, డీజిల్, దుకాణం లేకపోవడం తో ప్రజా అవసరాల కోసం దారం వీర మల్లయ్య కు 20 గుంటల భూమిని మున్సిపల్ కేటాయించింది. కేవలం పెట్రోల్,డీజిల్, కిరోసిన్ ఔట్లెట్ ఏర్పాటు చేయడం కోసం కేటాయించారు. పెట్రోల్ బంక్ కేవలం 4 గంటలు మాత్రమే ఉపయోగిస్తున్నారు. 1952 లో మున్సిపల్ 20 గుంటలు పెట్రోల్ డీసెల్ కిరోసిన్ పంపు ఏర్పాటు కోసం కి బాల రు. 2,000 విలువతో కేటాయించింది. భూమికి సంబంధించిన పత్రాలు సమర్పించాలని మున్సిపల్ కోరినా, దారం వీరమల్లయ్య జీవిత కాలంలో ఎటువంటి ఆధార పత్రాలు సమర్పించలేదు. కిబాల 1975 వరకు మున్సిపాలిటీకి సమర్పించలేకపోయారు. దారం వీరమల్లయ్య మరణంనంతరం వారి వారసులు కిబాలా ను తెర పైకి తీసుకు వచ్చారు. కిబాల 1952లో కేటాయించినట్లు పేర్కొన గా,1958 లో పత్రం తయారీ అయినట్లు తేలింది. మున్సిపాలిటీ నోటీసులు జారీ చేయటంతో ఆక్రమణదారులు కోర్టును ఆశ్రయించడం జరిగింది అక్రమనదారులు ఇంజెక్షన్ కోసం వెళ్ళారు కానీ ఏనాడు యాజమాన్య హక్కుల టైటిల్ కోసం కోర్టులను ఆశ్రయించలేదు. దారం వీర మల్లయ్య వారసులకు కోర్టులు ఎక్కడ కూడా యాజమాన్య హక్కులు



నిర్ధారించలేదు. 2004 లో మున్సిపల్ ఆస్తులు రక్షించాలి. అక్రమ దారులను తొలగించాలని, జగిత్యాల మున్సిపల్ సబ్ కమిటీ వేయగా, వివిధ అంశాలు పరిశీలించి, కిబాల అనుమాస్పదంగా ఉందని తేల్చారు. భూమి కూడా కేవలం పెట్రోల్ డీసెల్ కిరోసిన్ కోసం మాత్రమే కేటాయించారు. పెట్రోల్ బంక్ కేవలం 4 గుంటల్లో మాత్రమే ఏర్పాటు చేశారని, మిగిలిన 16 గుంటల భూమి స్వాధీనం చేసుకోవాలని మున్సిపల్ కౌసిల్ నంబర్ 140 ద్వారా తీర్మానం చేసింది. యాజమాన్య హక్కులు లేకుండానే క్రయ,విక్రయాలు చేశారు. వీరమల్లయ్య సోదరుడు పురుషోత్తం వారసత్వ ఆస్తిగా భాగాలు చేసుకున్నారు. రెవెన్యూ రికార్డులలో 1954- 55 కాశ్ర పహాని లోగానీ, పహానిలో గాని పేరు నమోదు కాలేదు. కేవలం కబ్జా కాలంలో మాత్రమే పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు యాజమాన్య హక్కులను గమనించడం లేదు. రోడ్డు విస్తరణకు పెట్రోల్ బంక్ వద్ద జనరేటర్ గది తొలగించాలని నోటీసు ఇస్తే, మంచాల కృష్ణ రిట్ పిటిషన్ వేశారు. పెట్రోల్ పంపు కోసం కేటాయించిన భూమి మినహా 16 గుంటల భూమి స్వాధీనం చేసుకోవాలనే మున్సిపల్ తీర్మానం 140 రద్దు చేయాలని మరో రిట్ వేశారు. మున్సిపల్ 140 తీర్మానం రద్దు చేయాలనే రిట్ చెల్లదని, యాజమాన్య హక్కుల కోసం సివిల్ కోర్టు కు వెళ్లాలని కోర్టు ఆదేశించింది. రోడ్డు విస్తరణకు సంబంధించి ప్రొసీజర్ ఫాలో కావాలని మాత్రమే కోర్టు సూచించింది. 1952 లో పెట్రోల్ డీసెల్, కిరోసిన్ పంపు కోసం భూమి కేటాయించినట్లుగా పేర్కొనగా, 1958 లో అమలు చేసినట్లు గా ఉందని కోర్టు తెలిపింది. కిబాలను దారం వీర మల్లయ్య మున్సిపల్ కు జీవిత కాలం సమర్పించకపోవడం కిబాల అనుమానంగా ఉందని ప్రకటించింది. దారం పురుషోత్తం ఒక సందర్భంలో యాజమాన్య హక్కులు లేవని కబ్జాలో మాత్రమే ఉన్నామని చెప్పారు. దారం వీర మల్లయ్య కబ్జా లో మాత్రమే ఉన్నారని, యజమాని అయి ఉంటే పట్టదార్ కాలం నంబర్ 8 లో నమోదు చేసేవారని,పిటిషనర్ కోర్టుకు సమర్పించిన పత్రంలో సైతం పట్టాదారు కాలమ్ లో పేరు లేనిది సమర్పించారని కోర్టు పేర్కొంది సహజంగా మున్సిపాలిటీ ప్రభుత్వ అనుమతి లేకుండ భూమి కేటాయించరాదు. ప్రభుత్వ అనుమతి పొందినట్లు ఏవిధమైన ఆదారం లేదు. మున్సిపల్ కౌన్సెల్ చేసిన తీర్మానం ఇప్పటికీ తీర్మానం అమల్లో ఉంది. దారం వీర మల్లయ్య వారసులు యాజమాన్య హక్కులు ధృవీకరించుకోలేదు. పహనీలో పేరు నమోదు కాలేదు. కిబాలా అనుమానంగా ఉంది. యాజమాన్య హక్కుల ధృవీకరణ కోసం కోర్టు కక్షిదారులకు సూచనలు చేసింది. కోర్టు తీర్పు వచ్చి 16 సంవత్సరాలు అవుతుంది. ఇప్పటివరకు కోర్టును ఎందుకు ఆశ్రయించలేదు. ఉద్దేశపూర్వకంగా కోర్టును ఆశ్రయించడం లేదు. యాజమాన్య హక్కులు ధృవీకరించుకోకపో తే 20 గుంటల పై ఆస్తి హక్కు ఉండదు. ఏ విధమైన యాజమాన్య హక్కులు లేకుండా సుమారు 100 కోట్ల ఆస్తిని అక్రమంగా అనుభవిస్తున్నారు. హై కోర్టు ఉత్తర్వులు సైతం దారం వీర మల్లయ్య వారసులకు వ్యతిరేకంగా ఉన్నాయి. మున్సిపాలిటీ కోర్టుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. పట్టణంలో రోడ్డు విస్తరణ లో పెట్రోల్ బంక్ జనరేటర్ ప్రధాన ఆటంకంగా మారింది. పెట్రోల్, డీజిల్, కిరోసిన్ కోసం కేటాయించిన భూమిని ఇతర అవసరాలకు వినియోగించడం చట్టపరంగా చెల్లదు. నిజంగా యాజమాన్య హక్కులు ఉంటే కోర్టును ఎందుకు ఆశ్రయించలేదు. జగిత్యాల పట్టణంలోని మున్సిపాలిటీకి చెందిన సర్వే నంబర్ 138 లో ఏవిధమైన యాజమాన్య హక్కులు లేకుండా అక్రమ స్వాధీనంలో ఉన్న ఆస్తులను మున్సిపల్ స్వాధీనం చేసుకోవాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ, మున్సిపల్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ కు లేఖలు రాస్తామని అన్నారు. ప్రభుత్వ ఆస్తులు రక్షింప చేయడం ప్రతి పౌరుడి, ప్రతి ప్రజా ప్రతినిధి బాధ్యత. రాజ్యాంగంలో నాలుగో పిల్లర్ గా పేర్కొన్న పాత్రికేయులకు కూడా ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ఉంది.

# వలపు వల తో ఎనిమిది లక్షల స్వాహా

**-గొంతు మార్చి, ప్రజలను ఏమార్చి మోసం చేస్తున్న ఘరానా మోసగాడి అరెస్ట్.**

**-అమ్మాయిల గొంతుతో మాట్లాడుతూ సైబర్ మోసం చేస్తూ ప్రజలను బురిడీ కొట్టిస్తున్న ఘరానా ముఠా అరెస్ట్.**

**-రూ 1.5 లక్షలు, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం.**

**-రెండు రోజుల్లో చేదించిన ఆదిలాబాద్ జిల్లా పోలీసులు**

**-నల్గొండలో ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన జిల్లా పోలీస్.**

**-వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.**

**-చాకచక్యంగా వ్యవహరించిన సైబర్ సెల్**

(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 28

**నిందితుల వివరాలు**

A1. మాలోత్ మంజి.. కృష్ణవేణి (21) s/o బాలు, రామచంద్రపురం తండా, మఠంపల్లి మండల్, సూర్యాపేట జిల్లా.

A2. బుక్య గణేష్ (19) s/o శ్రీను,రామచంద్రపురం తండా, మఠంపల్లి మండల్, సూర్యాపేట జిల్లా.

A3. రూపవత్ శ్రావణ్ కుమార్ (18) s/o శంకర్, రామచంద్రపురం తండా, మఠంపల్లి మండల్, సూర్యాపేట జిల్లా.

**వివరాలలో**

మద్దతు ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ఎం లక్ష్మీకాంత్ ఫిర్యాదు మేరకు ఈనెల 25వ తారీఖున ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పి



ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు.

**కేసు వివరాలు**

స్థానిక ఆదిలాబాద్ ఒకటి ఒకటైన పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన పాత్రికా సమావేశంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి మాట్లాడుతూ, బాధితుడు తన వివాహానికై ఆన్లైన్ నందు మరియు యుట్యూబ్ నందు వివాహ వధువుల కొరకై శోధిస్తున్న సమయంలో కృష్ణవేణి అనే అమ్మాయి ఫోటోతో యూట్యూబ్ నందు రూపవత్ శ్రావణ్ కుమార్ అనే వ్యక్తి బాధితునికి పరిచయమై కృష్ణవేణి అనే అమ్మాయి ఉందని నమ్మబలికి మాలోత్ మంజి అనే మోసగాని పరిచయం చేశాడు. ప్రధాన నిందితుడు మాలోత్ మంజి బాధితున్ని కృష్ణవేణి అనే అమ్మాయి పేరుతో, మహిళ గొంతుతో మాట్లాడి తను ఒక ధనవంతురాలని తన ఆస్తులు కోర్టు నందు చిక్కుకురాయని నమ్మబలికి, లాయర్ కి డబ్బులు ఇవ్వాల్సి వస్తుంది అదేవిధంగా వారి వివాహం తర్వాత తన ఆస్తులను తన వ్యాపారాన్ని బాధితుడు పూర్తిగా చూసుకోవాలి అని చెప్పి, అతని వద్దనుండి విడతలవారీగా ఎనిమిది లక్షల రూపాయలను మోసం చేసి తస్కరించడం జరిగింది అని తెలిపారు.



అదేవిధంగా తనకు బంగారం వ్యాపారాలు ఉన్నాయని వాటన్నింటిని నువ్వే చూసుకోవాలని నమ్మించడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంలో మహిళ గొంతుతో మాట్లాడిన ప్రధాన నిందితుడి మోసంలో పడిన బాధితుడు తనకు విడుదలవారీగా ఎనిమిది లక్షలు ఇచ్చి మోసపోవడం జరిగిందని 1930 ద్వారా సైబర్ ఫిర్యాదు చేయగా, ఈనెల 25వ తారీఖున ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ గారి ప్రత్యేక ఆదేశాల మేరకు, సైబర్ సెల్ మరియు వన్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన ప్రత్యేక బృందం సూర్యాపేట జిల్లా వద్ద నుండి ముగ్గురు నిందితులను పట్టుకొని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. మీరు వద్దనుండి ఒకటిన్నర లక్షల రూపాయల నగదు మరియు మూడు మొబైల్స్ ఫోన్ లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో wps ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, సైబర్ సెల్ ఎస్ ఐ గోపికృష్ణ, వన్ టౌన్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గోకుల్ జాదవ్, హెడ్ కానిస్టేబుల్ ఏ రమేష్, ఐటీ సెల్ కానిస్టేబుల్ అన్వేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఉప్పల విద్యా కల్పన ఏకాంత్ గౌడ్ జన్మదిన వేడుకలు

కూకట్‌పల్లి అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)



కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు ఉప్పల విద్యా కల్పన ఏకాంత్ గౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం పార్టీ నాయకుల సమక్షంలో ఘనంగా జరిగాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులతోపాటు వివేకానందనగర్ 122 డివిజన్ కు చెందిన కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరై విద్యా కల్పనగౌడ్ చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యా కల్పనగౌడ్ మాట్లాడుతూ, తనపై ఇంత అభిమానం చూపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులకు పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రంథాలయాన్ని సందర్శించిన ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 29 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని నేరడిగొండ మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో రిజిస్టర్లను పరిశీలించారు గ్రంథాలయానికి రోజు ఎంత మంది వస్తున్నారని, బుక్స్ అందుబాటులో ఉన్నాయా లేదా అని గ్రంథాలయ సిబ్బందిని వకాబు చేశారు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి



తీసుకురావాలని అన్నారు అదేవిధంగా నిరుద్యోగులు స్టడీ కోచింగ్ కు ప్రిపేర్ అయ్యేవారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని, ఇక్కడే చదువుకునే ఏర్పాట్లు చేస్తామని అన్నారు అనంతరం ఆయనకు గ్రంథాలయ సిబ్బంది, నాయకులు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగా రెడ్డి, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, అనుపట్ల సంజీవ్, గట్టు అశోక్, రమేష్, యువ నాయకులు యండి సద్దాం, లైబ్రరీయన్ శ్రీకాంత్, మరియు గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు ప్రణవ్ బాట

- గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి..ప్రణవ్...
- గ్రామాల సమస్యలే ప్రధాన ఎజెండాగా సాగిన సమావేశాలు.
- సీనియారిటితో పాటు సిన్సియారిటీ కూడా ముఖ్యమే..
- కార్యకర్తలకు ప్రజల సమస్యలపై దిశా-నిర్దేశం చేసిన పీపుల్ లీడర్..
- కోవర్ట్ రాజకీయాలపై,గ్రూప్ రాజకీయలపై పూర్తి నివేదిక ఉంది.
- కార్యకర్తలకు అండగా ఉంటా..
- గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలి.

హుజురాబాద్ అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)

గ్రామాల్లో సమస్యలపై ఎక్కడా రాజీపడవద్దని,సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధిగా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం రోజున పల్లె పల్లెకు ప్రణవ్ కార్యక్రమం ద్వారా ఇల్లందకుంట మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు.పర్యటనలో భాగంగా మండల వ్యాప్తంగా 6,28,000/- విలువ చేసే 19 సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామాల్లోని లబ్ధిదారులకు అందజేశారు.చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు త్వరితగతిన బ్యాంక్ లో డిపాజిట్ చేసుకోవాలి కోరారు.అనంతరం ఆయన మాట్లాడుతూ



కార్యకర్తలకు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తుందని ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందని,పదేళ్లనుండి ఎదురుచూసిన ఇందిరమ్మ ఇళ్లు,ఉచిత సన్న బియ్యం,రుణమాఫీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఆరోగ్య శ్రీ పథకం పెంపులాంటి పథకాలు ప్రజల్లో మంచి ఆదరణ వచ్చాయని,అలాగే నూతన రేషన్ కార్డులు,నంబర్ ఆడిషన్స్,మహిళలకు ఉచిత బస్ రవాణా సౌకర్యం లాంటివి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని,ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకం అందిందని ఇది జనాల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కోరారు.కోవర్ట్,గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా కష్టపడి పనిచేస్తే ఎంపీ,ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ విధంగా జిల్లాలో మొదటి స్థానంలో వచ్చామో రాబోయే స్థానిక పోరులో హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కృషితో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ



కార్యక్రమంలో ఇల్లందకుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామాల కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**రోడ్డు,ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ప్రణవ్..**

ఇల్లందకుంట మండల పర్యటనలో భాగంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.పనులు ఎలా జరుగుతున్నాయి,ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందిస్తామని ఎలాంటి ఆలస్యం చేయకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను కోరారు.పలువురు వృద్ధులు ప్రణవ్ ను చూసి ఆయన్ను కలవడానికి ఉత్సాహం చూపెట్టారు.వారి తాత వొడితల రాజేశ్వర్ రావు తో ఉన్న అనుభవాలను ప్రణవ్ తో పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఆహ్వానం

-పెద్దపల్లి డిస్టిక్ మై భారత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 28 ( తెలంగాణ పత్రిక )

మై భారత్ (మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ అఫైర్స్ ) గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మరియు యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్తిపాక963/2024 ఆధ్వర్యంలో పెద్దపల్లి ఐటిఐ కళాశాల మైదానంలో "డిస్టిక్ లెవెల్ క్రీడా" పోటీలు (టోర్నమెంట్) నిర్వహించడం జరుగుతుందని 31/10/2025 నుండి 01/11/2025 వరకు




నిర్వహించబడును , టోర్నమెంట్లో భాగంగా , వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్ ,షార్ట్ పుట్ , బ్యాట్మెంటన్ , చెస్ , పై టోర్నమెంట్ నిర్వహించబడును,పోటీల్లో పాల్గొని క్రీడాకారుల వయసు :15 29 లోపు గల పురుషులు మరియు మహిళలు ముందుగానే రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా కోరారు రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించవలసినదిగా ఆర్గనైజర్స్ రేషవేణి మహేష్: 7993604489 , రాకేష్ : 7780674425 ( వాలీబాల్ ) వేగోళం రిషి 9390559514(కబడ్డీ ) కర్ణాకర్ రెడ్డి 9908133143 సంప్రదించలన్నారు

## రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జన్మదినాన్ని ఘనంగా నిర్వహించిన

-పొంగులేటి అభిమాని, ఆవుల మధు

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం పునుకుల గ్రామ పంచాయతీ ప్రభుత్వ పాఠశాల నందు మన ప్రియతమా నాయకులు రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జన్మదినాన్ని పురస్కరించుకొని పొంగులేటి అభిమాని ఆవుల మధు ఆధ్వర్యంలో వారి యొక్క తనయుడు రఘువరన్ తాను దాచుకున్న డబ్బులను శ్రీనివాస్ రెడ్డి, పుట్టినరోజు సందర్భంగా తాను చదువుతున్న పాఠశాల పిల్లలకు ఒక పూట భోజనం పెట్టాలని నిర్ణయించుకోవడంతో సుమారు 150 మంది పిల్లలకు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ



సందర్భంగా పాఠశాల విద్యార్థుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి మన ప్రియతమా నాయకులు శ్రీనన్న,కి పిల్లలందరూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ పాల్వంచ టౌన్ అధ్యక్షులు నూకల రంగారావు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్,




కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు విజయ్, పిల్లలకు భోజనాలు వడ్డించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, శివ, సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి మైన్స్ పై మైనింగ్ అధికారులకు ఫిర్యాదు

- ఇష్టారాజ్యంగా మైన్స్ తవ్వ కాలు...
- ప్రమాదకరంగా గుంతలు
- సూచిక బోర్డులను ఏర్పాటు చేయని వైనం

ముథోల్:28అక్టోబర్ (తెలంగా ణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముథోల్ లోని పచవగుట్టపై గాయత్రి మైన్స్ కంపెనీ వారు మైన్స్ (తెల్లరాళ్లు) తీస్తున్న ప్రదేశంలో పెద్ద పెద్దగుంతలు ప్రమాదకరంగా ఏర్పడ్డాయి. గుంతల వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయటం లేదని ఆర్ఐ నారాయణ పటేల్ గాయత్రి మైన్స్ కంపెనీ పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.



సంబంధిత కంపెనీ 15 సంవత్సరాల కు గుట్టను లీజుకు తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా ఈ మైనింగ్ తరలిస్తుంది. అయితే గత 14 ఏళ్ల నుంచి మైన్స్ తరలించినప్పటికీ పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డ దగ్గర సూచిక బోర్డులు గాని ఎలాంటివి ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదం సంభవించే అవకాశం ఉందన్నారు. పలుమార్లు గ్రామస్థులు విన్నవించిన విషయాన్ని సంబంధిత కంపెనీ ప్రతినిధులకు తెలియజేసిన పట్టించుకోవడం లేదని ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదించినట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ చేనులో వెళ్లే రైతులకు ఎలాంటి సూచిక బోర్డు లను ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని రైతులు,గ్రామస్తులు తెలుపుతున్నారని ఆర్ఐ తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన లక్ష్మీనారాయణ నాయక్



దేవరుప్పుల, అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)

మండలంలోని పడమటి తండాకు చెందిన జాటోత్ జెమిలి అనారోగ్యంతో మంగళవారం మృతిచెందగా టీపీసీసీ సభ్యులు లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ మంగళవారం ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మనవడు మాజీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు రవితోపాటు కుటుంబ సభ్యులను లక్ష్మీనారాయణ నాయక్ పరామర్శించి ఓదార్చారు. జమ్లి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో పడమటి తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు జాటోతు వీరన్న, దేవరుప్పుల మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్ నాయక్ , బానోతు భాస్కర్, బానోతు రామచంద్రు నాయక్, లకావత్ తండా గ్రామపార్టీ అధ్యక్షుడు బోడ యాకన్న, పొట్టి గుట్ట తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు నునావత్ నరసింహ, దేవరుప్పుల మండల ఎస్టీ సెల్ యూత్ అధ్యక్షులు గుగులోతు నరేందర్ నాయక్, పడమటి తండా గ్రామ నాయకులు జాటోతు నవీన్ నాయక్, జాటోతు రాంచంద్రు, జాటోతు పర్షియా, మూడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ పటేల్ జయంతి వేడుకలను విజయవంతం చేయండి : అల్లూరి రామరాజు



కూకట్‌పల్లి అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)

ఈ నెల 31న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి స్వచ్ఛ భారత్ అభియాన్ చైర్మన్ మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో నియోజకవర్గం వారీగా ఘనంగా జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజు తెలిపారు. పటేల్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకై వివేకానందనగర్ కాలనీలోని మాధవరం కాంతారావు నివాసంలో మంగళవారం పార్టీ నాయకులతో చర్చించిన అనంతరం రామరాజు మాట్లాడుతూ, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలను కూకట్ పల్లి, శేరిలింగంపల్లి నియోజకవర్గాలలోని వివిధ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించేందుకు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తయినట్లు తెలిపారు. బీజేపీ, బిజెవైఎం, మహిళా మోర్చాతోపాటు పార్టీకి చెందిన వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు వేడుకల్లో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా అల్లూరి రామరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు వీరమల్ల కేశవరావు, జిల్లా కార్యదర్శి మణిభూషణ్ చారి, హైదర్ నగర్ 123 డివిజన్ బీజేపీ అధ్యక్షులు జి.అరుణ్ కుమార్, సీనియర్ నేత డి.నర్సింగ్ రావు, రాంరెడ్డి, శ్రీనివాస్, ప్రభృతులు పాల్గొన్నారు.ద

## శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలికి ప్రజా సంఘాల విజ్ఞప్తి



వాంకిడి/ఆసిఫాబాద్ అక్టోబర్, 28 (తెలంగాణ పత్రిక):-

కోమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగం మండలం గేర్రె గ్రామంలో కుల దురహంకార హత్యకు గురైన తలండి శ్రావణి కుటుంబాన్ని పరామర్శించడానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుర్షం నీలాదేవి (అదిలాబాద్) మంగళవారం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాలు టీజీఎస్, డివైఎఫ్ఐ, కేవీపిఎస్, ఏఐఏడబ్ల్యూయూ మరియు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ తరపున ప్రతినిధులు నీలాదేవికి వినతిపత్రం అందజేశారు. శ్రావణి కుటుంబానికి పూర్తి న్యాయం చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించాలని వారు డిమాండ్ చేశారు. కమిషన్ సభ్యురాలు నీలాదేవి, ఘటనపై పూర్తి వివరాలు సేకరించి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

తెలంగాణ పత్రిక



## మొంథా తుఫాన్ నేపథ్యంలో రైతులు వరి కోతలను వాయిదా వేసుకోవాలి

-మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 28



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ పత్రిక ప్రకటన ద్వారా రైతులకు తెలియజేస్తూ "మొంథా" తుఫాన్ నేపథ్యంలో వాతావరణ శాఖ సూచనల మేరకు రానున్న రెండు రోజులలో భారీ వర్షాల నేపథ్యంలో వరి కోయని రైతులు వరి కోతలను వాయిదా వేయాలని కొనుగోలు కేంద్రాలలో గల వడ్లను వరికుప్పలను తడవకుండా రంగు మారకుండా కుప్పలపైన, క్రింద టార్పాలిన్ కవర్లు చుట్టుకుని చుట్టూ నీరు నిలవకుండా కందకాలుగాని, దాన్యపు తాళ్ళు (ఉనుక ) కుప్పల చుట్టూ ఉంచుకోవాలి పల్లపు ప్రాంతాలలో గల కుప్పలను ఎత్తు ప్రాంతాలకు తరలించు కోవాలని సూచిస్తూ రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి తెలిపారు.

## ఉరి వేసుకుని యువతి మృతి

-న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించిన గ్రామస్తులు



మంచాల అక్టోబర్ 28( తెలంగాణ పత్రిక):-



రంగారెడ్డి జిల్లా,మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో సోమవారం యువతి ఉరివేసుకొని మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది.దీంతో పోలీస్ స్టేషన్ ముందు ఆరుట్ల గ్రామస్తులు బైటాయించారు.మృతి చెందిన నందిని మృతికి కారకుడిగా గ్రామంలోని ఓ యువకుడు పై కుటుంబీకులు అనుమానం వ్యక్తం చేస్తూ,తక్షణమే యువకుడిని అరెస్టు చేసి తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులతో గ్రామస్థులు మంగళవారం పోలీస్ స్టేషన్ ముందు బైటాయించారు.ప్రేమ పేరుతో తమ కూతురిని బలి చేసుకున్నాడని అనుమానిత వ్యక్తి పై ఫిర్యాదు చేయగా విచారణ చేసి కారుకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ మధు తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆన్లైన్ కామర్స్ వేబినార్ పై అవగాహన



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 28

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రోజున ఎన్ఎస్ డియల్ వారి సౌజన్యంతో, కామర్స్ డిపార్ట్మెంట్ విభాగ అధ్యాపకులు మనోహర్, మహేష్, జగన్నాథం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి అధ్యక్షతన స్మార్ట్ ఇన్వెస్ట్మెంట్ అవర్నిసస్ కార్యక్రమాన్ని ఆన్లైన్లో ముఖ్యవక్తులుగా రీతు బాల వివరించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, సెబి డిమార్ట్ ఎకౌంటు, సోషల్ మీడియాలో జరుగుతున్నటువంటి మోసాలు, షేర్ మార్కెట్ పై అవగాహన ఇన్వెస్ట్మెంట్ గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్ అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మందుబాబులకు అడ్డగా డంపింగ్ యార్డు

వాంకిడి ,అక్టోబర్ 28(తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండలంలోని 28 గ్రామ పంచాయితీల్లో నిర్మించిన డంపింగ్ యార్డ్ లు ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్నాయి.గత భా రా స ప్రభుత్వ హాయంలో నిర్మించిన డంపింగ్ యార్డ్ లు మందుబాబులకు అడ్డగా మారినాయి, ఊరి చివరలో నిర్మించడంతో అక్కడ అసాంఘిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వీటిని వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## రోగులకు చిత్తశుద్ధితో వైద్య సేవలు అందించాలి

-బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి
-సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన ఇంఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 28(తెలంగాణ పత్రిక)





వైద్యులు రోగులకు చిత్తశుద్ధితో వైద్య సేవలు అందించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఇంచార్జి కలెక్టర్ మంగళవారం సందర్శించారు.ముందుగా దవాఖానలోని మెటర్నిటీ,ఆప్తమాలజీ,ఎమర్జెన్సీ వార్డులు,రక్త పరీక్షల ల్యాబ్ ను పరిశీలించారు.వైద్య సేవలు పొందుతున్న వారితో మాట్లాడి,వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు.ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని,ఆసుపత్రికి వచ్చే రోగులకు చిత్తశుద్ధితో సేవలు అందించాలని వైద్యులు,సిబ్బందికి ఆదేశించారు.రోగులకు మెరుగైన,సంతృప్తికరమైన వైద్య సేవలు అందించడం వైద్యుల ప్రథమ కర్తవ్యంగా భావించాలని సూచించారు.

### శిబిరానికి ఎందరు వచ్చారు?

దవాఖానలోని గ్రౌండ్ ఫ్లోర్ లో ఆర్థోకి సంబంధించిన సదరం శిబిరం నిర్వహిస్తుండగా,ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు.సదరం రిజిస్ట్రేషన్లు,వైద్య పరీక్షలు,వివరాల నమోదు,తదితర అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.శిబిరానికి వచ్చిన వారితో మాట్లాడి సౌకర్యాల తీరును ఆరా తీశారు.మొత్తం 50 మందికి ఆర్థోకి సంబంధించిన పరీక్షలు చేస్తున్నామని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకువెళ్ళారు.సదరం శిబిరానికి రావడానికి మీరు ఎప్పుడు స్లాట్ బుక్ చేసుకున్నారు? ఈరోజు శిబిరానికి రావాలని మా సిబ్బంది మీకు ఫోన్ చేశారా లేదా అని ఆరా తీశారు.శిబిరం నిర్వహణకు సంబంధించిన వివరాలను వైద్యులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.శిబిరానికి వచ్చే వారి కోసం గదిలో మౌలిక వసతులు కల్పించాలని,ఫర్నిచర్ ఇతర ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.దివ్యాంగులకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జీ జీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్,డీఆర్డీఓ శేషాద్రి,వైద్యులు సంతోష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా,డీపీఎం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## " ఇందిరమ్మ ఇల్లు వేగంగా నిర్మించుకోవాలి"

-వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్.

సదాశివనగర్, అక్టోబర్28(తెలంగాణ పత్రిక):



ఇందిరమ్మ ఇండ్లను వేగంగా నిర్మించుకోవాలని కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ లబ్ధిదారులకు సూచించారు.మంగళవారం సదాశివనగర్ మండలంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసే కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వేగంగా ఇండ్లను నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మాత్తుగా తనిఖీ చేసి వరి కొనుగోలు కేంద్రాల తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల మేరకు తుపాను ప్రభావం వలన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలో అన్ని వరి కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లను చేయాలనీ,రైతులు నష్టపోకుండా,ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్లతో పాటు అవసరమైన సౌకర్యాలు వెంటనే వేగవంతం చేయాలని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి అధికారులను ఆదేశించారు.రానున్న రోజుల్లో వర్షా ప్రభావంతో అవసరమైతే వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని కాగా,కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు.కేంద్రాల వద్ద వడ్ల కాంటాలను పరిశీలించి,వాతావరణం బాగలేనందున కాంట వేసిన బస్తాలు సంరక్షించుకోవాలని సెంటర్ ఇంఛార్జీకి,సంఘ కార్యదర్శికి సూచించారు.కొనుగోలు కేంద్రాలను రైతుల తమ పంటను తీసుకోవచ్చేటప్పుడు నాణ్యత ప్రమాణాలు,తేమ శాతం,తదితర పాటించాలని,వర్షం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వడ్ల కుప్పలు వర్షానికి తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రైస్ మిల్లు వద్ద వడ్ల సంచులు దించుకున్న వెంటనే,రిసిప్ట్ పొంది వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయవలసిందిగా సెంటర్ ఇంఛార్జీకి సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి కలెక్టర్ రవితేజ,డిఆర్ఓ మదన్ మోహన్,జిల్లా సహకార అధికారి రామ్మోహన్,క్లస్టర్ ఆఫీసర్ లక్ష్మణ్,మండల ప్రత్యేక అధికారి సతీష్ యాదవ్,తహసీల్దార్ సత్యనారాయణ,ఎంపీడీఓ సంతోష్ కుమార్,ఎంపిఓ సురేందర్ రెడ్డి,సొసైటీ చైర్మన్ కామలాకర్ రావు,గంగాధర్,మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన చల్లా కృష్ణన్న

తెలంగాణ పత్రిక ఖమ్మం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28:



తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చల్లా కృష్ణన్న సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కరుణగిరి మదర్ థెరీసా ఆశ్రమంలో వృద్ధులకు నిత్యావసర సరుకులు, పండ్లు, బిస్కెట్లు మరియు ఆహార పదార్థాలను పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా చల్లా కృష్ణన్న మాట్లాడుతూ "మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజల పట్ల చూపుతున్న సేవా భావం అందరికీ స్ఫూర్తి. ఆయన పుట్టినరోజు సామాజిక సేవా కార్యక్రమాలతో అర్థవంతంగా జరుపుకోవడం నాకు గర్వకారణం" అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. వృద్ధాశ్రమంలోని పెద్దలు చల్లా కృష్ణన్న చేసిన సేవా కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేస్తూ, "ఇలాంటి మానవతా కార్యక్రమాలు మరింత కొనసాగాలి" అని అభిలషించారు. చల్లా కృష్ణన్న చేపట్టిన ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఇలా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో సేవా భావం, ప్రేమ, కరుణ వంటి విలువలను ప్రోత్సహించడం జరుగుతోందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## యాకుబ్ పాషా ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు..

-హాజరైన కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి రమేష్, గోవిందు శ్రీనివాసరావు..

తల్లాడ,తెలంగాణ పత్రిక అక్టోబర్ 28



తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్ యాకుబ్ పాషా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జన్మదిన వేడుకల కేకును కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు తుమ్మలపల్లి రమేష్, గోవిందు శ్రీనివాసరావు(ట్రాక్టర్), కోసూరు వెంకటేశ్వర్లు (లోకల్ కేవీ), హాజరై చిన్నారితో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీనివాసరెడ్డి రాష్ట్రంలోని మంత్రిగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. ప్రజల హృదయాలను గెలుచుకున్న పొంగులేటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకొని, రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అయినాల నరసింహారావు, పడాల లక్ష్మణ్, తాళ్ల ఆగస్టీన్, సుధా వెంకటేశ్వర్లు, ఎండి బాబు, అక్బర్ బాషా, పిన్ని వెంకటేశ్వర్లు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుక

అక్టోబర్ 28 కొనిజర్ల కొనిజర్ల (తెలంగాణ పత్రిక)



కొణిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టిన రోజు వేడుకలు కొనిజర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖమత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సదర్భంగా బాణసంచా కాల్చి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి వారు ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకొని నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలు జీవించాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సూరంపల్లి రామారావు,కోసూరి శ్రీనివాసరావు,సొసైటీ వైస్ చైర్మన్ నెల్లూరి రమేష్, రాయల పుల్లయ్య,పొట్లపల్లి శేషగిరిరావు,కొనకంచి మోషే మూడ్ సురేష్,చెరుకూరి తిరుమలరావు,కనగంటి రావు,కాశీమల్ల భాస్కర్, చల్లా భాస్కర్,గణేష్,చింతల ఎల్లారావు,హుస్సేన్ బడే రాయల కృష్ణయ్య,గుదే రామారావు,నరసింహారావు, సీతారాములు,రాజేష్, పందు,పుల్లయ్య,వాజీర్, కృష్ణ,బాజార్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# హలో BC (బహుజన)



**-నవంబర్ 1న ఛలో హైదరాబాద్**
**-విశాల ధర్నా ను జయప్రదం. చేయండి.**

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

బీసీలకు 42% రిజర్వేషన్ కై బీఎస్పీ పోరాటం, అగ్రకుల రాజకీయ పార్టీల కుట్రలను ఎండగడుద్దాం BC,లు వేలాదిగా తరలి రండి... విశాల ధర్నా ను జయప్రదం చేయండి. అట్టి విశాల ధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్లను తిరుమలా యపాలెం మండల కేంద్రం లో విడుదల చేయడంలి జరిగింది. నాడు కాన్షీరాం పోరాటమే నేడు బీసీలకు 27% విద్య, ఉద్యోగాలలో, రిజర్వేషన్స్.నేడు బీఎస్పీ పోరాటం బిసి ల జనాభా ఎంతో వారికి అంత వాటా కోసం బహుజన సమాజ్ పార్టీ,(BSP) ఆధ్వర్యంలో నవంబర్ 1న ఇందిరా పార్క్ దగ్గర ధర్నా జరుగుతుంది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణలో 42% బీసీలకు రిజర్వేషన్స్ అమలు చేసి పార్లమెంట్ లో రాజ్యాంగంలో 9వ షెడ్యూల్లో చేర్చి అమలు చేయాలి అని డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి, కొమ్ము పూలే, మండల నాయకులు పల్లెల రాజేంద్ర ప్రసాద్, చెరుకుపల్లి నవీన్, కొమ్ము కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు







**-జై పొంగులేటి నినాదంతో డీజే సప్పులతో ఆడపడుచుల కోలాటా నృత్యాలతో మండలలో పండుగ వాతావరణం**

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకకు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పొంగులేటి శ్రీనన్న అభిమానులు అధిక సంఖ్యలో ఇచ్చేసి ముందుగా కొక్కిరేణి స్టేజి వద్దనుండి డీజే పాటలతో కోలాట నృత్యాలతో జై పొంగులేటి జై పొంగులేటి శ్రీనన్న అనే నినాదంతో భారీ జన సంద్రోహంతో ర్యాలీగా బయలుదేరి మండల కేంద్రంలో చావా శివరామకృష్ణ సమక్షంలో కేక్ కట్ చేసి అక్కడికి వచ్చిన నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు స్వీట్లు పంచారు చావా శివరామకృష్ణ మాట్లాడుతూ అభివృద్ధిలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అడుగుజాడలో నడవాలని రాష్ట్ర ప్రజల కోసం అహర్నిశలు పాటుపడుతున్నారని ఆయన చేసే సేవలో మనం కూడా బాగా స్వామీయులం కావాలని ఆయన పట్ల మనకున్న ప్రేమ అభిమానాలు చూపించాలని ఎల్లప్పుడూ ఆయన ప్రేమానురాగాలు మనపై ఎల్లప్పుడూ కోరుకుంటున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్. మద్దలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇబ్రాయిల్ మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ బత్తుల రవికుమార్ తాటికొండ కిరణ్ ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము జడల రమేష్ సిరి గద్దె ఉపేందర్ గుగ్గిళ్ళ అంబేద్కర్ మండల కో ఆప్షన్ షేక్ సైపుద్దీన్ పొట్ల కిరణ్ గోళ్ళ లింగయ్య యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ మేకల సైదులు వెన్నం సుధాకర్ రెడ్డి ముక్క పాటి నాగేశ్వరరావు పుసులూరి సురేష్ పోలేపొంగు నరసింహారావు చామకూరీ శ్రీనివాస్ షేక్ సలీం గుగులోత్. సురేష్ తిమ్మిడి వెంకట్ సోమనబోయిన మహేష్ జడల రమేష్ మండల ప్రజలు పాల్గొన్నారు.

# గ్రంధాలయానికి గ్లాస్ నోటీస్ బోర్డు వితరణ





**-అందజేసిన గ్రం ధాలయ విశ్రాంత ఉద్యోగి అమరేంద్ర**

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం : సుదీర్ఘ కాలంపాటు గ్రంథాలయ గ్రేడ్ 2 ఉద్యోగగా విధులు నిర్వహించి గత కొంతకాలం క్రితం పదవీ విరమణ పొందిన అమరేంద్ర కోటేశ్వరరావు జిల్లా గ్రంథాలయానికి గ్లాస్ నోటీస్ బోర్డ్ వితరణగా అందజేశారు. ఆ నోటీస్ బోర్డును మంగళవారం గ్రంధాలయ చైర్మన్ వీరబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ వీరబాబు మాట్లాడుతూ గ్రంథాలయములో గ్రేడ్ 2 గ్రంథ పాలకుడిగా విధులు నిర్వహించి అనేకమంది పాఠ కులు, విద్యార్థులకు సేవలందించిన కోటేశ్వరరావు పదవీ విరమణ అనంతరం కూడా గ్రంథాలయం పై ఉన్న మక్కువతో 5000 రూపాయల విలువచేసే నోటీస్ బోర్డును అందించడం వారి ధాతృత్వానికి నిదర్శనం అన్నారు. ఇలాంటి ఉద్యోగులు చేసే కార్యక్రమాలు సమాజంలో పలువురికి ఆదర్శంగా నిలవడంతో పాటు విలువలను మరింత పెంచుతాయని చెప్పారు. గ్రంథాలయానికి తన వంతు సహకారాన్ని అందించిన అమరేంద్ర కోటేశ్వరరావును చైర్మన్ అభినందించారు. అదేవిధంగా జిల్లా గ్రంథాలయంలో చదివి గ్రూప్ 2 లో ఉద్యోగం సాధించి సెక్రటేరియట్ లో విధులు నిర్వహిస్తున్న భూక్య రమేష్ రూ. 8 విలువచేసే బోర్డును వితరణగా ఇవ్వడం సంతోషకరమని, చైర్మెన్ వీరబాబు భూక్య రమేష్ ను సైతం అభినందించారు ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు జి మణి మృదుల యూత్ కాంగ్రెస్ నాయకులు ఈశ్వర్ రిట ట్కర్డ్ గ్రంథపాలకుడు కోటేశ్వరరావు విద్యార్థిని విద్యార్థులు మరియు పాఠకులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి,ఆర్ గవాయి పైన జరిగిన దాడి చేసిన రాకేష్ కిషోర్ ని అరెస్ట్ చేయాలి



**-నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే భారీ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయండి**
**-ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి ములకలపల్లి రవి మాదిగ**

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణ పరిధిలోని, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిజేఐ,గవాయి,మీద జరిగిన దాడిని ఖండిస్తూ, భద్రాచలం నియోజకవర్గ కేంద్రం లోని టి ఎన్ జి ఓ స్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పిఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి ములకలపల్లి రవి మాదిగ.మాట్లాడుతూ సీజె గవాయి మీద ముమ్మాటికీ కావాలని జరిగిన దాడి ఇది యావత్తు న్యాయ వ్యవస్థ దళిత సమాజంపై జరిగిన దాడిగా భావించుకుంటాం తక్షణమే కేంద్ర ప్రభుత్వం రాకేష్ కిషోర్ అరెస్టు చేయాలని నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే నిరసన ప్రదర్శనకు,భద్రాచలం,నియోజకవర్గం లో , ప్రతి గ్రామాల నుంచి బస్సులను ఏర్పాటు చేసుకొని హైదరాబాద్ తరలివచ్చి ర్యాలీని విజయవంతం చేయాలి కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో :మేకల లత మహాజన మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు, గుండె సుహాసిని మాదిగ, మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు,తెల్లం సమ్మక్క, మహాజన మహిళ జిల్లా నాయకురాలు మంద నవీన మాదిగ, కొచ్చర్ల కుమారి మహాజన మహిళ సమైక్య నాయకురాలు, తిప్పనపల్లి సమత, కొప్పుల నాగమణి నాయకురాలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పుల్గర్ చర్ల గ్రామం నుంచి కురుమూర్తి ఉద్దాలకు బయలుదేరిన శ్రీ శ్రీ చెన్నకేశవులస్వామి నాటక ప్రదర్శన బృంద



వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం పుల్గర్ చర్ల గ్రామం అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక):

దీపావళి పండుగ సందర్భంగా, శ్రీ శ్రీ చెన్నకేశవుల స్వామి నాటక ప్రదర్శన కళాకారుల బృందం కురుమూర్తి జాతర ఉత్సవాల సందర్భంగా పుల్గర్ చర్ల గ్రామం నుంచి మంగళవారం గ్రామ నైవేద్య గండ దీపంతో ఘనంగా బయలుదేరారు. గ్రామ పెద్దలు, యువత, భక్తులు కలిసి నాటక బృందాన్ని పూలమాలలతో సత్కరించి, మంగళహారతులతో వీడ్కోలు పలికారు. భక్తి, సాంస్కృతిక వైభవంతో కూడిన ఈ నాటక ప్రదర్శనలు ప్రతి ఏడాది కురుమూర్తి జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటాయి. బృంద నాయకుడు మాట్లాడుతూ "శ్రీ శ్రీ చెన్నకేశవల స్వామి ఆశీస్సులతో ప్రతి సంవత్సరం మేము భక్తుల ముందుకు భక్తిరస నాటకాలు తీసుకువెళు _న్నాము. ఈసారి కూడా ప్రజలకు భక్తి, మానవతా విలువలను చాటే ప్రదర్శనలతో హాజరవుతున్నాము అని తెలిపారు. గ్రామ ప్రజలు నాటక బృందానికి శుభాకాంక్షలు తెలుపుతూ, జాతర విజయవంతంగా సాగాలని గ్రామ ప్రజలు ఆశీర్వదించారు.

# రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 28:

ఏనుకూరు మండల పరిధిలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎంతో హృద్యంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు స్వర్ణ నరేందర్ పాల్గొని పొంగులేటి జన్మదిన వేడుకలు జరిపారు.ఈ కార్యక్రమంలో గార్ల ఒడ్డు సొసైటీ చైర్మన్, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్, లచ్చిరాం నాయక్, భూక్యా లాలూనాయక్, మేడ ధర్మారావు,వాసిరెడ్డి నాగేశ్వరరావు, మొగిలి నాగరాజు, మజీద్, సురేష్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, భూక్య హరిలాల్ నాయక్, బగ్గ నాయక్, వర శంకర ప్రసాద్, కట్టా సత్యనారాయణ, గాలిబు, స్వర్ణ ప్రహ్లాద రావు, గిద్దగిరి సత్యనారాయణ. కోట డీలర్ వీరన్న,సాయి, తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి ఎంఈవో గా బాధ్యతలు స్వీకరించిన వీరస్వామి

(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 28కూసుమంచి




ఖమ్మం జిల్లా, కూసుమంచి మండల విద్యాశాఖ అధికారిగా కూసుమంచి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గత కొద్ది రోజుల క్రితం నర్సింహులగూడెం ఉపాధ్యాయుడు విద్యార్థులపై లైంగిక వేధింపుల విషయంలో అట్టి ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకునే విషయంలో నిర్లక్ష్యం వహించారని డీఈవో శ్రీజ నిన్నటి వరకు పనిచేసిన ఎంఈవో రామాచారిని సస్పెండ్ చేశారు. ఆయన స్థానంలో వీరస్వామి కి బాధ్యతలు ఇస్తూ డీఈవో ఉత్తర్వులను జారీ చేశారు.

## ఉద్యాన పంటలను పరిశీలించిన జిల్లా ఉద్యానాధికారి



(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 27

కూసుమంచి మండల పరిధిలో గల కూసుమంచి, గట్టుసింగారం గ్రామాలలో ఉద్యాన పంటలైన అరటి, డ్రాగన్ ఫ్రూట్, అయిల్ పామ్ పంటలను జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి ఎం.వి.మధుసూదన్ సందర్శించారు. రైతులు సాగు చేస్తున్న ఉద్యాన పంటల సాగు వివరాలను తెలుసుకున్నారు. అలాగే సాగులో మరిన్ని మెలుకువలను వివరించి, ఉద్యాన పంటల ద్వారా అధిక లాభాలను పొందవచ్చని సూచించారు. అలాగే రైతులకు ఉద్యాన పంటల పట్ల గల ఆసక్తి, సాగు విధానం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్శనలో పాలేరు ఉద్యాన అధికారిణి పి. అపర్ణ, రైతులు గడ్డి సత్యనారాయణ రెడ్డి, చినుమోలు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

రాష్ట్ర రెవెన్యూ.గృహనిర్మాణ. సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొప్పుల మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నల్లమల్ల ప్రతాప్ నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి.పోట్ల కిరణ్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు నల్లమల్ల నీరన్ కుమార్ దండ్యాల లచ్చయ్య చప్పరపల్లి రమేష్ అడ్వకేట్ బానోత్ వీర కుమార్ దొడ్డి సాంబయ్య కొప్పుల రాంరెడ్డ, షేక్ కరీం, గోళ్ళ లింగయ్య. మోహన్ రెడ్డి రామసహాయం చిన్న వేంకట రెడ్డి. అజ్మీర బాలాజీ. నల్లబెల్లి లింగన్న . బాణోత్ అనిల్ కుమార్ ఊడుగు ఉపేందర్. ఇస్లావత్ ఎంటెక్ రవి, సుధాకర్.నాగరాజు. షేక్.నజీర్. భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు



తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 28

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు ప్రజాప్రతినిధులతో కలిసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## తన్నీరు సత్యనారాయణ భౌతిక కాయానికి మాజీ ఎంపీ నామ నివాళ్లు

– మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు కు మాజీ ఎంపీ నామ పరామర్శ

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



కేసీఆర్ కు బావ, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు తండ్రి సత్యనారాయణ మృతి పట్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. వారి మరణ వార్త తెలిసిన వెంటనే మాజీ నామ నాగేశ్వరరావు హైదరాబాద్ నందు కోకాపేట్‌లోని హరీశ్ రావు నివాసానికి వెళ్లి దివంగత సత్యనారాయణ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థించారు. అనంతరం హరీశ్ రావు తో మాట్లాడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చినారు.

## పోలీస్ అమరవీరుల స్ఫూర్తితో సిరిసిల్లలో రక్తదాన శిబిరం

–రక్తదానం చేసిన వేములవాడ రూరల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్ కుమార్

వేములవాడ రూరల్, అక్టోబర్,28, తెలంగాణ పత్రిక.



తెలంగాణ పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మంగళవారం ఘనంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. దేశ సేవలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ రక్తదాన శిబిరంలో వేములవాడ రూరల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్ కుమార్ స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ప్రజా సేవలో, సామాజిక బాధ్యతలో రాజకీయాలకు అతీతంగా ఆయన చూపిన చొరవను వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం అభినందించారు.

## విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

–అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి



పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 28 ( తెలంగాణ పత్రిక )

అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. మనమంతా నిబద్ధతతో పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కలెక్టర్ సూచించారు. అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రాజేశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ , విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కొత్తగూడెం ఏరియా లో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు ఘనంగా నిర్వహించిన

–ఐఎన్టియుసి నాయకులు. కొత్తగూడెం ఏరియా,వైస్ ప్రెసిడెంట్,ఎండి రజాక్

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సింగరేణి:–తెలంగాణ రాష్ట్ర సమాచార,రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పుట్టినరోజు సందర్భంగా ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్,అధ్యక్షతన,ఫిట్ కార్యదర్శుల ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి లోని జే.వి.ఆర్,ఓ.సి.పి, మరియు కిష్టారం,ఓ.సి.పి,వి.కే ఓ.సి.పి. యం, పీ.వీ.కే, 5బి షాఫ్ట్ నందు మరియు స్టోర్స్, ఏరియా వర్క్ షాప్, సివిల్ డిపార్ట్మెంట్,ఎస్ – పి.సి, జి.ఎం ఆఫీస్, మైన్స్ రిస్క్యూ స్టేషన్ ఆఫీస్ నందు స్వీట్స్ పంచి, కేక్ కట్ చేయడం జరిగింది, మొక్కలు నాటడం, అలాగే గుడిలో అర్చన కార్యక్రమా లు భారీ ఎత్తున నిర్వహించడం జరిగింది, అనంతరం హెడ్ ఆఫీస్ ఏరియాలో జ్యోతి అనాధ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, రామవరం నందు కేక్ కటింగ్, మొక్కలు నాటడం మరియు 3 ఇంక్లైన్ నందు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, రజాక్ మాట్లాడుతూ పొంగులేటి సీనన్న కార్మికుల పక్షపాతి, కార్మికులకు, ప్రజలకు ఏ ఇబ్బంది అయినా నేనున్నానంటూ వారికి ఆదరభిమానాలు చూపిస్తూ కష్టసుఖాల్లో ఒక పెద్దన్న పాత్ర పోషిస్తూ అందరికీ ఆదర్శ ప్రాయంగా ఉంటూ వారి కుటుంబంలో రారాజుగా వెలుగొందాలని వారికి అష్టైశ్వర్యాలు, ఆరోగ్యంతో నిండా నూరేళ్లు జీవించాలని రానున్న రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని, వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ బుటిక రాజేశ్వరరావు, చీఫ్ ఆర్గనైజ్ సెక్రెటరీ ఎస్కే గౌస్, ఫిట్ కార్యదర్శిలు, గోపు కుమార్ స్వామి, చిలక రాజయ్య, ఎం.డి సత్తార్ పాష, ఈ మోహన్ రెడ్డి, ఎన్ రామారావు, జి బాలాజీ, పోగుల నాగేశ్వరావు,డి. శంకర్ బాబు,కే.నట్రాజ్, మల్లికార్జున్, సిహెచ్ సాగర్, బ్రాంచ్ నాయకులు సకినాల సమ్మయ్య, తీగల క్రాంతి కుమార్, కాసర్ల సమ్మయ్య, సీతారామరాజు,విప్లవ రెడ్డి,పోశం శ్రీనివాస్, మల్లారపు కొమురయ్య,మెంగని అశోక్, ఐమన్స్, జల్లి కిరణ్, భాను కమల్, కే కుమార్, సాంబశివరావు, రాధాకృష్ణ, బి.వెంకటస్వామి, నాయకులు శంకర్, దుర్గా సింగ్, హనుక్ రాజ్, త్రిపాటి, నాగమోహన్, వెజ్జల శ్రీనివాస్,జె. రాజేశ్వరావు,బల్బుల కృష్ణ,కొలుగురి శ్రీనివాస్, కే.వెంకటస్వామి, నాగేందర్, విజయ్, లెనిన్ బాబు, శ్రీధర్, సంపత్, సురేష్, వినయ్, రామాచారి సాయి సందీప్, నరేష్, ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ నాయకులు, బ్రాంచ్ నాయకులు,ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ఆల్ కమిటీ మెంబర్స్, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సిరిసిల్లా జిల్లా యువజన విభాగం అధ్యక్షులుగా గుండెకార్ల నరేష్ కుమార్

–నియామక పత్రం నీ అందజేసిన జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు

వేములవాడ, అక్టోబర్,28, తెలంగాణ పత్రిక.



వేములవాడ అర్బన్ మండలం పరిధిలోని శ్రీ కన్వెన్షన్ హాల్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ ల బలోపేతం కోసం ప్రెస్ మీట్ నిర్వహించబడింది. ఈ సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్లా జిల్లా యువజన విభాగం అధ్యక్షులుగా గుండెకార్ల నరేష్ కుమార్ కి నియామక పత్రం నీ అందజేసిన జిల్లా అధ్యక్షులు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు మాట్లాడుతూ. బీసీ లకు విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో సమాన హక్కులు లభించే వరకు మా పోరాటం ఆగదు. రాష్ట్రంలో 42% రిజర్వేషన్ సాధన మా ప్రధాన లక్ష్యం. చట్ట సభల్లో బీసీ లకు ప్రత్యేక రిజర్వేషన్ రావాల్సిందే. అదేవిధంగా కేంద్రంలో బీసీ లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు కావాలి. మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు 50% సబ్ కోటా ఇవ్వడం అనివార్యం. ఆ సాధన జరిగే వరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిరంతర పోరాటం కొనసాగిస్తుంది.” అని పర్శరాములు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి రెడ్డవేణి పరుశరామ్,జిల్లా కన్వీనర్ గడ్డం. నరేష్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షులురాలు, నాగారం కొమురవ్వ,వీర్నపల్లి మండలం అధ్యక్షులు పరమాల మల్లేశం, వేములవాడ అర్బన్ మండలం అధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, రుద్రంగి మండలం అధ్యక్షులు మీసాల మల్లేష్ పటేల్, బోయినపల్లి మండలం అధ్యక్షులు పెంచల మహేష్, చందుర్తి మండలం ప్రధాన కార్యదర్శి వనపర్తి సతీష్,మహిళా విభాగం మండల అధ్యక్షులురాలు పండుగ గంగ, బాధ పోచవ్వ, బోడ లక్ష్మి, మంజుల, జిల్లా కార్యవర్గ సభ్యులు మహేష్ యాదవ్, వేములవాడ అర్బన్ మండలం ప్రధాన కార్యదర్శి పోచంపల్లి కనకరాజు, వేములవాడ రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి చింతలకోటి రాజు,ఆరెపల్లి గ్రామ అధ్యక్షులు సోలెంకి కృష్ణ, గుండెకార్ల సురేష్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు చిరస్మరణీయం

–ఏసిపి కేపీవి రాజు

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 28( తెలంగాణ పత్రిక):-





పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ రాజు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రాచకొండ కమిషనరేట్ పరిధిలోని గత వారం రోజుల్లో రాచకొండలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ లు,ఎస్ఏ రైటింగ్ కాంపిటీషన్,షార్ట్ ఫిలిం కాంపిటీషన్,ఫోటోగ్రఫీ కాంపిటీషన్ నిర్వహించారని తెలిపారు. ఈ ర్యాలీలలో పోలీసులతో పాటు ప్రజలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారికి డయల్ 100,రోడ్డు భద్రత,సైబర్ నేరాలు,డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలు,పోక్సో చట్టం,సీసీ కెమెరాల ఉపయోగాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అక్టోబర్ 21 నుండి ఈనెల వరకు31వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసులకి పది రోజులపాటు సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే రోడ్డు భద్రత గురించి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని,హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేయవద్దని,లైసెన్స్,రిజిస్ట్రేషన్ లేని వాహనాలను నడపవద్దని సూచించారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలను నడపకూడదని హెచ్చరించారు. ప్రమాదం జరిగినప్పుడు బాధితులకు ప్రథమ చికిత్స అందించడం గురించి,అలాగే గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు. సైబర్ నేరాల గురించి ప్రజలను అప్రమత్తం చేస్తూ,ఎవరైనా మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో సీఐ మహేందర్ రెడ్డి,పోలీసులు,విద్యార్థులు ఉత్సావంతంగా పాల్గొని పోలీసులకు నివాళులు అర్పించారు.

## ఆన్లైన్ ఓపెన్ హౌస్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





ప్రజా సంక్షేమం, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోనే నేరాలు నియంత్రణలో ఉన్నాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ అమరవీరులసంస్మరణ దినోత్సవాలను (ఫ్లాగ్ డే) పురస్కారించుకొని సిటీ ఆర్మడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మంగళవారం ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ “ఓపెన్ హౌస్” కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. పోలీసులు వినియోగించే ఫింగర్ ప్రింట్ యూనిట్, బాంబ్ డిస్పోజల్, పోలీస్ జగిలాలు శ్రమించే తీరు, పనివిధానం, సైబర్ నేరాలను పసిగట్టే విధానాలు, బ్రీత్ ఎనలైజర్స్ తదితరాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. చోరీలు, హత్యలు మాదకద్రవ్యాలను జాగిలాలు నేరగాళ్లను గుర్తించే విధానం, బాంబులు కనిపెట్టే తీరు తదితరాల ప్రదర్శన విద్యార్థులను ఆశ్చర్యచకితులను చేసింది. డాగ్ స్క్వాడ్ విన్యాసాలు అలరించాయి. నేరస్తులను, బాంబులను గుర్తించటం, క్రమశిక్షణతో డాగ్ హ్యాండ్లర్స్ ఆదేశాలు పాటించే తీరు విద్యార్థులను ఆకర్షించాయి. పోలీస్ అధికారులు విద్యార్థులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా అమరవీరుల సంస్మరణ దినం ఔన్నత్యాన్ని వివరించారు. పోలీస్ శాఖ వినియోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, క్లూస్ టీం, కమ్యూనికేషన్స్, డాగ్ స్క్వాడ్ విన్యాసాలు, పనితీరును వివరించారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్,ఆర్ఐ కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, క్లూస్ టీమ్ ఇన్స్పెక్టర్ నరేష్,ఐటి కోర్ టీమ్ హేమనాధ్ పాల్గొన్నారు.

# ఉనికిని కాపాడుకునేందుకే బీఆర్ఎస్ ధర్నా

వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ: (తెలంగాణ పత్రిక అక్టోబర్ 28)

బిఆర్ఎస్ తమ ఉనికిని కాపాడుకునేందుకు ధర్నాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తోందని పెబ్బేరు కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. మంగళవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్లో నిర్వహించిన ప్రెస్ మీట్లో వారు మాట్లాడారు. ఇటీవల మున్సిపల్ అధికారులు, పెబ్బేరు కాంగ్రెస్ నాయకులతో భేటీ అయిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఈ నెల 29 నుంచి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభిస్తారని ప్రకటించడంతో ఎక్కడ తమ ఉనికి పోతుందోనన్న భయంతో బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేశారని మండిపడ్డారు. రోడ్డు విస్తరణ పనులు బీఆర్ఎస్ పాలకవర్గం ఉన్న సమయంలోనే ప్రారంభమయ్యాయి. నిధులు ఉండి, టెండర్ల ప్రకియ పూర్తయినా రోడ్డు నిర్మాణం చేపట్టలేకపోయారని అన్నారు. బాధితుల ఇండ్లను నిర్దక్షిణ్యంగా కూలగొట్టారు. రహదారి విస్తరణకు అడ్డుగా తమ పార్టీ వాళ్ల ఇళ్లను మాత్రం తొలగించలేక కాంగ్రెస్ ప్రభుత్వంపై, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిపై దుమ్మెత్తి




పోస్తున్నారని మండిపడ్డారు. పదేళ్ల పాలనలో పెబ్బేరుకు 30 పడకల ఆసుపత్రిని మంజూరు ఏయించుకోలేక పోయారని వాపోయారు. మేఘా రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన సంవత్సరం లోపే పెబ్బేరుకు 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ.11 కోట్లు మంజూరు చేయించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలకవర్గం మున్సిపాలిటీలో మిగులుగా ఉన్న రూ.4 కోట్లను దుర్వినియోగం చేసి స్వప్రయోజనాలకు వాడుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయనంతగా వనపర్తిని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుంటే బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధికి సహకరించాల్సింది పోయి అడ్డు పడుతున్నారని వాపోయారు. రాష్ట్రంలో ఎక్కడా లేని ఫిష్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు తోమాలపల్లి వద్ద స్థలం కేటాయించి నిర్మాణానికి పూనుకున్నారని చెప్పారు. అదేవిధంగా పట్టణ శివారులోని సర్వే నం. 162లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో త్వరలోనే పెట్రోల్ బంకును ప్రారంభించనున్నారని అన్నారు. పెబ్బేరు పట్టణ అభివృద్ధికి రూ.15 కోట్ల నిధులను విడుదల చేశారని, డ్రైనేజీలు, సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ కోసం ఆ నిధులను వినియోగించనున్నారని చెప్పారు. ఇవన్నీ చేస్తుంటే పెబ్బేరు అభివృద్ధిని పట్టించుకోవడంలేదని స్థానిక ఎన్నికల స్టంట్ల కోసం బీఆర్ఎస్ నాయకులు రోడ్ల పైకి వచ్చి ధర్నాలు చేయడం సిగ్గు చేటుగా ఉందని విమర్శించారు. ప్రజలు నవ్వుతున్నారని వారి ధోరణిని మార్చుకోవాలని హెచ్చరిక చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ ఛైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు వెంకట్రాములు, నాయకులు యుగంధర్ రెడ్డి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# భూమి రికార్డుల్లో నిర్లక్ష్యం - రెవెన్యూ శాఖపై విమర్శలు

**– రైతుల భరోసా, పంటరుణం అడ్డుకుంటున్న ఆన్లైన్ లోపాలు**

**– పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ గుండెటి ఐలయ్య యాదవ్**

ఓదెల అక్టోబర్ 28 ( తెలంగాణ పత్రిక )

ఓదెల మండల కార్యాలయంలో పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ దిరాజ్ కుమార్ కు రైతుల తరఫున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల భూమి వివరాల ఆన్లైన్ నమోదు సమయంలో జరిగిన అనేక తప్పిదాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం ఫలితంగా తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ రైతులు రోజూ తిరుగుతూ చెప్పులకే గీతలు పడే పరిస్థితి ఏర్పడిందన్నారు.



ఆన్లైన్ వెబ్సైట్లో సవరణలకు ఆప్షన్ లేకపోవడం వల్ల, తప్పుగా నమోదు అయిన వ్యక్తిని తహసీల్దార్ కార్యాలయంలో సంతకం చేయమని రెవెన్యూ అధికారుల ఆదేశాలు రావడం రైతులకి మరింత భారమని అందరూ ఆవేదన వ్యక్తం చేశారు. వివరాలు సరిగా నమోదు కాకపోవడం వలన నకిలీ పట్టాదారులు పుట్టి అసలైన యజమానులతో వాగ్వాదాలు, వివాదాలు చోటుచేసుకుంటున్నాయని, ఈ సంఘటనలు తరచూ మీడియా ద్వారా వెలుగులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. భూములు కోల్పోయిన బాధిత పట్టాదారులు రైతు భరోసా, పంటరుణాలు, పంట అమ్మకాలు వంటి హక్కుల నుండి వంచితులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ పట్టాలకు స్వస్తి చెబుతూ బాధిత రైతులకు న్యాయం చేయాలని, నకిలీ పట్టాదారుల పేర్లు రద్దు చేసి అసలైన యజమానుల హక్కులు పునరుద్ధరించాలన్నారు. ఈ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గుండేటి ఐలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. రైతుల హక్కుల రక్షణలో రెవెన్యూ అధికారులు కర్తవ్యనిష్ఠతో వ్యవహరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కామని శ్రీనివాస్, తూడి మధునయ్య, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

**– పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో సమీక్ష సమావేశం**

లోకేశ్వరం అక్టోబర్ 28 ( తెలంగాణ పత్రిక):

మండల పరిధిలోని లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తిచేయాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి అంగారి రామకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ



పథకంలో భాగంగా ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు మంజూరైన ఇండ్లకు సంబంధించి నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణ దశలను ఎప్పటికప్పుడు సంబంధిత యాప్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఏవైనా సాంకేతిక సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని సూచించారు. అలాగే ఉపాధి హామీ పథకంలో భాగంగా ఆయా గ్రామాల్లోని జాబ్ కార్డు కలిగిన ప్రతీ కార్మికులు తప్పనిసరిగా ఈ-కేవైసీ అప్డేషన్ చేయించుకునేలా ఫీల్డ్ అసిస్టెంట్లు చొరవ చూపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీఈఓ సోలేమాన్ రాజ్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మరియు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# నాణ్యమైన పంట పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలి

**-2 రోజుల పాటు జిల్లాలో పంట కోతలు చేయవద్దు**

**-48 గంటలో రైతులకు ధాన్యం డబ్బులు జమ**

**-కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించాలి**

**-ధాన్యం, పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 28 ( తెలంగాణ పత్రిక )

నాణ్యమైన పంటను పూర్తి స్థాయిలో మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో వానాకాలం పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జిల్లాలో ఏ ప్రాంతంలో ఎప్పుడు వరి కోతల జరుగుతాయో షెడ్యూల్ సిద్ధం చేసుకోవాలని అన్నారు. తుఫాన్ నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రెండు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ఎక్కడా కూడా వరి కోతలు చేయవద్దని రైతులకు సూచించాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైస్ మిల్లులకు ట్యాగ్ చేసుకోవాలని అన్నారు. 100 శాతం ధాన్యం



కొనుగోలు కేంద్రాలను వెంటనే ఓపెన్ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, ఇతర సామాగ్రి అందుబాటులో పెట్టాలని, హమాలీల కొరతా రాకుండా చూసుకోవాలన్నారు. రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా కొనుగోలు చేసిన ధాన్యం సంబంధిత ట్రక్ షీట్స్ ఎప్పటికప్పుడు జనరేట్ చేయాలని ధాన్యం తేమ శాతం రాగానే 24 గంటలలో మిల్లులకు తరలించాలని, 48 గంటలో రైతులకు డబ్బులు జమ చేయాలని కలెక్టర్ తెలిపారు. నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని మాత్రమే మిల్లులకు తరలించాలని, జిల్లాలో ఎక్కడ రైస్ మిల్లు వద్ద కటింగ్స్ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పెద్దపెల్లి జిల్లాకు చెందిన ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత మాత్రమే రైస్ మిల్లుల వద్ద ఇతర జిల్లాల ధాన్యం కేటాయింపు జరగాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 2 సిసిఐ కేంద్రాలను ఓపెన్ చేయడం జరిగిందని అన్నారు. పత్తి రైతులు తేమ శాతం రాగానే కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసి మద్దతు ధరకు పత్తి పంట విక్రయించాలని తెలిపారు. కపాస్ కిసాన్ యాప్ పై పత్తి రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.జిల్లాలో ఓదెల, శ్రీరాంపూర్ మండలాలో 596 ఎకరాల పరిధిలో మొక్కజొన్న పంట సాగు అవుతుందని, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామని, 14 శాతం తేమ రాగానే మొక్కజొన్న పంట మద్దతు ధర కొనుగోలు చేయాలన్నారు.నవంబర్ 7 లోపు కౌలు రైతులు, భూ సేకరణ చేసిన రైతులు పంట విక్రయం కోసం అవసరమైన సర్టిఫికెట్ లను వ్యవసాయ విస్తరణ అధికారులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నవంబర్ 7 తర్వాత ఎటువంటి సర్టిఫికెట్ జారీ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికాళిందిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, జిల్లా సహకార అధికారి శ్రీమాల , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పత్తేపురం గ్రామంలో అంబేద్కర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంబేద్కర్ కమిటీ హాలు శంకుస్థాపన చేయడం జరిగింది



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక అక్టోబర్ (28)

స్థానిక నేరేడుచర్ల మండలంలోని పత్తేపురం గ్రామంలో అంబేద్కర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంబేద్కర్ హాల్ నిర్మాణం కోసం ఈరోజు శంకుస్థాపన చేసిన మాజీ సర్పంచ్ మచ్చ పాపులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ సింహాలు తమ చరిత్రను తెలుసుకోలేనంత కాలం వేటగాడు చెప్పిందే చరిత్ర అవుతుంది. ఏ విధమైన ప్రతిఫలం ఆశించకుండా సమాజ చైతన్యం కోసం పాటుపడ్డ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయ సాధనలో ప్రతి ఒక్క యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో ధారా వెంకటేష్ ఆరే పెద్ద సైదులు మాజీ సర్పంచ్ పాపులు ఆరే శ్రీకాంత్ మచ్చ కిరణ్ మచ్చ పెద్ద శ్రీను వట్టెపు సుందరయ్య రమేష్ నాగరాజు శ్రీ మోహన్ రాంబాబు ఉపేందర్ జీవన్ శ్రీను రమణ మరియమ్మ పద్మ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక రైతన్న బలవన్మరణం

లోకేశ్వరం అక్టోబర్ 28 ( తెలంగాణ పత్రిక):

అప్పుల బాధ తాళలేక రైతు ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడిన విషాద ఘటన లోకేశ్వరం మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మొహాళ గ్రామానికి చెందిన దండే గంగన్న(53) అనే రైతు గత రెండు సంవత్సరాల క్రితం అప్పు చేసి తన పెద్ద కూతురి పెళ్లి ఘనంగా చేసాడు. పెళ్లి నిమిత్తం చేసిన అప్పులు తీర్చే క్రమంలో ఈ యేడు వాతావరణ



పరిస్థితులు అనుకూలించక పంట దిగుబడి అంతగా రాకపోవడంతో అప్పులు తీర్చే దారి లేక మనోవేదనకు గురై మంగళవారం ఉదయం తన ఇంటి ఆవరణలోని వేప చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అశోక్ తెలిపారు.

## రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక

నిరుపేదలకు ఆపత్కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరం బండ వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన పలోత్ రఘు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేయగా.. రెండు లక్షల 50 వేల రూపాయల ఆర్థిక సాయం మంజూరు అయింది. ఈ మేరకు రఘు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేశారు.

## విద్యార్థికి సైకిల్ బహూకరించిన గురువు,

**-సంక్షోభంలో విద్యార్థికి సైకిల్, గురువు ఆదరణకు ప్రశంసలు**

కోదాడ : అక్టోబర్ 28 ( తెలంగాణ పత్రిక)

దుర్భర పరిస్థితుల్లో నడిచే విద్యార్థికి గురువు నుండి సైకిల్ కానుక మంగళవారం పిఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ 10,వ తరగతి చదువుతున్న విద్యార్థి వి.నయన్ కు పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్ కె.ఖాజా మియా విద్యార్థి బాధను



చూడలేక సైకిల్ ను బహుకరించి ఆయన మాట్లాడుతూ విద్యార్థి కోదాడ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీపురం కాలనీ నుండి బడికి రోజు (2 )కిలోమీటర్లు నడిచి రావడం, లేదా ఆటో చార్జీలు పెట్టుకొని రావటం ఇబ్బందిగా ఉన్న పేద అనాధ విద్యార్థికి సైకిల్ అందించి తోడ్పాటు ఇవ్వడం. విద్యార్థికి గురువు చదువులోనే కాదు, తల్లితండ్రుల తరువాత తండ్రి గురువు అని శిష్యుని కష్టానికి తెలుసుకొని సైకిల్ బహూకరించడం పట్ల అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోదాడ మండల ఎంఈఓ ఎండి. సలీం షరీఫ్,ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు రామకృష్ణ, బడుగుల సైదులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి జన్మదినం సందర్భంగా స్కూల్ పిల్లలకు బ్యాగులు పంపిణీ



అక్టోబర్ 28 కొనిజర్ల (తెలంగాణ పత్రిక)

కొనిజర్ల మండలం పెద్దగోపతి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సందర్భంగా కొనిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరి రంజిత్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులు పెద్ద గోపతి మాజీ ఉప సర్పంచ్ దొడ్డ మాధవి, మత్స్యశాఖ డైరెక్టర్ దుంపల కిషోర్, పెద్దగోపతి 6వ వార్డు మెంబర్ ఏపూరి సుమలత స్కూల్ పిల్లలకు బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది ఈకార్యక్రమంలో తడికమల్ల వసంతరావు,ఏపూరి కిట్టయ్య,పెద్దిరాజు,అనిల్, రవి,రాంబాబు,రవీందర్, రాజు,బాబు,సత్యం, శివ,రాజు,గోపి ఇతరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి

-ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు.



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 28

పోలీస్ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపోందించుకోవాలని జగిత్యాల జిల్లా ట్రస్మా అధ్యక్షులు బోయినపెల్లి శ్రీధర్ రావు అన్నారు. జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పోలీస్ కళాబృందం జగిత్యాల జిల్లా టీం జగిత్యాలలో సూర్య గ్లోబల్ హైస్కూల్ లో పోలీసు యొక్క చట్టాలు,సైబర్ నేరాలను అరికట్టే విధానం గాంజా నిర్మూలన తదితర వాటిపై పాటల ద్వారా పిల్లలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్,ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు మాట్లాడుతూ పిల్లలు ఉన్నతమైన చదువులు చదువుకొని అమ్మ, నాన్నకు మంచి పేరు తేవాలని అఖంక్షించారు.సంఘ విద్రోహ శక్తుల నుంచి దూరంగా ఉండాలని సూచించారు.మహిళల రక్షణ కోసం షీ టీం ఏ విధంగా పనిచేస్తోందో పోలీస్ కళాజాత బృందం వివరించారు.అలాగే విధినిర్వహణలో ఉన్న పోలీసు జవాన్లు వీర మరణం పొందిన ఔన్నత్యంపై పాటలు పాడి చైతన్యపరిచారు.పోలీస్ కళాబృందం సభ్యులు గడ్డం రమేష్,బీర్ పూర్, సూర్య గ్లోబల్ హై స్కూల్ అధ్యాపక బృందం, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## సబ్ హెడ్ పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని ట్విట్టర్ వేదికగా మంత్రిని కోరిన కలవేనీ శ్రీనివాస్

ఓదెల అక్టోబర్ 28(తెలంగాణ పత్రిక)


Srinivas
@Srinivas940
@PemmasaniOnX Sir, We are from Telangana state Peddapalli Dist Odela village . We have 12 thousand population in our village. We need a Sub Head post office. Please upgrade our Branch post office to Sub Head office for the Convineince of People.

India Post
India Post
@IndiaPostOffice
World's Largest Postal Network
Joined June 2014 · 649.4K Followers
Followed by Hyderabad Real Estate, Gaddam shyam kumar, and 29 others you follow
Sir, I would like to inform you that the proposal to upgrade Odela BO to SO was reviewed in 2017-18, but it did not come to fruition. Nonetheless, the proposal for the upgrade will be reassessed.
3:41 PM

12,000 పైసలకు కలిగిన ఓదెల గ్రామంలో హెడ్ పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని ట్విట్టర్లో మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను కోరినట్లు ఓదెల డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షుడు కలవేణి శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా ఓదెల గ్రామంలో దాదాపు 1200 పైసలకు జనాభా కలిగి ఉన్నారని అదేవిధంగా అతి పవిత్రమైన పుణ్యక్షేత్రం ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం కూడా ఉన్నదని నిత్యం ఎంతోమందిని గమ్యస్థానాలకు చేరే ఓదెల రైల్వే స్టేషన్ కూడా ఉన్నదని ఈ ఓదెల గ్రామానికి చుట్టుపక్కల గ్రామాలు నాంసానిపల్లి కొమిర మడక అబిడిపల్లి కనగర్తి హరిపురం తండా భీమారం పల్లి గ్రామాల ప్రజలు నిత్యం ఏదో ఒక అవసరాల కోసం ఇదే గ్రామానికి వస్తుంటారని వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ప్రజల సౌకర్యార్థం సబ్ పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని దీనివల్ల సామాన్యమైన ప్రజలకు పోస్ట్ ఆఫీస్ ద్వారా అనేక సేవలు అందించటానికి వీలు కలుగుతుందని అదే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు పోస్ట్ ఆఫీస్ సేవలు మరింత చేరు అవుతాయని మంత్రి నీ కోరడం జరిగిందని అన్నారు దానికి వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో ఓదెలలో సబ్ పోస్ట్ ఆఫీస్ కు ఏర్పాటు పరిశీలిస్తామని అధికారులు తెలియజేశారని శ్రీనివాస్ తెలిపారు

# కార్తీకమాసం ప్రత్యేక బస్సు సర్వీసులు

-భక్తులకు టీజీఎస్ఆర్టీసీ వరం

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక

కార్తీక మాసాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం టీఎస్ఆర్టీసీ బిహెచ్ఇఎల్ డిపో ఆధ్వర్యంలో పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ సుధా తెలిపారు. పటాన్చెరువు, లింగంపల్లి, బిహెచ్ఇఎల్, చందానగర్, రామచంద్రాపురం ప్రాంతాల భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రత్యేక బస్సు మార్గాలు: 1.ధర్మపురి, కొండగట్టు, కోటిలింగాలు, కొమురవెల్లి 2.మంత్రాలయం, మన్నెంకొండ, కురుమూర్తి, బీచుపల్లి హనుమాన్ ఆలయం 3.కాళేశ్వరం, రామప్ప దేవాలయం, భద్రకాళి అమ్మవారు, వేయి స్తంభాల గుడి, యాదగిరిగుట్ట, స్వర్ణగిరి 4.పంచారామాలు, అన్నవరం (ప్రత్యేక బస్సు నవంబర్ 7, 2025న బయలుదేరు) బస్సు నంబర్ 92674 బయలుదేరు సమయం రాత్రి 9 గంటలకు బిహెచ్ఇఎల్ డిపో నుండి ఆన్లైన్ బుకింగ్ www.tgsrtcbus.in లో అందుబాటులో ఉంది 5.కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, కంచి, అరుణాచలం యాత్రకు కూడా బస్సులు ఏర్పాటు చేయబడినాయి. టికెట్ బుకింగ్ కొరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: 9391072283, 9063401072 అదనంగా, బిహెచ్ఇఎల్ డిపో నుండి ప్రతిరోజూ తిరుపతి, చెన్నై, విశాఖపట్నం, అమలాపురం, కాకినాడ, శ్రీశైలం, గుంటూరు, చీరాల, గుడివాడ, తెనాలి, మచిలీపట్నం, విజయవాడలకు సూపర్ లగ్జరీ, రాజధాని, లహరి ఏసీ బస్సులు అందుబాటులో ఉన్నాయి. టికెట్ బుకింగ్ కోసం www.tgsrtcbus.in లో రిజర్వేషన్ చేసుకోవచ్చు.

# స్వగ్రామం చేగొమ్మలో పర్యటించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

గ్రామస్తుల యోగ క్షేమాలు తెలుసుకుని.. పాఠశాల భవనం పరిశీలన సాదర స్వాగతం పలికిన.. సొంతూరు ప్రజలు అండగా ఉంటానని అభయమిచ్చిన రామ సహాయం కూసుమంచి:తన స్వగ్రామమైన చేగొమ్మకు వెళ్లి.. గ్రామ పెద్దలు, వృద్ధులను పలకరించి..ఊరి ప్రజల యోగక్షేమాలు తెలుసుకుని.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి నేనున్నానంటూ భరోసా నింపారు. సొంతూరి పర్యటనకు వచ్చిన ఎంపీకి గ్రామస్తులు సాదర స్వాగతం పలికారు. " పెద్దాయన ఎలా ఉన్నావ్..? ఆరోగ్యం బాగుంటుందా..?" అంటూ పెద్దలతో మాట్లాడి, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు



సాగారు. తొలుత కాంగ్రెస్ నాయకులు బొలికొండ శ్రీను తండ్రి బొలికొండ వెంకన్న ఇటీవల చనిపోగా.. వారి నివాసానికి వెళ్లి వెంకన్న చిత్రపటం వద్ద నివాళు లర్పించారు. ప్రభుత్వ పాఠశాలకు ఇచ్చిన తమ భవనం పరిశీలన చేగొమ్మ గ్రామంలో.. దశాబ్దాల కిందట ప్రభుత్వ పాఠశాలకు కేటాయించిన



స్వగృహాన్ని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పరిశీలించారు. తరగతి గదులను, నిరుపయోగంగా ఉన్న పై అంతస్తును పరిశీలించి.. అవసరమైన మరమ్మతులు చేయిస్తానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో.కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషన్ రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు కొండపర్తి సురేష్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన జాతీయ కెనో స్ప్రింట్ రేసు పోటీలు

-గిరిజన యువత ప్రతిభకు వేదికగా తెలంగాణ..

-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్

హైదరాబాద్, అక్టోబర్ 28, తెలంగాణ పత్రిక:

జాతీయ కెనో స్ప్రింట్ రేసులు హుస్సేన్సాగర్లో మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ, తెలంగాణ గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థ, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పది రాష్ట్రాల జట్ల మధ్య జరిగే రేసు పోటీలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు గిరిజన యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, స్వావలంబనకు మార్గం చూపుతాయి. క్రీడా రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. గిరిజన విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు అన్ని విధాలుగా ప్రభుత్వం సహకరిస్తుందని అన్నారు.



హుస్సేన్సాగర్లో జరుగుతున్న జాతీయ స్థాయి కెనో స్ప్రింట్ రేసులు తెలంగాణ గిరిజన యువత ప్రతిభకు వేదికగా నిలుస్తాయనీ అన్నారు. గిరిజన ప్రాంతాల్లో క్రీడా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు అందించడం ద్వారా క్రీడా రంగాన్ని ఉన్నతస్థాయికి తీసుకెళ్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐఏఎస్ అధికారి సబ్యసాచి ఘోష్ మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. నిరంతర సాధన, శాస్త్రీయ శిక్షణా విధానాలు అనుసరించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించడం సాధ్యమవుతుందిని అన్నారు. జిల్లా కలెక్టర్ హరిచందన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే క్రీడాస్ఫూర్తిని యువతలో పెంపొందించుకోవాలని సూచించారు. ఈ జాతీయ కెనో స్ప్రింట్ రేసుల్లో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, అస్సాం, పంజాబ్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్గఢ్ తదితర రాష్ట్రాల జట్లు పాల్గొన్నాయి. గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు సర్వేశ్వర రెడ్డి, సంస్థ డైరెక్టర్ డా. సముజ్వల మాట్లాడుతూ ఈ పోటీలు గిరిజన యువతకు ప్రేరణగా నిలిచి, తెలంగాణ క్రీడా చరిత్రలో కొత్త అధ్యాయానికి నాందిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, గురుకులాల సెక్రటరీ సీతాలక్ష్మి, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ కాలనీలో ఎమ్మెల్యే కేఆర్, ఛైర్మన్ రాఘవ రెడ్డి ప్రచారం

హైదరాబాద్, అక్టోబర్ 28, తెలంగాణ పత్రిక:

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా మంగళవారం వెంగళరావు నగర్ డివిజన్ జవహర్ నగర్ కాలనీలోని 212 బూత్ బూత్ పరిధిలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన వర్దన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ జంగా రాఘవ రెడ్డి. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తూ జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ పదేళ్ల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని తెలిపారు. ప్రజలను మోసం చేసిన



బీఆర్ఎస్ను జూబ్లీహిల్స్ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. పదేళ్లలో రేషన్ కార్డు ఇచ్చారా, సన్న బియ్యం ఇచ్చారా, డబుల్ బెడ్రూం ఇచ్చారా అని ప్రజలను అడిగితే ప్రజలే లేదని చెబుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదవారికి అండగా నిలిచే పార్టీ. సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు కానీ బీఆర్ఎస్ నేతలు పదేళ్లు దోచుకున్నారని అన్నారు. ఆ దోపిడి భరించలేక ప్రజలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని తిరిగి తీసుకొచ్చారని, అభివృద్ధి, సంక్షేమం అంటే కాంగ్రెస్ పార్టీనే జూబ్లీహిల్స్ ప్రజల్లో వస్తున్న ఆదరణ చూస్తుంటే నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుస్తారని నాకు నమ్మకం ఉందని అన్నారు. యువ నాయకుడైన మా అభ్యర్థి నవీన్ యాదవ్ ని ఇక్కడి ప్రజలు గెలిపించి కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తారని నాకు పూర్తి విశ్వాసం ఉందని అన్నారు. నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ రి చేతి గుర్తుకి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# చీమలపేట గ్రామంలో నాణాలు లభ్యం

జూలపల్లి, అక్టోబర్28, (తెలంగాణ పత్రిక)

జూలపల్లి మండలంలోని చీమలపేట గ్రామానికి చెందిన తొంటి రాజు తన ఇంటి స్థలమును బ్లేడ్ ట్రాక్టర్ తో చదును చేయించుచుండగా పురాతన కాలానికి చెందిన నాణాలు బయటపడగా అవి అట్టి భూమి యజమాని అయినటువంటి తొంటి రాజు వద్ద ఉన్నాయని సమాచారం రాగా వెంటనే మండల రెవెన్యూ అధికారులకు సమాచారం అందించి, రెవెన్యూ అధికారులతో పాటు చీమలపేట గ్రామానికి వెళ్లి చుట్టుపక్కల వారిని విచారించి దొరికిన నాణాలు



రెవెన్యూ వారు పంచునామా నిర్వహించి అనంతరం స్వాధీన పరచుకోవడమైనది. ఆ నాణాలు గోల్డ్ స్మిత్ వద్దకు తీసుకెళ్లగా అతని వెంటనే పరిశీలించి అవి వెండి, రాగి, ఇత్తడి, లోహాలతో చేయబడినయని నాణాలు తూకం వేయగా111. 50 గ్రాముల బరువు కలువని తెలిపినారు. యాక్ట్ 1972 ప్రకారం పురాతన కాలం నాటి నాణాలు, వస్తువులు గాని కొన్న, అమ్మిన చట్టం ప్రకారం నేరమని ఒకవేళ ఎవరికైనా మట్టి పురాతన నాణాలు గాని వస్తువులు గాని దొరికిన యెడల వెంటనే పోలీస్ వారికి లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి ఏసిపి గజ్జి కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, జూలపల్లి ఎస్ఐ సనాత్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# కిమ్స్ సన్షైన్ హాస్పిటల్ లోస్మార్ట్ వార్డుతో రోగులకు ఏఐ టెక్నాలజీ సేవలు

**– డోజీ హెల్త్ ఏఐ టెక్నాలజీ తో వైద్య సేవలు: డాక్టర్ సుధేష్ పాటిల్**

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 28:

కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ బేగంపేటలో డోజీ గ్లోబల్ ఏఐ ఆధారిత రిమోట్ పేషెంట్ మానిటరింగ్ (ఆర్పిఎం)ఎర్లీ వార్నింగ్ సిస్టమ్ (ఈడబ్ల్యూస్)లో అగ్రగామి సంస్థతో కలిసి స్మార్ట్ వార్డ్స్ పేరుతో మెరుగైన రోగి భద్రతా ప్రమాణాలను మెరుగు పరుస్తూ ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని మంగళవారం కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్లో ప్రారంభించారు. ఈ ఏఐ టెక్నాలజీ హాస్పిటల్ వైద్యసేవల్లో విప్లవాత్మక ముందడుగుగా మారుతోంది. ఐసియూలలో ఏ విధంగా 24గంటలు రోగి ఆరోగ్య పర్యవేక్షణ ఉంటుందో అలాగే ఎఐ ఆధారిత సంరక్షణతో నూతన స్మార్ట్ వార్డు కార్యక్రమాన్ని కిమ్స్ సన్షైన్ హాస్పిటల్లో అందుబాటులోకి తీసుకువచ్చినట్టు కిమ్స్ సన్షైన్ హాస్పిటల్ సీఈఓ సుధాకర్ జాదవ్ తెలిపారు. ప్రతి రోగి ఏ వార్డులో ఉన్నా ఐసియు స్థాయి పర్యవేక్షణ పొందేలా సురక్షితమైన ఆరోగ్య వ్యవస్థను



ఏర్పాటుచేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిమ్స్ సన్షైన్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్నల్ మెడిసిన్ డాక్టర్ సుధేష్ పాటిల్ మాట్లాడుతూ ఐసియులో ఏ విధంగా రోగుల ఆరోగ్య పర్యవేక్షణ ఉంటుందో అలాగే ఎంపిక చేసిన వార్డులలో డోజీ గ్లోబల్ ఏఐ టెక్నాలజీతో రూపొందించిన కాంటాక్ట్లెస్ఆర్పిఎం,ఈడబ్ల్యూ టెక్నాలజీని రోగి బెడ్ కింద సన్నని సెన్సార్ అమర్చడం ద్వారా రోగి హార్ట్ బీట్, శ్వాస, బీపీ, ఆక్సీజన్ లెవల్స్, ఉష్ణోగ్రతను నిరంతరం ట్రాక్ చేస్తుంది. ఏఐ టెక్నాలజీ ఎప్పటికప్పుడు ఈ డేటాను విశ్లేషిస్తూ రోగి పరిస్థితి క్షీణించే ముందు ముందస్తు హెచ్చరికలు పంపుతుంది. ఈ రియల్ టైం పర్యవేక్షణతో రోగి పరిస్థితి విషమించక ముందే డాక్టర్లు తగిన వైద్యసేవలు అందించేందుకు వీలవుతుందని తెలిపారు. కోడ్ బ్లూ సంఘటనలను తగ్గించేందుకు అవకాశముంటుందన్నారు. ఇది క్లినికల్ ఖచ్చితత్వం మరియు రోగుల నమ్మకాన్ని పెంచుతుందన్నారు. ఈ సందర్భంగా డోజీ సీనియర్ డైరెక్టర్ కౌశల్ పాండ్యా మాట్లాడుతూ ఏఐ టెక్నాలజీని వైద్య సేవలలో సమగ్రంగా అనుసందానం చేయడం ద్వారా రోగికి స్థిరమైన వైద్య సేవలను అందించేందుకు అవకాశముంటుందన్నారు. ప్రస్తుతం డోజీ ఏఐ టెక్నాలజీ భారతదేశంతో పాటు అమెరికా, టాంజానియా, యుఏఈలలో మూడు వందలకు పైగా హాస్పిటల్స్లో ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ఈ టెక్నాలజీ స్మార్ట్ హెల్త్ కేర్ మౌళిక సదుపాయాల్లో గ్లోబల్ లీడర్గా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా టెక్నాలజీ ఎలా పని చేస్తుందో వీడియో, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

# జై హనుమాన్ సేవా ట్రస్ట్ గోశాలలకు ప్రణాళికలు సిద్ధం

కల్లూరు అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)

భారతీయ సంస్కృతిలో ఆవును “విశ్వ తల్లి”గా పరిగణిస్తారు, కాబట్టి గోవుల రక్షణ ఒక ముఖ్యమైన అంశం అని,సనాతన ధర్మం, హిందూ ధర్మ శాస్త్రాల ప్రకారం గోవు సాక్షాత్తు దైవ స్వరూపంగా భావిస్తారు కాబట్టి, జై హనుమాన్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గోశాలలో ఏర్పాటు చేయాలని ట్రస్ట్ కమిటీ నిర్ణయించింది. సోమవారం ట్రస్ట్ కమిటీ ఒక ప్రకటన విడుదల చేశారు, గోశాల అంటే ఆవులు దూడలు మరియు ఎద్దుల కోసం ఒక ఆశ్రయం లేదా నివాసం స్థలం ఇది గోవుల సంరక్షణ, రక్షణ మరియు సంక్షేమం కోసం ఏర్పాటు చేయబడుతుంది, నిరాశ్రయ లేదా వృద్ధాప్యంలో ఉన్న పశువులకు సురక్షితమైన ఆశ్రయం కల్పిస్తుంది.గోవుల సంరక్షణ, పోషణ, వైద్య సంరక్షణ, మరియు పునరావాసం





వంటివి అందిస్తాయి, ఆధ్యాత్మికంగా గోసేవను ఒక పవిత్ర విధిగా భావిస్తారు. మరియు గోశాలలు సేవలో పాల్గొనడానికి భక్తులు అవకాశం కోసం తరిస్తారు, ఆధునిక సదుపాయాలు కొన్ని గోశాలలు, వైద్యశాలలు అత్యవసర చికిత్స మరియు చికిత్స వంటి ఆధునిక సౌకర్యాలను కలిగి ఉంటాయి, భారత దేశంలో గోశాలల ప్రాముఖ్యత ఏర్పాటు అత్యంత ముఖ్యమైనదని జై హనుమాన్ సేవా ట్రస్ట్ కమిటీ గోశాల నిర్మాణానికి ప్రణాళిక రూపొందిం చారు, గోశాలల నిర్వహణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి సమర్పించినట్లు జై హనుమాన్ సేవా ట్రస్ట్ కమిటీ బోర్డ్ తెలిపారు,

# ముస్సిపాలిటీ అధికారులు ముడుపులు తీసుకుని భర్త పేరు మీద ఉన్న ఆస్తిని కోడల పేరు మార్చారంటూ దొంతి రెడ్డి వెంకాయమ్మ ధర్నా

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక అక్టోబర్ 28

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీ ఎదురుగా దొంతిరెడ్డి వెంకమ్మ మంగళవారం బైఠాయించి ధర్నా నిర్వహించారు.హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంటి నెంబర్ 4-50 తన భర్త కీ. శే.దొంతి రెడ్డి సీతారాంరెడ్డి తండ్రి నర్సిరెడ్డి పేరున నమోదు కాబడి ఉన్నదని 26.10.2022 భర్త మరణించాడని, తన భర్త మరణించక ముందు 2019లో సీతారాం రెడ్డి భార్య దొంతి రెడ్డి వెంకమ్మ కి వీలునామా దస్తావేజు ద్వారా తనకు ఇంటిని రాయడం జరిగిందని అయినా అట్టి ఇంటిని తన






ప్రమేయం లేకుండానే తన భర్తకు సంక్రమించిన ఆస్తిని చిన్నకోడలు దొంతి రెడ్డి లక్ష్మి పేరు మీద హుజూర్ నగర్ మున్సిపల్ అధికారులు ముడుపులు తీసుకుని నమోదు చేశారని ఇట్టి విషయమై 2025 జులై 28న సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసినా నేటి వరకు సమాచారం ఇవ్వకపోవడంతో మున్సిపల్ కార్యాలయం ఎదుట బైటాయించి ధర్నా నిర్వహించడం జరిగిందని వెంకమ్మ తెలియజేశారు.

# ఉద్యాన పంటల పై రాయితీ

నర్సంపేట అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక

డివిజన్ పరిధిలో గల నర్సంపేట, దుగ్గొండి, నల్లబెల్లి మండలాల్లో గల ఉద్యాన రైతులకు ఉద్యాన శాఖ నుండి రాయితీ ద్వారా ఈ క్రింది పథకాలు అందజేయడం జరుగుతుంది ఉద్యాన శాఖ అధికారని జ్యోతి తెలిపిన వివరాలు

1. కూరగాయల సాగు చేసే రైతులకు ఎకరానికి కూరగాయల నారు లేదా విత్తనాలకు 9600 రాయితీ ఇవ్వడం జరుగుతుంది
2. మామిడి అరటి తోటలలో పంట నాణ్యత పెంచడానికి ఫ్రూట్ కవర్స్ లేదా బంచ్ కవర్స్ ఒక్కొక్క రైతుకు ఎకరానికి రాయితీ పదివేల రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతా ఉంది.
3. సేంద్రియ వ్యవసాయం కోసం వర్మీ కంపోస్ట్ తయారీకి ఆయిల్ ఫామ్ ఇతర ఉద్యాన పంటలు వేసిన రైతులకు వర్మి బెడ్స్ ఒక్కొక్క రైతుకు రెండు చొప్పున అనగా 16 వేల రూపాయలు రాయితీ ఇవ్వడం జరుగుతా ఉంది.
4. ఉద్యాన యంత్రీకరణ

వార్షిక సంవత్సరం ఉద్యాన పంటలలో ఉద్యాన యాంత్రీకరణ పథకం ద్వారా బ్రేస్ కట్టర్స్-6
పవర్ విడర్ -3
తైవాన్ పంపులు -30
మన డివిజన్ కు కేటాయించడం జరిగింది. దీనికి 50 శాతం రాయితీ ద్వారా ప్రభుత్వం నుండి ఎంప్యానెల్మెంట్ చేసుకున్న అధికృత డీలర్ నుండి రైతులు కొనుగోలు చేసి సంబంధిత ఉద్యాన అధికారికి బిల్లు ఇతర ధృవపత్రాలు అందజేయాలి.



**రాయితీలు పొందుటకు కావలసిన ధ్రువపత్రాలు**

1. పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్
2. ఆధార్ కార్డ్
3. బ్యాంక్ అకౌంట్
4. పాస్పోర్ట్ సైజ్ ఫోటో

పాటు అప్లికేషన్ ఫామ్ ను సంబంధిత ఉద్యాన విస్తరణ అధికారి లేదా ఉద్యాన అధికారికి అందజేయాలి. జి త్రివేణి, ఉద్యాన విస్తరణ అధికారి.- 8374991728
ఉద్యాన అధికారి- 8977714061

# శంబీపూర్ క్రిష్ణ ను కలిసిన నియోజకవర్గ ప్రజలు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 28:

నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే తమ ధ్యేయమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ అన్నారు. అనంతరం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని శంభీపూర్ కార్యాలయంలో ఆయనను నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు వివిధ స్థానిక సమస్యలను వివరించగా, శంభీపూర్ కృష్ణ సానుకూలంగా స్పందించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద దృష్టికి సమస్యలను తీసుకెళ్లి, వారి సహాయ సహకారాలతో పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.




# నెహ్రూ కుటుంబానికి కీంటా బియ్యం ఆర్థిక సహాయం



మునగాల – ప్రతినిధి, అక్టోబర్ 28, తెలంగాణ పత్రిక

మండల పరిధిలోని తాడువాయి గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు జిల్లపల్లి నెహ్రూ అనారోగ్యంతో గత కొద్దిరోజుల క్రితం మృతి చెందడం జరిగింది. వారి కుటుంబానికి సిపిఎం పార్టీ నాయకుడు గోపిని రామిరెడ్డి సహాయంతో వారి కుటుంబానికి దశ దిన కర్మాలకు కింటా బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోపిని రామిరెడ్డి మాట్లాడుతూ సిపిఎం పార్టీ కొరకు నిరంతరం శ్రమిస్తూ2006లో సిపిఎం పార్టీ పదవ వార్డ్ మెంబర్గా ఎన్నికై పార్టీని బలోపేతం చేసినటువంటి జిల్లేపల్లి నెహ్రూ కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండదండలు ఉంటాయని తెలియజేశారు. కార్యక్రమంలో మాతంగి వెంకన్న మాతంగి విజయ్ కోట వెంకన్న(లడ్డు) కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి వెంకటేశ్వర్లు పదో వార్డ్ మాజీ నెంబర్ జిల్లేపల్లి బాలకృష్ణ కోట వెంకన్న జిల్లపల్లి వెంకటయ్య కోట ప్రవీణ్ ఆదూరి శివ నెహ్రూ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వరి రైతుల గోస ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ..



భిక్నూర్, అక్టోబర్ 28 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

బిక్నూర్ మండల కేంద్రంలో రైతులు పండించిన వరి పంటను రోడ్ల పై ఆరబోసుకుంటున్నారు, తాము పండించిన పంటను అమ్ముకోవడానికి అన్నదాత నాన్న అవస్థలు పడాల్సి వస్తుంది, గడచిన అకాల వర్షలతో పంట దిగుబడి రాక సగం నష్టపోయిన రైతులు, నిత్యం దాన్యం ఆరబెట్టడం, రాత్రింబవళ్లు కష్టపడుతూ రోడ్లపై నిద్రిస్తూ, రైతన్న గోశ పడుతున్నాడు, ఎప్పుడు వాన వస్తుందో తెలియని పరిస్థితి రైతులు అయోమయంలో దెబ్బ మీద దెబ్బ అంటు రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని ఈ సందర్భంగా తెలిపారు.

# తన్నీరు సత్యనారాయణ రావు సేవలు అజారామరం.

**– ప్రముఖ చిత్రకారులు రుస్తుం.**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక):

సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీశ్ రావు మాజీ మంత్రి తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు మరణం తెలంగాణకు తీరని లోటు, తన్నీరు వంశానికి సేవలు మరువలేనివి లోటు తీర్చలేనిది, సత్యనారాయణ గారి ఆత్మకు శాంతి కలగాలని, చిత్రానికి నివాళులు శ్రద్ధాంజలి అర్పించారు. తన్నీరు హరిశ్ రావు కుటుంబ సభ్యులకు ప్రముఖ చిత్రకారులు రుస్తుం, ఆర్ ఏ ఎఫ్ అధ్యక్షరాలు జులేఖరుస్తుం ప్రగాఢ సానుభూతి తెలియజేశారుద



# వైభవంగా మహాదేవ స్వామి వార్షికోత్సవం



**– ఘనంగా శివపార్వతుల కళ్యాణం**

**– శివనామస్మరణలో భక్తులు**

ఆత్మకూరు అక్టోబర్ 28, (తెలంగాణ పత్రిక)



ఆత్మకూరు మండల కేంద్రంలోని పంచకూట మహాదేవ స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పంచకూట మహాదేవ స్వామి పునర్ ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ అర్చక బృందం ఆలయంలో స్వామివారికి మంగళవారం ఉదయం గణపతి హెూమం, రుద్రాభిషేకం, మహాభిషేకాలు అర్చనలు నిర్వహించారు. పలు గ్రామాలు నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మహాదేవ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు పాలకుర్తి రవిశర్మ శ్రావణ్ శర్మల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయంలో మహానదాన కార్యక్రమాన్ని నిర్వహించారు దీంతో ఆలయం భక్తజనంతో కిటకిటలాడింది. ఓం నమశ్శివాయ శంభో శంకర అంటూ భక్తులు శివనామస్మరణలో మునిగితేలారు నేత్రపర్వంగా సాగిన శివపార్వతుల కళ్యాణం అనంతరం గ్రామంలో ఆలయ కమిటీ శోభాయాత్ర నిర్వహించారు. డీజే పాటలు భక్తుల కోలాటాల మధ్యన శోభయాత్ర అట్టహాసంగా నిర్వహించారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం ఏర్పడింది.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో కొత్తకుర్మ శివకుమార్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ అక్టోబర్ 28 ( తెలంగాణ పత్రిక)



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు కొత్త కురుమ శివ కుమార్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్‌తో ఇంటింటి ప్రచార భాగంలో పాలు పంచుకున్నారు. చేతి గుర్తు పై ఓటు వేసి నవీన్ యాదవ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అడుగడుగునా కాంగ్రెస్ పార్టీకి చూపిస్తున్న ప్రేమ ఆదరాభిమానాలు ఎంతో సంతోషాన్ని ఇచ్చాయంటూ జూబ్లీహిల్స్ ఫలితాల్లో ప్రజలంతా కాంగ్రెస్ పక్షానే ఉన్నట్టు తేటతెల్లమవుతుందని కొత్త కురుమ శివకుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కార్యకర్తలు, యువకులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్ళపెల్లి రవీందర్ రావు



నర్సంపేట అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక

ఖానాపురం మండల బుధరావుపేటకు చెందిన రేషన్ డీలర్ ఎలమిశెట్టి ప్రసాద్ ఇటివల రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి గాయాల పాలయ్యాడు. చికిత్స పొంది ఇంటికి వచ్చిన ప్రసాద్‌ను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మాజీ ఎంపీపీ తక్కళ్ళపెల్లి రవీందర్ రావు పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పొడుపుగంటి మధు, పరిటాల నాగేశ్వర్ రావు, పల్సా ప్రశాంత్, యాకుబ్, బండి ప్రభాకర్,పరిటాల రామారావు,రాగం వెంకన్న,గట్ల సుదర్శన్, సైప సురేష్ ,మోకుదెబ్బ జిల్లా కార్యదర్శి మల్లేష్ గౌడ్,లంబాడ జేఏసీ మండల కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కుంభం శ్రీరామ్ రెడ్డి పెండ్లికి రావాలని సీఎంని ఆహ్వానించిన ఎమ్మెల్యే కుంభం.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబర్ 28.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుటుంబ సమేతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి నివాసం లో కలిసి నవంబర్ 7న హైదరాబాద్ హైటెక్స్‌లో జరిగే తన కుమారుడు శ్రీరాం రెడ్డి వివాహానికి వచ్చి అక్షింతలు వేసి ఆశీర్వదించాలని కోరుతూ వివాహ ఆహ్వాన పత్రికను అందజేసారు.. ఈ కార్యక్రమంలో కుంభం కీర్తి రెడ్డి మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా పద్మావతి నియామకం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌కు తెలంగాణ రాష్ట్రానికి చెందిన జె.పద్మావతిని తెలంగాణా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్‌గా నియమించినట్లు హెడ్ సంస్థ చైర్మన్ మాధవ్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమితులైన జె.పద్మావతి మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను ఎగ్జిక్యూటివ్ నెంబర్‌గా నియమించి నందుకు చైర్మన్ మాధవ్, నా నియామకానికి కృషిచేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండ లకు ధన్యవాదాలు తెలిపారు. నా శక్తి మేరకు సంస్థ ఎదుగుదలకు కృషి చేస్తా నని బాధితులకు అండదండగా ఉంటానని, బాధితులకున్యాయం లభించే లాగా పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు. పదవి బాధ్యతలు చేపట్టిన పద్మావతి కి సంస్థ సభ్యులు, పుర ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**– జరిమాన కట్టని వారికి, జైలు శిక్ష ఎలాంటి మినహాయింపు ఉండదు..!**

**– తోగుట సీఐ లతీఫ్.**

దుబ్బాక, అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక):



డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి 10 వేల రూపాయల జరిమానా విధించడం, ఆరు నెలలు జైలు శిక్ష అమల్లోకి రావడం జరిగింది. ఆరు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని, మద్యం సేవించి రెండవసారి వాహనం నడుపుతూ పట్టుపడితే 15వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని మంగళవారం తోగుట సీఐ లతీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా తొగుట సీఐ లతీఫ్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై 10వేల రూపాయల జరిమానా లేదా ఆరు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందన్నారు. రెండవసారి మద్యం సేవించి వాహనం నడిపే వారిపై 15 వేల రూపాయల జరిమానా, కట్టని వారికి జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని వాహనదారులకు, ప్రజలకు సూచించారు. మైనర్లు వాహనాలు నడపవద్దని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దు, తల్లి తండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, సైలెన్సర్ మార్చి వాహనాలు నడపవద్దని సూచించారు. ప్రతి వాహన దారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, వాహనాలను నడపాలని, క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని వాహనాలు నడిపేటప్పుడు వ్యక్తిగత భద్రత నియమాలు తప్పకుండా పాటించాలన్నారు. నిబంధనలు పాటించని వారి పై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## రానున్న రెండు రోజులు మొంథా తుఫాన్ ప్రభావం అధికారులు అలెర్ట్‌గా ఉండాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**– రాబోయే 2 రోజుల పాటు పంట కోతలు వాయిదా వేసుకోవాలి**

వరంగల్ జిల్లా అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక




జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ,అదనపు కలెక్టర్ జి సంధ్య రాణి ప్రభుత్వ ఆదేశాల మేరకు వాతావరణ శాఖ హెచ్చరికల ననుసరించి లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో పాటు జిల్లా ప్రత్యేక అధికారులు ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారులతో ముందస్తు జాగ్రత్త చర్యల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొంథా తుఫాన్ ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం కారణంగా ఖరీఫ్ సీజన్ లో తుఫాన్ ప్రభావాన్ని బట్టి రెండు రోజులు రైతులు వరి కోతలు చేపట్టవదని, ఇప్పటికే వరి కోతలు చేపట్టిన రైతులు వరి తడవకుండా తర్పాలిన్‌తో కప్పి తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ పరిధుల్లో పంచాయతీ సెక్రటరీలు గ్రామాలలో టాం టాం వేయించాలని, అదేవిధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలలో విస్తృతంగా పర్యటించి రైతులకు ముఖ్య సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. జిల్లాలోని రైతుల పంట విస్తీర్ణం, ఆ విస్తీర్ణంలో ఏ పంటలు, ఏ మేరకు వేశారో కూడా మండల్ అగ్రికల్చర్ అధికారుల నివేదికలు తయారు చేయాలన్నారు. తద్వారా వాటి ఆధారంగా పిపిసి సెంటర్లకి వరి ధాన్యం, జొన్న, మొక్కజొన్న, కాటన్ ఏ మేరకు , ఏ ఏ పిపి సి సెంటర్లకు రావచ్చు అనేది ముందస్తు ప్రణాళికలు వ్యవసాయ శాఖ అధికారుల వద్ద నివేదికలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. వాతావరణ పరిస్థితులను బట్టి ఎప్పటికప్పుడు రైతులకు వరి కోతల చేపట్టుటల్లో మెలకువలు తెలియజేయాలని, అదేవిధంగా పిపిసి సెంటర్లలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని వారు పేర్కొన్నారు. పిపిసి సెంటర్ల పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మండల ప్రత్యేక అధికారులకు సూచించారు. ఏ పి పి సెంటర్లకు ఎక్కువ మొత్తం ధాన్యం కొనుగోలు కు ఏ ఏ మండలాల నుండి రావచ్చు, ముందస్తు వరి కోతలు వచ్చే మండలాలకు గుర్తించి అన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కువ ధాన్యం వచ్చే పి పి సి సెంటర్లను గుర్తించి అన్ని ఏర్పాటు చేయాలన్నారు. పిపిసి సెంటర్లు రోడ్లకు ఇరువైపులా ఉండకూడదని రైతులకు రవాణా సౌకర్యం ఉండే ప్రాంతాలలో పి పి సి సెంటర్లు ఏర్పాటుకు అనుకూలమైన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్ కి 3.15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అంచనా తో ప్రణాళికలకు అనుకూలంగా పిపిసి సెంటర్లను సిద్ధం చేయాలని పేర్కొన్నారు.జిల్లాలో మొత్తం పిపి సెంటర్లు 257 కాగా ఐకెపి సెంటర్లు 105 పిఎసిఎస్ 142 ఏపీ సీఎల్ 9, మెప్మా ఒకటి గా ఉన్నాయని ఈ సెంటర్లలో మౌలిక వసతుల కల్పన తోపాటు ప్యాడి క్లీనర్స్, బాడీ మాయిచ్చర్ మిషన్స్, టార్పాలిన్స్ గన్ని బ్యాగ్స్ అందుబాటులో ఉండేలా చూడాలని, పిపి సెంటర్లలో ముందస్తు వైద్య సౌకర్యాల నిమిత్తం ఆశ వర్కర్ తో పాటు ఏఎన్ఎం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.డి సి ఎస్ ఓ కార్యాలయంలో హెల్ప్ డేస్ ఏర్పాటు చేసి హెల్ప్ లైన్ నెంబర్ 7995050785 ద్వారా రైతులకు అందుబాటులో ఉంటుందన్నారు. జిల్లాలో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం అలర్ట్ గా ఉందని తుఫాను ప్రభావిత ప్రాంతాలలో ఎలాంటి సంఘటన జరగకుండా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని, ఆర్టీసీ స్కూల్ పిల్లల విషయంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియపరుస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ మండలాల తహసిల్దార్ల, మండల అగ్రికల్చర్ అధికారుల, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వారికి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని , రైతులకు ఎలాంటి పంట నష్టం,ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అనురాధ, డి సి ఓ నీరజ, డి సి ఎస్ ఓ కిష్టయ్య, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, డీఎంవో సురేఖ, డి ఎం మార్కెట్ రంజిత్, జిఎం ఇండస్ట్రియల్ నరసింహమూర్తి,డి యం అండ్ హెచ్ ఓ సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

# నంగునూరు ఎంపీడీఓ గా మహబూబ్ అలీ

నంగునూరు, అక్టోబర్ 28(తెలంగాణ పత్రిక):





నంగునూరుమండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎం.డీ. మహబూబ్ అలీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇంచార్జి ఎంపీడీఓగా విధులు నిర్వహించిన వేణుగోపాల్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖకు బదిలీ అయ్యారు. సిద్దిపేట రూరల్ మండలంలో వివిధ హోదాల్లో పని చేసిన ఎం.డి.మహబూబ్ అలీని నంగునూరుకు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం ఆయన నూతన బాధ్యతలను చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా కృషి చేస్తానని, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు, సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ అహ్మద్ అలీ,సిబ్బంది నూతన ఎంపీడీఓ కు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిఐటి యులో చేరిన కామారెడ్డి మున్సిపల్, ఎలక్ట్రికల్ వాటర్ వర్క్స్ సిల్బంది

కామారెడ్డి ,అక్టోబర్ 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోనివాటర్ వర్క్స్ విభాగంలో పనిచేస్తున్న వాటర్ మెన్స్ ఎలక్ట్రిషన్స్ సంపుల వద్ద పనిచేసే లీకేజ్ మోటార్ టీం అందరు కలిసి సిఐటియు లో చంద్రశేఖర్ రాజనర్సు ఆధ్వర్యంలో మంగళవారం 140 మంది చేరినట్లు చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ వాటర్ సప్లై కమిటీ వేయడం జరిగింది ఇట్టి కమిటీకి గౌరవాధ్యక్షులు చంద్రశేఖర్ అధ్యక్షుడిగా అయాజ్ ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనర్సు ఉపాధ్యక్షులు కాత్రియాల ప్రభు వై రాజు కే సాయి భూలక్ష్మి కోశాధికారి నాగరాజు సహాయ కార్యదర్శి ముధం కృష్ణ, నర్సింలు ఆర్గనైజేషన్ సెక్రటరీ అజయ్ అబ్బాస్ సలహాదారులు అన్నపల్లి శ్రీనివాస్ ఖలీముద్దీన్ ఇస్మాయిల్ మహేష్ ధర్మసేన రవీందర్ శంకర్ కార్యవర్గ సభ్యులు భాస్కర్ మహమూద్ ఎల్లవ్వ సుజాత సంజీవ్ నవీన్ చరణ్ సంగారెడ్డి కే లింగం బాల్ నర్సు రాములు అన్వర్ బాలయ్య సత్యం వై రాజు బాపిరాజు దేవేందర్ ఏ శంకర్ T నర్సింలు బాలరాజ్ ఎం సత్యం వై నర్సింలు కే శ్రీనివాస్ ఎస్ కే కలీం బాల్రాజ్ అంజద్ పిట్ల శీను ఇకమికి కార్మికుల హక్కుల కోసం పని చేయాలనీ వారు సూచించినరు తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణసంక్షేమ భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే ఫండ్ 25 లక్షల ప్రకటించిన కొత్తగూడెంశాసనసభ్యులు కూనంనేని

-నాయి బ్రాహ్మణ జిల్లా మహాసభలో పాల్గొన్న కొత్తగూడెంశాసనసభ్యులు కూననేని జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్కే షాబీర్ పాష,
-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం 500/82
-జిల్లా మహాసభ విజయవంతం
-రాష్ట్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి,
-కురిమెల్ల శంకర్
-బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు

భద్రాద్రికొత్తగూడెంక్రైం అక్టోబర్ 28 ( తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం 500/82 జిల్లా మహాసభ కొత్తగూడెం శేషగిరి భవన్ ఏఐటియుసి కార్యాలయం నందు కొమరవెల్లి రవీందర్ అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యులు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ భాష, రాష్ట్రసంఘఉపాధ్యక్షులు తూముల శ్రీనివాస్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కురిమెల్ల శంకర్ శంకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు కొత్తగూడెం శాసనసభ్యులుగా గతంలో 2009 ప్రస్తుతం 2023 గెలిచిన కాడి నుండి చేతివృత్తుల వారికి చేతిని ఇచ్చే సంక్షేమ నిధులు వారి భవన నిర్మాణాల కోసం ఎమ్మెల్యే కోటా కింద కేటాయిస్తున్నారని నాయి బ్రాహ్మణులకు కూడా 25 లక్షల రూపాయలు నాయి బ్రాహ్మణ భవన నిర్మాణ సంక్షేమ కార్యాలయం కోసం మంజూరు చేశానని కొత్తగూడెం శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు అన్నారు, వృత్తిదారులకు ఎప్పుడు ఏ అవసరమున్న సిపిఐ పార్టీ అండగా ఉంటుందని నేను ప్రజల



మనిషిని నిరంతరం ప్రజల సంక్షేమం కోసం ఆలోచన చేస్తానని వారన్నారు, వృత్తిదారులపై కార్పొరేట్ వ్యవస్థ ఉక్కు పాదం మోపుతుందని కార్పొరేట్ సెలూన్లు పెట్టి సామాన్య వృత్తిదారులను పొట్ట గొడుతున్నదని ఆ విధానాన్నితిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రతి వృత్తిదారిపై ఉన్నదని అందుకు కమ్యూనిస్టు పార్టీగా మీకు మేము అండగా ఉంటామని జిల్లా కార్యదర్శి సాబీర్ పాష అన్నారు, నాయి బ్రాహ్మణుల వృత్తిపై పేటీఎం డ్రాకు కల్పించే విధంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆలోచన చేయాలని ఆదా అని అంబానీ లాంటి బడా పెట్టుబడిదారులు మంగలి వృత్తిని హైజాక్ చేస్తూ నాయి బ్రాహ్మణులను రోజు కూలీలుగా పెట్టుకుంటున్నారని ఈ విధానం రూపుమాపేలా ప్రభుత్వాలు ఆలోచన చేయాలని తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ నియామకం చేసి జిల్లాకు ఒక డైరెక్టర్ ని ఎంపిక చేసి నాయి బ్రాహ్మణ సంక్షేమ నిధి 200 కోట్లు ప్రకటించాలని అలాగే మృత్తిదారుల సెలవులకు ఇస్తున్నారు 250 యూనిట్ల కరెంటు పెండింగ్ బిల్లులు అంటూ వృత్తిదారులను వేధిస్తున్నారని ఎలక్ట్రిసి డిపార్ట్మెంట్కు సరైన సూచనలు ఇచ్చి మృత్తిదారుల సెలూన్



లపై ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ దాడీలు చేయకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని వారన్నారు ఈ జిల్లా మహాసభల్లో, ఎజిల్లా అధ్యక్షులుగా తూముల సదానందం ప్రధాన కార్యదర్శి రాచకొండ నాగేశ్వరరావు వర్కింగ్ ప్రెసిడెంట్ గోరంట్ల వెంకటేశ్వరరావు,ముత్యాల లక్ష్మణ్ కోశాధికారి సోములపల్లి బాలకృష్ణ గౌరవ అధ్యక్షులుగా తూముల శ్రీనివాస్ కొమరవెల్లి రవీందర్ మల్లెల నరసింహారావు కురిమిళ్ళ దుర్గయ్య గౌరవ సలహాదారులుగా కొలిపాక వెంకటేశ్వరరావు చందర్లపాటి మణికుమార్ రావు ఉబ్బనపల్లి వెంకటేశ్వరరావు మంత్రి కురిమిళ్ళ వెంకన్నఉరిమిళ్ళ శంకర్ జిల్లా అధికార ప్రతినిధిగా సోములపల్లి వెంకటేశ్వర్లు (ఎస్ వి) ఉపాధ్యక్షులుగా మంతెన శాంతారావు జంపాల వెంకన్న కురిమిళ్ళ రవికుమార్ అవుదుర్తి రాజేష్ సహాయ కార్యదర్శులుగా శేషాద్రి వినోద్ అవుదుర్తి వెంకటరావు శ్రీరాముల ఉదయకుమార్ మంతెన శ్రీనివాస్ దేవరకొండ శ్రీనివాస్, తోటపల్లి రమణ ప్రచార కార్యదర్శులుగా కొత్తగట్టు రమేష్ సంఘపు భీమ్ రాజ్ కుదురుపాక రమేష్ ముత్యాల వేణు మాదాసు సత్యనారాయణ చంద్రగిరి మురళి

# మావోయిస్టు బండి ప్రకాష్ లొంగుబాటు

మందమర్రి టౌన్ అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)

నిషేధిత మావోయిస్టు అనుబంధ సికాస కార్యదర్శిగా వ్యవహరించిన బండి ప్రకాష్ లొంగుబాట పట్టారు.. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట ఆయన లొంగిపోయారు. బండి ప్రకాష్ స్వస్థలం మందమర్రి..... మందమర్రిలోని పోచమ్మ ఆలయం ఏరియాకు చెందిన సింగరేణి కార్మికుడు బండి రామారావు, అమృతమ్మ దంపతుల రెండో కుమారుడైన ప్రకాశ్.. 1982-84 మధ్య అప్పటి పీపుల్స్ వార్ అనుబంధ విద్యార్థి విభాగమైన రాడికల్ స్టూడెంట్ ఆర్ ఎస్ యు యూనియన్? ( ఆర్ ఎస్ యు) 'గ్రామాలకు తరలండి' కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. సింగరేణి కార్మిక సమాఖ్య(సికాస) ఆవిర్భావం తరువాత అందులో మిలిటెంటుగా పనిచేశారు. 1984 నవంబర్?లో మందమర్రికి చెందిన ఏఐటీయూసీ లీడర్ వీటీ అబ్రహం హత్య కేసులో అరెస్టై జైలు



జీవితం గడిపారు. ఆ తర్వాత వరంగల్? జైలు నుంచి ఆదిలాబాద్ సబ్ జైలుకు తరలించగా పీపుల్స్?వార్ నేతలు నల్లా అదిరెడ్డి, హుస్సేన్, ముంజం రత్నయ్యతో కలిసి జైలు నుంచి తప్పించుకున్నారు. కొంతకాలానికి బయటకు వచ్చి హేమను పెండ్లి చేసుకొని సాధారణ జీవితం గడిపారు. తిరిగి హైదరాబాద్?లో అరెస్టు అయిన ఆయనకు చర్లపల్లి జైలులో పీపుల్స్ వార్ అగ్రనేత శాకమూరి అప్పారావు తదితరులతో ఏర్పడిన పరిచయంతో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస) పునరుద్ధరణ బాధ్యతను మావోయిస్టు పార్టీ ఆయనకు అప్పగించింది. ఇందులో భాగంగా రిక్రూట్‌మెంట్ కూడా నిర్వహించారు. అనేక కార్మిక పోరాటాలకు నాయకత్వం వహించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మావోయిస్టులతో శాంతిచర్చల నేపథ్యంలో ఆసిఫాబాద్ సమీపంలోని మోవాడ్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ప్రకాశ్ అధ్యక్షత వహించారు. అయితే శాంతి చర్చలు విఫలమవడంతో మళ్లీ అజ్ఞాతంలో వెళ్లారు. కాగా, వయస్సు మీదపడటంతో పాటు షుగర్ వ్యాధితో బాధ పడుతున్న ఆయన అనారోగ్య సమస్యలతో లొంగిపోవాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తున్నది. ఆయనపై తెలంగాణ ప్రభుత్వం రూ. 25లక్షల రివార్డు ప్రకటించింది

# బీసీ విశాల మహా ధర్నా గోడపత్రుల ఆవిష్కరణ

-నవంబర్ 1నవిశాల మహా ధర్నా

మందమర్రి టౌన్ అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)

బీసీ రిజర్వేషన్లు బహుజన్ సమాజ్ పార్టీ తోనే సాధ్యం బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు కాదాశి రవీందర్ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మంచిర్యాల జిల్లా కేంద్రం చార్వక ట్రస్ట్ హాలు నందు బీసీ విశాల మహాధర్నా గోడపత్రులు ఆవిష్కరించిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు. గోడపత్రుల ఆవిష్కరణ అనంతరం బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు కాదాశి రవీందర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గతంలో 27 శాతం



బీసీ రిజర్వేషన్స్ సాధించడంలో బహుజన్ సమాజ్ పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు, 42 శాతం బీసీ రిజర్వేషన్స్ బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యమన్నారు నాయకులు. బీసీ రిజర్వేషన్స్ సాధనకై ఇందిరా పార్క్ వద్ద జరుగు విశాల మహా ధర్నాలో మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలన్నారు. గోడపత్రుల ఆవిష్కరణలో పాల్గొన్న బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు కాదాసి రవీందర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు నాగుల కిరణ్ బాబు, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దాగాం శ్రీనివాస్, బాంసేపు నాయకులు శెట్టి శంకరయ్య, జిల్లా మహిళా నాయకురాలు శెట్టి ప్రవళిక, మంచిర్యాల జిల్లా నాయకులు మడిపల్లి రాములు, బూడిద మల్లేష్, ఎన్ రెడ్డి తిరుపతి, కుమ్మరి కృష్ణ చైతన్య తదితరులు.

## జలమండలి ఔట్సోర్సింగ్ సిబ్బందిని ఐ ఎం ఎస్ ఐ ఎస్ పోర్టల్లోచేర్చకపోవడం అన్యాయం

-తెలంగాణ ఔట్సోర్సింగ్ జేఏసీ అధ్యక్షులు పులి లక్ష్మయ్య

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 28తెలంగాణ పత్రిక

జలమండలి లోని అధికారులు ఐ ఎం ఎస్ ఐ ఎస్ పోర్టల్ లో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల డేటా ని అబ్డేట్ చేయడం లో నిర్లక్ష్యం కళ్ళకు కట్టినట్లు కనబడుతుందని తెలంగాణ అవుట్సోర్సింగ్ జేఏసీ అధ్యక్షులు పులి లక్ష్మయ్య, ప్రతినిధి సిద్ధి రాములు స్పష్టం చేశారు. గవర్నమెంట్ వారు ప్రతి ఒక్కరి డేటా ని నమోదుచేయమంటే మాకు ఎలాంటి ఆర్డర్ రాలేదని అంటూనే ప్రతి పర్మినెంట్ ఉద్యోగి డేటా ని ఐ ఎం ఎస్ ఐ ఎస్లో నమోదు చేసుకున్నారు. కానీ అదే జలమండలి లో పని చేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగుల డేటా మాత్రం చేయలేదని, ఇందులో లైన్ మెన్, మీటర్ రీడర్స్, బిల్లు కలెక్టర్ డబ్ల్యూ టి పి, ఎస్ టి పి, క్యూఏటి గార్డెన్ వర్కర్స్ డిపిఓ సేవరేజ్ వర్కర్స్, పంపు ఆపరేటర్ ఇంకా వివిధ రకాల కార్మికులు సుమారు



5 వేల పై చిలుకు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల డేటా ని ఐ ఎం ఎఫ్ ఐ ఎస్ లో ఐ ఎం ఎఫ్ ఐ ఎస్లో నమోదు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఐ ఎం ఎస్ ఐ ఎస్ పోర్టల్ లో ఈనెల 25 లోపు చేయాలని గవర్నమెంట్ ఎంత చెప్పినా వినకుండా వారిది మాత్రం చేసుకున్నారు ముందు పర్మినెంట్ ఉద్యోగుల జీతాలు ఆపితే అందరూ సక్రమంగా పని చేస్తారని వారు పేర్కొన్నారు కేవలం 55%



ఉద్యోగుల వివరాలు మాత్రమే ఆన్లైన్లో నమోదు చేశారని 45% మంది ఉద్యోగులు ఉన్నారా లేదా అని ఆయన ప్రశ్నించారు వీరికి ఇస్తున్న జీతాలు ఏమవుతున్నట్లు ఏమవుతున్నట్లనే ఆయన ప్రశ్నించారు. ఈ విషయమై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## యాదాద్రీశుడి సేవలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి

- కుటుంబ సమేతంగా యాదాద్రి దర్శనం



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని ఎమ్మెల్సీ డా.చిన్నమైల్ అంజిరెడ్డి మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ సంప్రదాయ పద్ధతిలో ఎమ్మెల్సీ దంపతులకు ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు ఎమ్మెల్సీ అంజిరెడ్డి దంపతులకు స్వామివారి తీర్థప్రసాదం అందించి, చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి, బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో గుడిసె దగ్ధం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 28

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం హీరాలాల్ తండాలో గుగులోతు రాజు నాయక్‌కు చెందిన పూరి గుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైంది ఈ ఘటనలో దాదాపు 90 వేల నుంచి లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు రాజు నాయక్ వాపోయాడు గతంలో చాలాసార్లు తండాలో మొత్తం కరెంటు డబుల్ ఫేస్ వస్తుందని హెల్పర్ కి చాలా సార్లు చెప్పిన పట్టించుకోలేదని కరెంటు ఎక్కువ వస్తుందని ఏదైనా ప్రమాదం జరిగితే ఎలా అని అడిగితే చేస్తామంటూ చెప్పుకుంటూ రోజులు దాటవేయడంతోనే ఈరోజు ఈ ప్రమాదం జరిగిందని బాధితుడు ఆరోపణ చేశారు విద్యుత్ అధికారుల ప్రభుత్వం చేత తమకు నష్టపరిహారం అందించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితుడు వేడుకుంటున్నాడు

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ




సంగారెడ్డి అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

పెండింగ్ లో ఉన్న ఉపకార వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి విద్యార్థులు మంగళవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ, ఉపకార వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు, ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపకార వేతనాలు చెల్లించకపోతే తీవ్రస్థాయిలో ఆందోళనలు చేపడతామని విద్యార్థులు హెచ్చరించారు. ఎన్నిసార్లు స్ట్రైకులు చేసిన బందులు పెట్టిన ఉపకార వేతనాల్లో పెండింగులు పెట్టడం ఏమిటని విద్యార్థులకు మేలు చేయగలరని నష్టం చేసే పరిస్థితిలో తెలంగాణ గవర్నమెంట్ విద్యార్థులను మోసం చేస్తుందని వారు తెలుపడం జరిగినది. వారం రోజులలో మాకు ఏదో ఒకటి తెలుపాలని లేనిచో రాస్తారోకోలు బందులు చేపడతామని విద్యార్థుల ఆందోళనలు ఎలా ఉంటాయో చూపిస్తామని వారు డిమాండ్ చేశారు.

## సీజనల్ వ్యాధుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జన్నారం మండల ప్రతినిధి అక్టోబర్ 28(తెలంగాణ పత్రిక)



సీజనల్ వ్యాధుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జన్నారం ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది కమలాకర్ సూచించారు. జన్నారం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని తపాలాపూర్ గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఇళ్ల పరిసరాలలో నీటి గుంతలు ఉండకుండా ప్రజలు జాగ్రత్త వహించాలన్నారు. బీపీ,షుగర్ వ్యాధులు ఉన్నవారు క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జన్నారం లో రైతులకు అధికారుల సూచనలు



జన్నారం మండల ప్రతినిధి అక్టోబర్ 28(తెలంగాణ పత్రిక)

రైతులు పండించిన ధాన్యం ఉత్పత్తులను అమ్ముకునేందుకు ముందుగా స్లాట్ బుక్ చేసుకోవాలని వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులు సూచించారు. మంగళవారం జన్నారంలోని రైతు వేదికలో రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిసిఐలో పత్తిని అమ్మేందుకు రైతులు రిజిస్టర్ మొబైల్ నెంబర్ తో స్లాట్ బుక్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సంగీత, ఏఈఓలు దివ్య, త్రిసంధ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి సత్యనారాయణ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే నాకు అత్యంత ఆప్తుడు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ మరణం పట్ల సంతాపం ప్రకటించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా హరీష్ రావు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇలాంటి కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని, సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

## వచ్చే నెల 11న జిల్లా స్థాయి యువజనోత్సవాలు...

-జిల్లా యువజన, క్రీడల అధికారి ఎన్.సుధాకర్ రావు.

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 28:

వచ్చే నెల 11వ తేదీన జిల్లా యువజనోత్సవాలు, సైన్స్ మేళను సికింద్రాబాద్‌లోని జింఖానాగ్రౌండ్స్ లో నిర్వహించడం జరుగుతుందని,వివిధ రంగాల్లో జిల్లా స్థాయి పోటీలకు అర్హులైన యువత పేర్లను నమోదు చేసుకోవాలి జిల్లా యువజన, క్రీడల అధికారి ఎన్.సుధాకర్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు..

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం




యాచారం అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక):-

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా మంగళవారం రాచకొండ కమిషనరేట్ యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు.రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీసు డి.సి.పి,మహేశ్వరం,ఇబ్రహీంపట్నం ఏ.సి.పి ఆదేశాల మేరకు యాచారం మండలంలో గత కొన్ని నెలలుగా తరచుగా జరిగే రోడ్డు ప్రమాదాలను నివారించే కార్యక్రంలో బాగంగా నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నారు.ఇప్పటి వరకు 175 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ మీద కేసులు నమోదు చేశారు.170 మందిని కోర్టులో హాజరు పరిచి జరిమానాలు కట్టించి,వారిని కౌన్సిలింగ్ కు పంపించారు.ప్రజలు ప్రమాద నివారణకు సహకరించాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో బాగంగా ఇద్దరు వ్యక్తులకు జడ్జ్ ఒక రోజు ట్రాఫిక్ డ్యూటిని నిర్వహించాలని ఆదేశాల ప్రకారమే నిర్వహించామని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ జెల్లా సాయినాథ్ గౌడ్,పోలీసులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో తెలంగాణ రాష్ట్ర ఓబిసి కన్వీనర్ గరిక సుధాకర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్లో తెలంగాణ రాష్ట్ర ఓబిసి కన్వీనర్ గరక సుధాకర్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది ఈ ప్రచార కార్యక్రమంలో గరిక సుధాకర్ కొండ స్వామి డి దయానంద్.. బండ వినేష్ కొంగల శ్రీధర్ ఏరువా అశోక్ వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రతి గుండెకు చికిత్స,ప్రతి జీవితానికి భరోసా: డాక్టర్ ప్రమోద్ కుమార్

-పాల్గొన్న మెడికవర్ హాస్పిటల్స్ గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కృష్ణ..

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 28:




మెడికవర్ ఆసుపత్రులు, సికింద్రాబాద్,సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ ప్రమోద్ కుమార్ కుచ్చులకంటి విశిష్ట విజయాన్ని గర్వంగా ప్రకటిస్తోంది.గత రెండు దశాబ్దాలుగా 20,000కిపైగా పీటీసీఏ (స్టెంట్) శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించిన ఆయన,అందులో 3,000 మందికి పైగా రోగులను క్రమపద్ధతిలో ఫాలోఅప్ చేసిన అరుదైన రికార్డును నెలకొల్పారు.ఇది ప్రపంచ వ్యాప్తంగా ఒకే వైద్యుని ఆధ్వర్యంలో నిర్వహించిన అతిపెద్ద ఫాలోఅప్ అధ్యయనాల్లో ఒకటిగా గుర్తించబడింది.ఈ విశేష మైలురాయి,డాక్టర్ ప్రమోద్ క్లినికల్ ఖచ్చితత్వం, రోగి భద్రత, మానవతా దృక్పథంతో కూడిన సేవ పట్ల ఆయన అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ప్రతి కేసు ఒక శస్త్రచికిత్స మాత్రమే కాకుండా ఒక రోగి తిరిగి పొందిన ఆశ, ధైర్యం, జీవన ప్రస్థానానికి ప్రతీక. ఆయన విశ్వాసం ప్రకారం,హృదయ చికిత్స సంఖ్యల గురించి కాదు, జీవాలను మార్చడమే లక్ష్యం అన్ని డాక్టర్ ప్రమోద్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రమోద్ కుమార్ కుచ్చులకంటి మాట్లాడుతూ ప్రతి రోగి ఒక విశ్వాసం, ధైర్యం,ఆశ యొక్క కథ. ఆధునిక సాంకేతికత, ప్రపంచస్థాయి క్యాథ్ ల్యాబ్‌లు, మెడికవర్ లోని అంకితభావంతో కూడిన హృదయ వైద్య బృందం సహాయం తో,సమగ్ర ప్రాణరక్షక హృదయ సంరక్షణను అందించేందుకు మేము పూర్తిగా సిద్ధంగా ఉన్నాం.నా లక్ష్యం ఎల్లప్పుడూ ప్రజలు ఆరోగ్యంగా,దీర్ఘకాలం జీవించేందుకు సమయోచిత, ఖచ్చితమైన కరుణతో కూడిన చికిత్సలను అందించడం మా లక్ష్యం తెలియజేశారు. మెడికవర్ హాస్పిటల్స్ గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కృష్ణ మాట్లాడుతూ డాక్టర్ ప్రమోద్ విజయం కేవలం సంఖ్యల మైలురాయిగా కాకుండా,దీర్ఘకాల రోగి సంరక్షణలో అగ్రగామి నిబద్ధతకు నిదర్శనం. ఆయన ఫాలోఅప్ పద్ధతి, శాస్త్రీయ డాక్యుమెంటేషన్,ఆధారిత ఫలితాల పట్ల చూపిన అంకితభావం మెడికవర్ యొక్క అసలైన ఆత్మను ప్రతిబింబిస్తుంది,ఇక్కడ ప్రతి క్లినికల్ విజయం పరిశోధన,దయ,నిష్ఠతో ముడిపడి ఉంటుంది.సికింద్రాబాద్ మెడికవర్‌లో ఆయన సేవలు అందించడం మా గర్వకారణం అన్నారు.ఈ డేటా దీర్ఘకాల ఫాలోఅప్ నివారణాత్మక సంరక్షణ హృదయ ఆరోగ్యాన్ని నిలబెట్టడం లో ఎంత ముఖ్యమో స్పష్టంగా చూపిస్తోంది. గత 20 సంవత్సరాలు గా డాక్టర్ ప్రమోద్ రోగులను నిరంతరంగా పర్యవేక్షించడం ద్వారా జటిలతలను తగ్గించి,ఆరోగ్య ఫలితాలను గణనీయంగా మెరుగుపరచ గలమని నిరూపించారు.ఇది మెడికవర్ యొక్క సమగ్ర నిరంతర సంరక్షణ మోడల్‌కు పూర్తిగా అనుగుణంగా ఉంది తెలియజేస్తూ,అత్యాధునిక ఇమేజింగ్ సిస్టమ్స్, 24/7 హృదయ అత్యవసర సేవలు,నిపుణులైన కార్డియాలజీ బృందంతో,మెడికవర్ ఆసుపత్రులు, సికింద్రాబాద్, సాంకేతికత,నైపుణ్యం, దయను సమన్వయపరచి ఆరోగ్యవంతమైన సమాజాల నిర్మాణంలో విశ్వసనీయ కేంద్రంగా కొనసాగుతోంది,ఒక్కో హృదయ స్పందనతో జీవనాన్ని నిర్మిస్తోంది అన్ని తెలియజేశారు. మెడికవర్ ఆసుపత్రుల గురించి.. మెడికవర్ ఆసుపత్రులు భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆరోగ్య సంరక్షణ నెట్‌వర్క్‌లలోఒకటి.16 నగరాల్లో 24 ఆసుపత్రులతో విస్తరించి,అనేక విభాగాల్లో సమగ్ర వైద్య సేవలను అందిస్తోంది.క్లినికల్ ఎక్సలెన్స్,రోగి భద్రత,ఆధారిత వైద్య పద్ధతులపై దృష్టి సారించిన మెడికవర్, ప్రపంచస్థాయి ఆరోగ్య సేవలను అందరికీ సులభంగా,అందుబాటులోకి తీసుకు రావడంలో కట్టుబడి ఉంది అని తెలియజేశారు..

# మా ఊరి సమస్యలు.. పరిష్కరించండి ఇబ్బందిగా ఉంది

– మిరుదొడ్డి పోలీసులకు వినతి పత్రం అందించిన విద్యార్థులు, గ్రామస్తులు.

దుబ్బాక, అక్టోబర్28(తెలంగాణ పత్రిక):



మిరుదొడ్డి మండలం అందే గ్రామంలో ఉన్న సమస్యలను, మిరుదొడ్డి స్థానిక ఎస్ఐకి పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా గ్రామాలలో ఉన్న సమస్యలను తెలియజేయాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ ప్రెస్ మీట్ ద్వారా తెలుసుకొని అందే గ్రామస్తులు వారి సమస్యలపై మిరుదొడ్డి పోలీస్ స్టేషన్ వెళ్లి వినతిపత్రం అందించారు. గ్రామస్తులు మాట్లాడుతూ అందె గ్రామానికి మూడు వైపులా రోడ్లు ఉంటే, మూడు రోడ్లు గుంతల మయంగా ఉండడముతో విద్యార్థులు, రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. ఈ మారుమూల గ్రామానికి బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అనేక రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నామని తెలియజేశారు. మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్, కళాశాల విద్యార్థిని విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. గ్రామంలోని పాఠశాలలో, దేవాలయాల వద్ద మద్యాన్ని సేవించి అపరిశుభ్రత సపవిత్రం చేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు సరైన సమయంలో యూరియా అందక వానకాలం పంటలు సరైనా దిగుబడి రాక నష్టం వాటిల్లింది. కనీసం యాసంగి పంటలకు అయినా సరైన సమయనికి యూరియా ఇతర వ్యవసాయ పనిముట్లు అందించి, రైతులకు న్యాయం చేసే విధంగా వాటికి సంబంధించిన అధికారులకు మీ ద్వారా తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారాల రాజకుమార్ కన్వీనర్, జేఏసీ సభ్యులు ప్రవీణ్, సత్యం లింగం, కుమార్, యాదగిరి, ప్రవీణ్, శంకర్, అఖిల్, పరశు రాములు, పోచయ్య, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీరు, డ్రైనేజ్ సమస్యలపై ఎండి కె.అశోక్ రెడ్డితో సమీక్ష సమావేశం

శేరిలింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక అక్టోబర్ 28.





శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్ నగర్ లోని (హెచ్ఎండబ్ల్యూఎస్). ఎస్ బి సర్కిల్ -4 ఆఫీస్ లో ఎండి కే.అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ సమక్షంలో త్రాగునీటి, డ్రైనేజీ సమస్యలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.డివిజన్ లో డ్రైనేజి సమస్య దాదాపుగా పరిష్కరించామని, కొన్ని కాలనీల్లో, బస్తీల్లో అరకొరగా డ్రైనేజీ సమస్య ఉందని ప్రజల నుండి అనేక ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. పైపులు పగిలిపోయినా, ఇతర సమస్యలు తలెత్తినా వాటిని సకాలంలో మరమ్మత్తు చేయాలని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థను సరిగ్గా డిజైన్ చేయడం, సరైన వాలు మరియు పైపుల వ్యాసం ఉండేలా చూసుకోవాలని సూచించారు. అలాగే డ్రైనేజీ పైప్లైన్ త్రాగునీటి పైప్లైన్ లో కలవకుండా క్రమ పద్ధతిగా వేసినట్లయితే నీటి కాలుష్య సమస్యలు తగ్గుతాయాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో ( హెచ్ ఎం డబ్ల్యు ఎస్). ఎస్ బి డైరెక్టర్ ఆపరేషన్స్ పీవీ శ్రీధర్, సీజీఎం నారాయణ, జిఎం కృష్ణ, జిఎం హరిశంకర్, జిఎం శ్రీనివాస్ రెడ్డి, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హామీద్ పటేల్, అల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్ని శ్రీనివాస్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, బాలింగ్ గౌతమ్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ సందీప్ కుమార్ మరియు తదితర డివిజన్ల డిజీఎం లు, మేనేజర్ లు తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుని గా గాండ్ల సత్యనారాయణ

లక్షెట్టిపేట,అక్టోబర్28, తెలంగాణ పత్రిక :

బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నుకున్న గాండ్ల సత్యనారాయణను జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కక్షిదారులకు సేవలందించే క్రమంలో బార్ అసోసియేషన్ మార్గదర్శకంగా ఉండాలన్నారు. పెండింగ్ కేసులను వీలైనంత మేరకు న్యాయవాదులు రాజీ మార్గం ద్వారా పరిష్కారమయ్యేలా కృషి చేయాలని సూచించారు. కాగా, గత బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కొమిరెడ్డి సత్తన్న కు, గాండ్ల సత్యనారాయణ కు సమాన ఓట్లు పోల్ కావడంతో నిబంధనల మేరకు ఆరు నెలల చొప్పున పదవీ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. దాంట్లో భాగంగానే గాండ్ల సత్యనారాయణ అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేశారని తెలిపారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సత్యనారాయణ తనకు సహకరించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ ఆదర్శంగా ఉండేలా తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ అజయ్ కుమార్, మాజీ అధ్యక్షులు కొమిరెడ్డి సత్తన్న, ఎలక్షన్ కమిషనర్ గోవిందరావు, ఏజీపీ బి సంతోష్, వైస్ ప్రెసిడెంట్ నలినీకాంత్, జనరల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఎన్ సత్య గౌడ్, సీనియర్ న్యాయవాదులు రాజేశ్వరరావు, భూమారెడ్డి, సురేందర్, శ్రీధర్, కిరణ్ కుమార్, రవీందర్, రవికుమార్, జి పద్మ, రహమతుల్లా, రాజేశ్వర్, సదాశివ్, శివశంకర్, గణేష్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



# పేదలకు పైసా ఖర్చు లేకుండా సర్కార్ వైద్యం



- కార్పొరేట్ స్థాయిలో సేవలు
-ప్రభుత్వ ఆస్పత్రుల వైపు ప్రజల విశ్వాసం పెరుగుతోంది ు సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 28 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి కార్పొరేట్ హాస్పిటల్‌లకు దీటుగా నాణ్యమైన వైద్యసేవలను అందిస్తున్నదని సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ తెలిపారు. పేద ప్రజలకు పైసా ఖర్చు లేకుండా ఖరీదైన శస్త్రచికిత్సలు నిర్వహించడం ద్వారా ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో విశ్వాసం మరింతగా పెరిగిందని ఆయన పేర్కొన్నారు. “సేవలకు 24 గంటలు అందుబాటులో ఉంటాను” అని డా. శ్రీధర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ వైద్య బృందం కృషితో ప్రస్తుతం జిల్లా ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని వివరించారు. ఒకప్పుడు ప్రజలు “సర్కార్ దవాఖానకు నేను రాను బిడ్డో” అనేవారని, కానీ ఇప్పుడు ప్రజలే “పోదాం బిడ్డో సర్కార్ దవాఖానకు” అంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మునుపటి కాలంలో వైద్యం కోసం పేదలు తమ ఆస్తులు అమ్ముకునే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు అదే ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా, నాణ్యమైన చికిత్స పొందుతున్నారని తెలిపారు. మాతా–శిశు విభాగంలో ప్రతిరోజూ తల్లుల నవ్వులు, పసిపాపల కిలకిలలు ప్రభుత్వ హాస్పత్రిని కళకళలాడిస్తున్నాయని అన్నారు. టెలంగాణ ప్రభుత్వ సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ దవాఖానల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని ఆయన వివరించారు.



అధునాతన సదుపాయాలు, ఆధునిక పరికరాలు, ఐసీయూ విభాగాల అభివృద్ధి, అదనపు భవనాల నిర్మాణం, పడకల సంఖ్య పెంపు వంటి పలు కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. జిల్లా వైద్యశాలల్లో నవజాత శిశువుల సంరక్షణ కోసం ప్రత్యేక యూనిట్లు ఏర్పాటు చేసి, పిల్లల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నదన్నారు. “ప్రభుత్వ వైద్యసేవలు కార్పొరేట్ స్థాయిలో అందిస్తూ ు పేదలకు అండగా నిలుస్తున్నాయి,” అని సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ పేర్కొన్నారు. జిల్లా ఆసుపత్రి, పెద్దపల్లి వెంకటరావుపల్లి గ్రామం, జూలపల్లి మండలం, పెద్దపల్లి జిల్లాకు చెందిన లావణ్య భర్త భువనేశ్వర్ బిపి ఎక్కువగా ఉండడంతో 06.10.2025న మాతా–శిశు ఆరోగ్య కేంద్రం, పెద్దపల్లిలో చేరారు. బిపి నియంత్రణలోకి రాకపోవడంతో 07.10.2025న అత్యవసరంగా సర్జరీ చేయబడింది. బాబు 1.3 కిలోల బరువుతో జన్మించగా, శ్వాస సమస్యల కారణంగా లో సీ పీ ఏ పీ యంత్రం ద్వారా రెండు రోజుల పాటు కృత్రిమ శ్వాస అందించబడింది. తరువాత నాసల్



ప్రాంగ్ ద్వారా మరికొన్ని రోజులు శ్వాస అందించారు. బాబు పూర్తిగా కోలుకొని స్వయంగా శ్వాస తీసుకోవడం ప్రారంభించాడు.తల్లి పాలను తీసి స్పూన్ ఫీడింగ్ ద్వారా బిడ్డకు ఇచ్చారు. తర్వాత తల్లికి కంగారు మదర్ కేర్ శిక్షణ ఇచ్చి, ఆ పద్ధతిలో బిడ్డను సంరక్షించడానికి అవసరమైన సూచనలు అందించారు. ఈ సమయంలో బాబు బరువు 1.512 కిలోలకు పెరిగింది.తల్లి, బిడ్డ ఆరోగ్యం పూర్తిగా మెరుగుపడిన తరువాత, ఈ రోజు ఎస్ ఎన్ సీ యూ విభాగం నుండి డిశ్చార్జ్ చేయబడిందని సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ తెలిపారు.ఈ సందర్భంగా ఎన్ సీ యూ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, సపోర్టింగ్ స్టాఫ్ అందరినీ ఆయన అభినందించారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు సహకారంతో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటైన ఎన్ సీ యూ ద్వారా ఇప్పటివరకు 300కి పైగా నవజాత శిశువులకు చికిత్స అందించామని పేర్కొన్నారు.జిల్లా ప్రజలు ఈ విధమైన నాణ్యమైన వైద్య సేవలు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నందున తప్పక వినియోగించుకోవాలని సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ ప్రజలను కోరారు.

# కోటి దీపాలతో ప్రకాశిస్తున్నకైలాస్ హిల్స్...

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 28:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్‌లో కైలాస్ హిల్స్ లో నిర్వహిస్తున్న కోటి దీపోత్సవం కోటి దీపాల కాంతులతో ప్రకాశిస్తుంది. కార్తీక మాసంలో శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ఈ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాది మంది భక్తులు తరలివచ్చి కోటి దీపాల కాంతులతో నిండిన ప్రాంగణాన్ని చూసి మంత్ర ముగ్ధులఉంటున్నారు. ఉదయం మహా రుద్ర హోమం, సుదర్శన హోమం, సంతాన పాశుపత హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించగా, సాయంత్రం వేళల్లో ప్రత్యేక కళ్యాణ




మహోత్సవాలు భక్తులను ఆకట్టుకున్నాయి. మంగళవారం శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం నేత్రపర్వంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద, మాజీ ఎమ్మెల్యేలు కూన శ్రీశైలం గౌడ్, మైనంపల్లి హన్మంత్ రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి, బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ, పవిత్రమైన కార్తీక మాసంలో కోటి దీపోత్సవం నిర్వహించడం అభినందనీయం అన్నారు. దీపం వెలిగించడం పుణ్యప్రదమని, దీపంతో సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో నకులేశ్వరి సిద్ధిపీఠం ఫౌండర్ – చైర్మన్ తిరునగిరి నరేంద్ర ఆచార్యులు, ప్రెసిడెంట్ కజ్జపు అఖిలేశ్వర శాస్త్రి, జాయింట్ సెక్రటరీ చాతం లలిత్ రాజ్, పర్యవేక్షణ అధికారులు వీరేంద్ర స్వామి, గంట శివారెడ్డితో పాటు అర్చకులు పాల్గొన్నారు.

# ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్” జాతీయ సమైక్యతకు ప్రతీక -జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

-సర్దార్ వల్లభాయ్ పటేల్ భావితరాలకు స్ఫూర్తిదాయకం
-సర్దార్ ఏ 150 యూనిటీ మార్చ్ పోస్టర్ విడుదల చేసిన కలెక్టర్.

సంగారెడ్డి అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా సంగారెడ్డిలో నిర్వహించబోయే “మేరా యువభారత్” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్ లో సర్దార్ ఏ 150 యూనిటీ మార్చ్ పోస్టర్ను విడుదల చేశారు .ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడారు ... దేశసమైక్యతకోసం పోరాడిన మహనీయుడు, ఉక్కుమనిషి వల్లభాయ్ పటేల్ ఆశయసాధన మనందరి లక్ష్యం అని , భారతదేశాన్ని ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ గా తీర్చిదిద్దడంలో ప్రతి పౌరుడు తన వంతు సాయం చేయాలని పిలుపునిచ్చారు. దేశం ముందు , ఆ తర్వాతే ఏదైనా అనే ఆలోచనతో యువత ముందుకు రావాలని అన్నారు. సంగారెడ్డి జిల్లా పరిధిలోని అన్ని కళాశాలల్లో ఉపన్యాసాలు, వ్యాసరచన, రంగోలి వంటి పోటీలు నిర్వహించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్, ఎన్సిసి, పోలీస్, విద్య, వైద్య తదితర ప్రభుత్వ శాఖలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం



కావాలని కోరారు. అంతకుముందు సంగారెడ్డి జిల్లా యువజన సంక్షేమ శాఖ కార్యాలయములో – అక్టోబర్ 31 తేదీ నుండి నవంబర్ 25 వ తేదీ వరకు నిర్వహించబోయే సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలపై ఉమ్మడి మెదక్ జిల్లా మేరా యువభారత్ అధికారి రంజిత్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగాఆయన మాట్లాడుతూ ... దేశసమైక్యతకోసం పోరాడిన మహనీయుడు, ఉక్కుమనిషి వల్లభాయ్ పటేల్ ఆశయసాధన మనందరి లక్ష్యంగా ఆయన 150వ జయంతని అధికారికంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని , ఏక్ భారత్ – ఆత్మనిర్భర్ భారత్సన పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని అన్నారు . – ఇందులో భాగంగా ఏక్తా ర్యాలీ (సర్దార్ఏ150 యూనిటీ మార్చ్ పేరుతో పాదయాత్ర , కలిసి నడుద్దాం..



విజయవంతంచేద్దాం, – ఈ ఏక్తా ర్యాలీ కార్యక్రమం లో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు . నిర్వహించబోయే కార్యక్రమాలు ఈనెల 31 న సర్దార్ పటేల్ విగ్రహాలకు నివాళులు, – కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా లోని ఐ. బి గెస్ట్ హౌస్ నుండి నుంచి పోతరెడ్డి చౌరస్తా, వరకు ఎక్త మార్చ్ , – కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో ఈ ఎకతా మార్చ్ నిర్వహిస్తున్నారు. – అక్టోబర్ 31 నుంచి నవంబర్ 25 వరకు ఈ ఎక్తా యాత్రలు నిర్వహించబోతున్నామని తెలిపారు . సంగారెడ్డి లో నిర్వహించబోయే మేరా యువ భారత్ ఎక్తా ర్యాలీ లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు . ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడాల అధికారి కశిం బేగ్, జిల్లా కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్, ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్లు రాజు గౌడ్, పాపయ్య, నాయకులు పాల్గొన్నారు.

## మొంధా తూపాన్ దృష్ట్యా తగు జాగ్రత్తలు అవసరం. ఆర్డీఓ



నూతనకల్, అక్టోబర్ 28,(తెలంగాణ పత్రిక)

నూతనకల్ మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ఇందిరమ్మ ఇండ్లను రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) తహసీల్దార్ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కార్యక్రమం సజావుగా సాగుతున్న విధానాన్ని ఆయన సమీక్షించారు. పరిశీలన సందర్భంగా ఆర్డీవో సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. మొంథా తుఫాను ప్రభావం నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆర్డీవో సూచించారు. గిడ్డంగుల వద్ద నీటి నిల్వలు లేకుండా చూడడం, ధాన్యం తడవకుండా తగిన కవర్లు, టార్పాలిన్‌లు ఏర్పాటు చేయడం, వాతావరణ పరిస్థితులపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.రైతుల నుండి ధాన్యం స్వీకరణ, ధాన్యం నిల్వలు , తూకం, ధాన్య నాణ్యత పరీక్ష, తేమ శాతం వంటి అంశాలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అలాగే రైతులకు సమయానికి చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## “అకాల వర్షంతో తడిసిన ధాన్యం... రైతన్నకు నష్టం!

సదాశివనగర్, అక్టోబర్28(తెలంగాణ పత్రిక):



రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట అకాల వర్షాలకు నీటిపాలు అయ్యింది.సదాశివనగర్ మండల పరిధిలో వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ధాన్యం ఆరబోశారు.మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి కొనుగోలు కేంద్రలో ఆరబోసిన ధాన్యం పూర్తిగా నీటిపాలు అయ్యింది.ఆరు నెలలు కంటికి రెప్పలా కాపాడుకున్న పంట ఒక్కసారిగా నీటిపాలు కావడంతో రైతులు కన్నీరు మున్నీరవు తున్నారు. అధికారులు, నిర్వాహకులు సరిపడా టార్పాలిన్ అందివ్వలన్నారు .కొనుగోలు వేగవంతం చేసి అకాల వర్షాల నుండి తమ ధాన్యాన్ని కాపాడాలని వేడుకుంటున్నారు.

## శ్రీనన్న పుట్టినరోజు శుభాకాంక్షలు

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం, రాష్ట్ర సమాచార, రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి పుట్టినరోజు సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేశారు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి మరియు కరాటే వేణు. మంత్రి ప్రజా సేవలో ఎల్లప్పుడూ అగ్రగామిగా నిలుస్తున్నారని , ఆయన్ని ఆరోగ్యంగా, దీర్ఘాయు ష్మంతునిగా ఉండి మరెన్నో ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

## కార్తీకమాస పూజల లో పాల్గొన్న జంపన, పాండు యాదవ్..



సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 28:



కార్తీకమాసం పురస్కరించుకుని కంటోన్మెంట్ ఆరో వార్డు పరిధిలోని సీతారాంపురం శివపంచాయతన హనుమాన్ ఆలయంలో ఆకాశదీపం వెలిగించి అనంతరం ఆలయంలో పూజలు నిర్వహించారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్,బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్ హాజరై ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్తీక మాసంలో ఆకాశదీపం ఎంతో విశేషమైందని జంపన ప్రతాప్,పాండు యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యావతి,ఆలయ కమిటీ అధ్యక్షులు సాయిబాబా యాదవ్,విజయ్ కుమార్, మనోహర్,శ్రీకాంత్ రెడ్డి,ప్రకాష్ స్థానిక భక్తులు,కాలనీ వాసులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## మొండిబకాయలు ఉండకుండా అందరం కలిసికట్టుగా కృషి చేయాలి

-డిపిఎం శంకర్



నర్సంపేట/దుగ్గొండి అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక

మందపల్లి టీజీబీ సీబీర్ మీటింగ్‌లో డీపీఎం శంకర్ , ఏపీఎం పాల్గొని, బ్యాంకు మేనేజర్ వి.వో.లకు ఆఫీస్ నుండి పూర్తి సపోర్ట్ అందిస్తామని హామీ ఇచ్చారు. మందపల్లి బ్యాంకును మార్చి నాటికి ఎన్ పి ఏ నుండి పూర్తిగా బయటపడేలా అందరం కలసి కట్టుగా కృషి చేయాలని, ఈ లక్ష్యం సాధించేందుకు మా పూర్తి మద్దతు ఉంటుందని డీపీఎం తెలిపారు. అదనంగా, బిల్ పేమెంట్స్ సంబంధిత సమస్యలపై కూడా ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించారు: బిల్ పేమెంట్స్‌లో ఆలస్యాలు లేకుండా తక్షణమే క్లియర్ చేయాలి. వెండర్లు, సరఫరాదారులకు సమయానికి చెల్లింపులు జరిగేలా ప్రత్యేక టీమ్ పర్యవేక్షణలో ఉంచాలి. బిల్ పేమెంట్స్ ఆలస్యం వల్ల ఎన్ పి ఏ ప్రమాదం పెరగకుండా పూర్తి నియంత్రణ తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రమేష్, బ్యాంక్ సిబ్బంది, వివోలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవో ని కలిసిన ఎక్స్ సర్పంచ్ మాదాసు రవి



నర్సంపేట అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నూతన ఎంపీడీఓగా సోమవారం బాధ్యతలను చేపట్టిన యాసం లావణ్య ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ నెక్కొండ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మాదాసు రవి మాట్లాడుతూ గ్రామంలో గత 20 నెలలుగా ప్రజలు పడుతున్న ఇబ్బందులు పారిశుద్ధ్య నిర్వహణలో ఇబ్బందులు సిబ్బందికి కనీస వేతనాలు లేక ఇబ్బంది పడుతున్న విషయాలు కనీసం ట్రాక్టర్లకు డిజిల్ లేక గ్రామంలో తిరగలేక ఎక్కడ చెత్త అక్కడే పరిపాలించే వ్యవస్థ సరిగలేక ప్రజలు పడుతున్న ఇబ్బందులు పలు అంశాలపై మేడం దృష్టికి మాట్లాడం జరిగింది మీ యొక్క రాకతోనైనా మండలంలో కొంతైనా పారిశుద్ధ పనులు కావచ్చు గ్రామపంచాయతీ ఆర్థిక వ్యవస్థ కావచ్చు కొంత మెరుగుపడుతుందని ఆశిస్తున్నాము అని మాట్లాడడం జరిగినది యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండల కార్యదర్శి సింగారపు గీతా బాస్కర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చార్ల సుధీర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ దొమ్మటి పురుషోత్తం గొట్లకొండ మాలోతు వెంకన్న అడ్వకేట్ మాలోతు శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు బానోతు నరేష్ మాలోత్ వెంకన్న తదితరులు

## యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి గీతాంజలి



అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక

భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలు నిజామాబాద్ పట్టణంలో 25,26,27 తేదీల్లో ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ మహాసభల్లో లక్షిట్టిపేట పట్టణానికి చెందిన గీతాంజలి యొక్క విద్యార్థి ఉద్యమాలను గుర్తించి తన సేవలో రాష్ట్రవ్యాప్తంగా ఉపయోగించుకోవాలని ఉద్దేశంతో రాష్ట్ర సహాయ కార్యదర్శి నియమించారు. నియామకం అనంతరం గీతాంజలి మాట్లాడుతూ తనకు ఈ అవకాశం ఇచ్చిన కేంద్ర మరియు రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు రానున్న రోజుల్లో విద్యార్థులు ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తూ సంఘ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు.

# ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

-వందలాది మందితో బైక్ ర్యాలీ, రూగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం.

మణుగూరు అక్టోబర్ 28, తెలంగాణ పత్రిక

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఉదయం మణుగూరు పట్టణంలో అంగరంగ వైభవంగా జరిగాయి. మొదటగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రజాభవన్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా భారీ కేక్ ను కట్ చేసి కార్యకర్తలు నాయకులకు శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం మణుగూరు పట్టణం లో వందలాది మంది కార్యకర్తలు అభిమానులకు ద్వారా భారీ ఎత్తున బైక్ ర్యాలీ



నిర్వహించారు. ఈ నేపథ్యంలో 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వెంట మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్,



పట్టణ అధ్యక్షులు శివ సైదులు, మహిళ అధ్యక్షురాలు సౌజన్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాండ్ల సురేష్, పార్టీ కార్యకర్తలు నాయకులు మంత్రి పొంగులేటి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక

రాచకొండ కమీషనర్ ఆదేశాల ప్రకారం మంగళవారం ఉప్పల్ లోని ఆరోరా పీజీ కాలేజీ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ రామంతాపూర్ విద్యార్థుల తో కలిసి మల్కాజ్గిరి డివిజన్ ఏసీపీ ఎస్ చక్రపాణి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్స్ సిబ్బంది కలిసి ఆరోరా కాలేజీ నుండిగవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ వరకు ఫుట్ ర్యాలీ నిర్వహించి పాలిటెక్నిక్ కాలేజీ గ్రౌండ్ నందు సమావేశం ఏర్పాటు చేసి పోలీస్ లు దేశం కోసం తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశ సేవలో అమరులైన పోలీసులను



సంస్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రోజు వారి జీవితంలో ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడటం కోసం వారు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమం కు మల్కాజ్గిరి ఏసీపీ ఎస్ చక్రపాణి ఉప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. భాస్కర్ మేడిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్



గోవిందా రెడ్డి మౌలాలి సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదులు ఉప్పల్ డి ఐ వై రామలింగారెడ్డి ఎస్ ఐ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి కృషి విజ్ఞాన కేంద్రాల పాత్ర కీలకం

-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక

కొత్తగూడెం : రైతు సంక్షేమానికి కృషి విజ్ఞాన కేంద్రాల పాత్ర కీలకం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం లోని కృషి విజ్ఞాన కేంద్రం ను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఆయన కేంద్రంలో చేపడుతున్న నూతన వ్యవసాయ సాంకేతిక పద్ధతులు, భూసార పరీక్షా కేంద్రం కార్యకలాపాలు, సమగ్ర వ్యవసాయ నమూనా యూనిట్లను సమీక్షించారు. కేంద్రంలోని పరిశోధన, శిక్షణా కార్యక్రమాలు, రైతు అవగాహన కార్యక్రమాలపై శాస్త్రవేత్తలతో చర్చించి, రైతు సంక్షేమానికి కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు.ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ టి. భరత్ జిల్లా వ్యాప్తంగా రైతులకు అందిస్తున్న సాంకేతిక మార్గదర్శకత, పంటల విస్తరణ కార్యక్రమాలు, వివిధ ప్రభుత్వ పథకాల అనుసంధానం, మరియు శిక్షణా కార్యక్రమాలపై కలెక్టర్ కి సమగ్రంగా వివరించారు.



అనంతరం గిరిజన ఉపాధి పథకం కింద కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇల్లందు మండలంలోని పోపెల్లి గ్రామానికి చెందిన రైతులతో ముచ్చటించి, పట్టుపురుగుల పెంపకం, విప్పపువ్వు సాగు, సమగ్ర వ్యవసాయం పద్ధతులు వంటి ఆధునిక వ్యవసాయ విధానాలపై వారికి అవగాహన కల్పించారు. రైతులు ఆధునిక పద్ధతులను అవలంబిస్తే పంటల దిగుబడి పెరుగుతుందని, ఆదాయం కూడా పెరుగుతుందని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..కృషి విజ్ఞాన కేంద్రాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. రైతులకు శాస్త్రీయ అవగాహన, సాంకేతిక సహాయం, మరియు సమగ్ర వ్యవసాయ పద్ధతుల ప్రచారం ద్వారా రైతు ఆదాయాన్ని పెంచడంలో ఈ కేంద్రాల పాత్ర అత్యంత ప్రాముఖ్యమైనది అని పేర్కొన్నారు.తరువాత కలెక్టర్ కృషి విజ్ఞాన కేంద్రంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులు, భవిష్యత్ ప్రణాళికలు, విత్తనోత్పత్తి క్షేత్రాలు, మరియు రైతు మద్దతు సేవలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన భూసార పరిశీలన సదుపాయాలు విస్తరించాలి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పంట రకాలను అభివృద్ధి చేయాలి, మరియు రైతులకు సాంకేతికత చేరే విధంగా డిజిటల్ అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.అనంతరం కలెక్టర్ చేతులమీదుగా గిరిజన రైతులకు తార్పాలిన్లు మరియు వ్యవసాయ ఉపయోగ సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమం లో శాస్త్రవేతలు డాక్టర్. హేమ శరత్ చంద్ర మరియు డాక్టర్ బి. శివ, రైతులు సంబధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిన్నింగ్ మిల్ అంతర్రాష్ట్ర చెక్పోస్ట్ ను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ విక్టర్

కామారెడ్డి, అక్టోబర్ 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

జిన్నింగ్ మిల్లు, అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన కామారెడ్డిజిల్లా అదనపు కలెక్టర్ వి విక్టర్ మంగళవారం కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ వి విక్టర్ మద్నూర్ మండలంలో అంతరాష్ట్ర సరిహద్దు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. తెలంగాణ రాష్ట్రం లో వరి కోనుగోలు కేంద్రాలు కొనసాగుతున్నాయి. సన్న వడ్లకు 500 బోనస్ ను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నందున ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణ రాష్ట్రం లోకి సన్న వడ్లు రాకుండా రాష్ట్ర



సరిహద్దు వద్ద చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదే విధంగా పత్తి పంటను మార్కెట్ కు వస్తున్నందున దానికి సంబంధించిన జిన్నింగ్ మిల్లు ను పరిశీలించారు. మిల్లులో తీసుకుంటున్న జాగ్రత్తలు ఏర్పాట్లను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ కార్యదర్శిని ఆదేశించారు. అదనపు కలెక్టర్ గారి వెంట తహసీల్దార్ ఎం డి ముజీబ్, సివిల్ సప్లై నాయబ్ తహసిల్దార్ ఖలీద్, రెవెన్యూ, పోలీస్, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వా న్

కామారెడ్డి, అక్టోబర్ 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా రామారెడ్డి తహసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా భూ భారతి రెవెన్యూ సదస్సులలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే, ఎస్ ఐ ఆర్ఎన్నికల నిబంధనల మేరకు శనివారం లోగా సమయానికి పూర్తిచేయాలని, ఎటువంటి లోపాలు లేకుండా నిబంధనల ప్రకారం క్రమబద్ధంగా నిర్వహించాలంని సూచించారు. ఎస్.ఐ.ఆర్ అమలు కోసం చేపడుతున్న కసరత్తు గురించి మండలాల వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. 2002 ఓటరు జాబితాలో 2025 ఓటరు జాబితాను జాగ్రత్తగా సరిచూసుకుని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్ణీత నమూనాలో వివరాలు రూపొందించాలని, తప్పిదాలకు తావు లేకుండా మ్యాపింగ్ పూర్తి చేయాలని అన్నారు. బీ ఎల్ ఓ సూపర్వైజర్లు ఒక్కో పోలింగ్ స్టేషన్ వారీగా బీ ఎల్ ఓలతో స్వీయ పర్యవేక్షణలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా జరిపించాలని



అన్నారు. ఇందులో డిఆర్ఓ మదన్ మోహన్, తహసిల్దార్ ఉమలత,రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు

-నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

-నిషేధిత గంజాయిని రవాణా చేసే వారిపైనే కాదు,గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలి

- "చైతన్యం-డ్రగ్స్ పై యుద్ధం" కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ రవాణాను అరికట్టడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలి

-జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తమ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.నిషేధిత గంజాయి అక్రమరవాణా,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ నిషేధిత గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు.చైతన్యం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్),వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# త్వరలో నర్సాపూర్ ఎకో పార్క్ కాటేజీలు ప్రారంభం కలెక్టర్

నర్సాపూర్ ప్రతినిధి.. అక్టోబర్ 28తెలంగాణ దినపత్రిక

కాటేజీలు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ, గారి చేతుల మీదుగా త్వరలో ప్రారంభోత్సవానికి అటవీ శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను మంగళవారం కలెక్టర్ డీఎఫ్ఓ జోజి అటవీ శాఖ సిబ్బందితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ ఎకో పార్క్ కాటేజీలు సాధ్యమైనంత త్వరగా యాత్రికులకు అందుబాటులోకి తీసుకు రావడానికి అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు నర్సాపూర్ ఎకో పార్కో యాత్రికుల సౌకర్యార్థం సుమారు 42 కాటేజీలు పి.పి.పి మోడ్ లో అటవీ శాఖ మరియు ప్రైవేట్ యాజమాన్య సహకారంతో నిర్మాణాలు పూర్తిచేసుకుని త్వరలో ప్రారంభించుకుని యాత్రికులకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. నర్సాపూర్ ఎకో పార్క్ ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటుందని, చూడ చక్కని ప్రాంతంగా వెలసిల్లుతూ యాత్రికుల మదిని కట్టిపడేస్తుందని ఆయన అన్నారు. ఎంతోమంది ప్రకృతి ప్రేమికులు, యాత్రికులు సెలవు దినాల్లో నర్సాపూర్ ఎకోపార్క్ సందర్శించి ఆహ్లాదకరమైన వాతావరణంలో కుటుంబ సభ్యులతో ఆ రోజంతా సంతోష దాయకంగా గడుపుతారని మరింత



సౌకర్యాలు యాత్రికులకు కల్పించాలని ఉద్దేశంతో కాటేజీ నిర్మాణాలు ప్రభుత్వం చేపట్టిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ జోజి, ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ అటవీ శాఖ అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజాబాట కార్యక్రమం ఎలక్ట్రికల్ విభాగం పర్యటన







మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజాబాట కార్యక్రమం లో భాగంగా మంగళవారం ఎలక్ట్రికల్ విభాగం ఆధ్వర్యంలో ఐఐసిటి కాలనీ వెంకటరమణ కాలనీ ప్రాంతాలలో పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో ఎలక్ట్రికల్ అధికారులు డీఈ లింగమయ్య ఏఈ సత్యనారాయణ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రావు ఎస్.ఎల్.ఐ. లక్ష్మణ్ బాబు పాల్గొన్నారు. వారితో పాటు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి కూడా హాజరయ్యారు ఈ సందర్భంగా కాలనీ వాసులు లో వోల్టేజ్ సమస్యలను వివరించగా, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తుంగతుర్తి రవి అధికారులను కోరారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడటం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు కాలనీల్లో నెలకొన్న లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని తక్షణ చర్యలు తీసుకోవాలని తుంగతుర్తి రవి అన్నారు,వెంటనే డీఈ లింగమయ్య స్పందిస్తూ త్వరలోనే కొత్త ట్రాన్స్ఫార్మర్లకు బడ్జెట్ పెట్టి రెండు నెలలలోపు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు అలాగే వినియోగ దారులు అందరు సకాలంలో బకాయిలు చెల్లించి అధికారులకు సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమం లో లైన్ మెన్లు, ఏఎల్ఎం లు, జెఎల్ఎంలు, యాసారం నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# యువతలో అవగాహనకు గుండాల పోలీసుల డ్రగ్స్ ఫ్రీ రన్

-ప్రభుత్వ నిషేదిత గంజాయి వంటి మత్తు పదార్ధాల వలన కలిగే అనర్థాలను గురించి విద్యార్థులు, యువత అవగాహన కలిగి ఉండాలి.

-గుండాల సి. ఐ. రవీందర్.

గుండాలు అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక).

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పిలుపు మేరకు నవంబర్ 15వ తేదీ వరకు జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైతన్యం-డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా గుండాల పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులు, యువత తో గుండాల నందు "2కే రన్" నిర్వహించమనీ, ప్రభుత్వ నిషేదిత గంజాయి వంటి మత్తు పదార్ధాల బారిన పడకుండా యువతకు అవగాహన కల్పించడంలో భాగంగానే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని గుండాల సి. ఐ. రవీందర్ తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులు చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి సహకరించాలని కోరారు.గంజాయి అక్రమ రవాణా చేసే వారి సమాచారం అందించి భాద్యత గల పౌరులుగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని అన్నారు.మత్తుకు బానిసలై యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని తెలిపారు.ఎవరైనా నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ గానీ,విక్రయిస్తూ గానీ, సేవిస్తూ గానీ పట్టుబడితే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని,అవసరమైతే ఉన్నతాధికారుల అదేశాలతో పీడి యాక్టులను కూడా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ



కార్యక్రమం లో గుండాల యస్. ఐ. సైదా రవూఫ్, ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది లు పాల్గొన్నారు.

## శ్రీనన్న పుట్టినరోజు వేడుకల్లో హర్షాతిరేకం




(తెలంగాణ పత్రిక అక్టోబర్ 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు నాయకులు తమ్మల్ల ఉపేందర్, మొగిలిచర్ల సైదులు, ఎన్నిగళ్ళ నాగేశ్వరరావు, భాను. ఈ సందర్భంగా వారు ఉపేందర్ రెడ్డి ప్రజా సేవలో ఎల్లప్పుడూ అగ్రగామిగా ఉండాలని, ఆయన్ని ఆరోగ్యంగా, దీర్ఘాయుష్మంతునిగా దేవుడు దీవించాలని ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశమైన షబ్బీర్ అలీ



కామారెడ్డి ,అక్టోబర్ 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

హైదరాబాదులోని గోల్కొండ హెూటల్ లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై తెలంగాణ కాంగ్రెస్ మైనారిటీ ముఖ్యనేతలతో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మంత్రులు పొన్నం ప్రభాకర్ , వివేక్ , ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాధన్ , కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ , కార్పొరేషన్ చైర్మన్లు ఇతర ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ

## ఆలేరు లైట్ మోటార్స్ వెహికల్స్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడిగా రామచందర్

ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన ఆలేరు లైట్ మోటార్ వెహికల్స్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా ముత్యం రామచందర్, ఉపాధ్యక్షులుగా అశోక్, గౌరవ అధ్యక్షులుగా రాజు, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్, కోశాధికారి రాము, కచార కార్యదర్శి ప్రదీప్, సంచాలగుడు సతీష్, మంగళవారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మక్బూల్ ,రాజు, ఎల్లేష్ ,కిషోర్, నాగరాజు ,రామచంద్ర రెడ్డి ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో విద్యారంగం పూర్తిగా విఫలమైంది.

-ఏబీవీపీ జిల్లా కన్వీనర్ జూపల్లి దీపిక.

ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షల మంది బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు స్కాలర్షిప్లపై ఆధారపడి చదువుకుంటున్నారని తెలంగాణలో విద్యారంగం అనేది పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందని ప్రభుత్వానికి ఫ్యాన్సీ సోలు మందు టెండర్లు పెట్టడానికి డబ్బులు ఉంటాయి కానీ విద్యార్థులకు స్కాలర్షిప్ విడుదల చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ జూపల్లి దీపిక అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బస్టాండు వద్ద ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు రాస్తారోకో నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ 8500 కోట్లు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. తెలంగాణలో హాస్టల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని లేకపోతే సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కూడా విద్యార్థుల మీద కపట ప్రేమ చూపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఏబీవీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో మృత్యువాత పడిన మేకపిల్లలు.

కోదాడ : అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక )



కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన రైతు పిట్టల పుల్లయ్య సోమవారం రాత్రి తన మేకల దొడ్డిలో మేకలను కట్టివేసి వెళ్లిపోగా రాత్రి సమయంలో కుక్కలు దాడిచేయగా మేకపిల్లలు మృత్యువాత పడ్డాయని తెలిపారు. జీవాలపై ఆధారపడ్డ తనకు జీవనాధారం కోల్పోయానని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

## మాజీ ఎంపిటిసి మెడబోయిన తిరుపతిని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



చిగురుమామిడి,అక్టోబర్28 (తెలంగాణ పత్రిక):

సుందరగిరి మాజీ ఎంపిటిసి మేడబోయిన తిరుపతి ప్రమాదవశాత్తు కుడికాలు ఫ్యాక్చర్ కావడం వల్ల చిగురుమామిడి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య మాజీ రైతుబంధు అధ్యక్షులు పెనుకుల తిరుపతి మండల బీసీ సెల్ అధ్యక్షులు అనుమండ్ల సత్యనారాయణ బిఆర్ఎస్ నాయకులు కర్నాల శ్రీనివాస్ పరామర్శించారు వారికి మనోధైర్యం కల్పిస్తూ పార్టీకి సేవలు అందించాలని కోరడం జరిగింది.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక

జూబ్లీహిల్స్ నియోజకవర్గం, రెహమత్ నగర్ డివిజన్లోని మాణికేశ్వర్ నగర్ లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజల ఆశయాలు ఆంక్షలును నెరవేర్చగల శక్తి ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉందని రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను గుర్తించి చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో రెహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సి యన్ రెడ్డి చిల్కా మధుసూదన్ రెడ్డి లింగోజి గూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి,డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా మహాదేవ స్వామి ఆలయ ప్రధమ వార్షికోత్సవం

-ఘనంగా శివపార్వతుల కళ్యాణం

-శివనామస్మరణలో భక్తులు

ఆత్మకూరు : అక్టోబర్ 28, (తెలంగాణ పత్రిక)



ఆత్మకూరు మండల కేంద్రంలోని పంచకూట మహాదేవ స్వామి ఆలయం లో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పంచకూట మహాదేవ స్వామి పునర్ ప్రతిష్ఠ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ అర్చక బృందం ఆలయంలో స్వామివారికి మంగళవారం ఉదయం గణపతి హెూమం, రుద్రాభిషేకం, మహాభిషేకాలు అర్చనలు నిర్వహించారు. పలు గ్రామాలు నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మహాదేవ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు పాలకుర్తి రవి శర్మ శ్రావణ్ శర్మల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయంలో మహానదాన కార్యక్రమాన్ని నిర్వహించారు దీంతో ఆలయం భక్తజనంతో కిటకిటలాడింది. ఓం నమఃశ్శివాయ శంభో శంకర అంటూ భక్తులు శివనామస్మరణలో మునిగితేలారు నేత్రపర్వంగా సాగిన శివపార్వతుల కళ్యాణం అనంతరం గ్రామంలో ఆలయ కమిటీ శోభాయాత్ర నిర్వహించారు. డీజే పాటలు భక్తుల కోలాటాల మధ్యన శోభయాత్ర అట్టహాసంగా నిర్వహించారు దీంతో గ్రామంలో పండుగ వాతావరణం ఏర్పడింది.

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన కరాటే వేణు

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



రాష్ట్ర సమాచార, రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఖమ్మం నగరంలోని మంత్రివర్యుల క్యాంప్ ఆఫీసులో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సేవా భావంతో ముందుకు వచ్చిన పలువురు పార్టీ నాయకులు, సేవా సంస్థల ప్రతినిధులు, యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కరాటే వేణు కూడా పాల్గొని రక్తదానం చేశారు. ఆయన మాట్లాడుతూ "మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజా సేవలో ఎల్లప్పుడూ అగ్రగామి. పేదల పట్ల, బాధితుల పట్ల ఆయన చూపించే మనసు అందరికీ ఆదర్శం. ఆయన స్ఫూర్తితోనే నేను కూడా ఈ రక్తదానం చేశాను. రక్తదానం చేయడం ప్రతి మనిషి సామాజిక బాధ్యత. మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం మరొకరి ప్రాణాన్ని కాపాడుతుంది" అన్నారు. క్యాంప్ ఆఫీసు వద్ద ఉత్సాహంగా జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పొంగులేటి పుట్టినరోజు సందర్భంగా రక్తదానంతో పాటు వృద్ధాశ్రమాలకు పండ్లు, నిత్యవసర సరుకులు పంపిణీ చేసే కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ప్రజా సేవా కార్యక్రమాలతో మంత్రి పుట్టినరోజును అర్థవంతంగా మార్చినందుకు కరాటే వేణుపై పలువురు అభినందనలు కురిపించారు. యువత కూడా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని సమాజానికి సేవ చేయాలని వేణు పిలుపునిచ్చారు.

## కడిసిన పత్తి ని కొనుగోలు చేయాలని రైతుల ధర్నా.

-మోత్కూరు రాయగిరి రోడ్డు బైఠాయించిన రైతులు.

-పత్తి రైతులను నష్టం చేయొద్దు అని వేడుకున్న రైతాంగం.

ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి:



పత్తి రైతు ఎగరానికి 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పత్తి పంట సాగు చేస్తే వాతావరణం అనుకూలించక పంట దిగుబడి రాకపోవడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నప్పటికీ వచ్చిన పంట ను 400 రూపాయల నుండి 450 రూపాయలు దినసరి కూలి పెట్టుబడి పెట్టినప్పటికీ లాభం రాకున్నా పెట్టిన పెట్టుబడి రావాలని నెల రోజులుగా పత్తి ఏరడంతో ముందుగా ఏరిన పత్తి కొంచెం తేమ ఎక్కువగా ఉండడంతో సీసీఐకి అమ్మడానికి తీసుకువస్తే యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని కాటేపల్లి లో శ్రీ గాయత్రి కాటన్ ఇండస్ట్రీ యజమాన్యం పత్తి తేమగా ఉందని రైతులను బయటికి నేట్టేయడంతో దిక్కు తోచని స్థితిలో మోత్కూరు నుండి రాయగిరి వెళ్లే రహదారిపై రైతులు ధర్నా నిర్వహించి ప్రభుత్వం పత్తి నీ కొనుగోలు చేయాలని నినాదాలు ఇచ్చారు. సుమారు గంటసేపు ధర్నా నిర్వహించడంతో ట్రాఫిక్ జాము అయి వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పత్తిని కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి సంఘ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లిరానున్న మూడు రోజులు తుఫాను ప్రభావం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నర్సాపూర్ ప్రతినిధి.. అక్టోబర్. 28తెలంగాణ దినపత్రిక





కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీఓ మహిపాల్ రెడ్డి డి.ఎస్.ఓ, నిత్యానంద్ డి ఎం సి ఎస్. జగదీష్ తాసిల్దార్ ఎంపీడీవో మండల వ్యవసాయ శాఖ అధికారులు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పకడ్బందీ టీము వర్కుతో రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా కొనుగోలు చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో తుఫాను ప్రభావంతో జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉందని రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తుఫాను తీవ్రత తగ్గేవరకు. కోతలు వాయిదా వేయడం వల్ల ధాన్యం పాడవకుండా ఉంటుందని, కోతలు కోయకుండా ఉంటే పంట త్వరగా ఆరడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం రవాణా చేయాలని ఆదేశించారు. ధాన్యం రక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆరుబయట ఉన్న ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. . అన్ని కొనుగోలు కేంద్రాల్లో టార్పలిన్స్ టా రైతులకు అందుబాటులో ఉంచాలని అన్ని సౌకర్యాలు కల్పించాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. రాబోయే మూడు రోజుల్లో తుఫాను ప్రభావం ఉండే అవకాశం ఉందని రైతులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫ్రటివరకు జిల్లాలో 8,442 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మరింత వేగవంతం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఇరువురు కానిస్టేబుల్ ల సస్పెన్షన్

-జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, అక్టోబర్ 28, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



పాస్పోర్టు విచారణలో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు పోలీసులపై కామారెడ్డి జిల్లా ఎస్పీ వేటు వేశా రు. భిక్కనూరు ఏఎస్సై నర్సయ్య, రామారెడ్డి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్గా పనిచేస్తున్న వెంకట్ రెడ్డిలను సస్పెండ్ చేశారు. ఈ మేరకు ఇన్చార్జి డీఐజీ సన్ప్రీత్ సింగ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళ్తేఏఎస్సై నర్సయ్య గతంలో డిస్ట్రిక్ట్ స్పెషల్ బ్రాంచ్లో పని చేసినప్పుడు ఒక పాస్పోర్టు దరఖాస్తుపై విచారణ చేపట్టాల్సిన సమయంలో నిర్లక్ష్యం ప్రదర్శించారు. వెంకట్ రెడ్డి కూడా డీఎస్బీ లో పనిచేస్తున్న సమయంలో ఇద్దరు వ్యక్తుల పాస్పోర్టు దరఖాస్తు విచారణలో బాధ్యతారాహిత్యాన్ని ప్రదర్శించారు. కేసులు పెండింగ్లో ఉన్నప్పటికీ క్రిమినల్ కేసులు, ఎన్బీడబ్ల్యూఎస్ పెండింగ్లో ఉన్నప్పటికీ నర్సయ్య, వెంకట్రెడ్డి ఇద్దరు ప్రాథమిక విచారణ చేయకుండానే ముగ్గురికి పాస్పోర్టు జారీ చేయడానికి క్లియరెన్స్ ఇచ్చారు. ఈ విషయం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర దృష్టికి రావడంతో విచారణ జరిపిన ఎస్పీ తన నివేదికను ఇన్చార్జి డీఐజీకి పంపించారు. నిర్లక్ష్యాన్ని సీరియస్గా పరిగణించిన ఉన్నతాధికారి ఇద్దరిని తక్షణమే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## పాల్వంచలో కొత్వాల ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు వెయ్యి మందికి అన్నదానం

-పాల్వంచ పట్టణంలోని వార్డులలో కేక్ కటింగ్ స్వీట్లు పంపిణీ

-వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలనులి పాల్వంచలో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పట్టణ పరిధిలోని వార్డులలో,కేకులు కట్ చేసి బాణాసంచా పేల్చారు.స్వీట్లు పంచిపెట్టారు.అన్నదానం చేశారు. జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న,కొత్వాల,మాట్లాడుతూ,పొంగులేటి శ్రీనన్న రాష్ట్ర మంత్రిగా పదవులకు వన్నెతెచ్చారన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కారానికై కృషి చేస్తున్నారన్నారు.,శ్రీనన్నకు,రాష్ట్ర ప్రజలందరూ మద్దతు తెలపాలని,కొత్వాల,అన్నారు. 1000 మందికి అన్నదానం,పొంగులేటి,జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుమారు,1000 మందికి అన్నదానం, కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో డాక్టర్ యుగంధర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, మహిపతి రామలింగం,ఎర్రంశెట్టి ముత్తయ్య,కొండం వెంకన్న గౌడ్, కాల్వ భాస్కరరావు,బాలినేని నాగేశ్వరరావు,బాదర్ల జోషి, ఎస్వీఆర్కె ఆచార్యులు,కాపర్తి వెంకటాచారి,బద్ది కిషోర్,పైడిపల్లి మహేష్,ఉండేటి శాంతి వర్ధన్, దారా చిరంజీవి,వై వెంకటేశ్వరరావు,డిష్ నాగేశ్వరరావు,బోశెట్టి సాంబయ్య, పాకాల పాటి రోశయ్య చౌదరి,ఎస్కే గద్దర్ భాష,అలెక్స్,వాసుమల్ల సుందర్రావు, మస్నా శ్రీనివాస్,పి వెంకన్న,కటుకూరి శేఖర్, చింతలచెరువు వేణు, చింతలచెరువు రమేష్,కొత్తపల్లి రవి,సందు ప్రభాకర్,గొల్లపల్లి రాంబాబు,జివి రత్నం,కాపా శ్రీను, కొమరరాజు విజయ్,భూక్య గిరి, నందిని,నాగిరెడ్డి,సామా వెంకటరెడ్డి, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.